పూదత్తాళ్వార్లు అనుగ్రహించిన

ఇరణ్డామ్ తిరువన్దాది

(టీకా తాత్పర్యాలతో)

ప్రచురణ

ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్ట్

తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి - 2013

ఇరణ్డామ్ తిరువన్దాది

టీకా తాత్పర్యాలతో

ప్రచురణ : ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్ట్, తి.తి.దే., తిరుపతి

వెల : అమూల్యము.

మొదటి ముద్రణ : 2013

ప్రతులు : 2000

ప్రకాశకులు :

శ్రీ ఎల్.వి. సుబ్రహ్మణ్యం, ఐ.ఏ.ఎస్.
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి - 517 507

ముద్రణ :
తి.తి.దే. ముద్రణాలయం
తిరుపతి-517 507

నివేదన

అనాదిగా భారతదేశం ఆధ్యాత్మిక సంపదకు పుట్టినిల్లు. ఎందరో మహర్షులు, ఆచార్యులు, దివ్యసూరులు, భక్తశిఖామణులు ఈదేశంలో అవతరించి తాము చిరకాలం తపస్సు చేసి, శ్రమించి సంపాదించిన అమూల్యమైన ఆధ్యాత్మిక జ్ఞానసంపదను తరతరాలుగా మనం అనుభవించేటట్లు మనకు అందించి, ఇహపరాలలో సుఖ సంతోషాలను, ఆనందాన్ని మనం అనుభవించే సన్మార్గాన్ని చూపించారు. దక్షిణభారతదేశంలో, విశేషించి ద్రావిడదేశంలో, దివ్యసూరులనబడే భక్తవరేణ్యులు ఉద్భవించి, ద్రావిడ భాషలో నాలాయిరదివ్యప్రబంధం అనబడే మధురభక్తి వాఙ్మయాన్ని నిర్మించి, ఆ భాషాసాహిత్యాన్ని, భారతదేశాన్ని సుసంపన్నం చేశారు. వీరి ప్రబంధాలన్నీ విష్ణుపరత్వాన్ని సుస్పష్టంగా ప్రతిపాదిస్తాయి.

ఆళ్వార్లలో కాలాన్నిబట్టి సరోయోగి (పొయ్గైఆళ్వార్), భూతయోగి (పూదత్తాళ్వార్), మహాయోగి (పేయాళ్వార్) అనే ముగ్గురు మొదటివారు. వీరికే ముదలాళ్వార్లు అనిపేరు. వీరు ముగ్గురు సమకాలీనులు. ఒకే సమయంలో మూడు అంతాది దివ్యప్రబంధాలను ఆశువుగా పలికారు. అంతాదిప్రబంధం అంటే – ముక్తపదగ్రస్తంవంటిది. ముందున్న పాశురం చివర వుండే భాగం, తరువాతి పాశురానికి ఆరంభంగా కూర్పబడి, ఈ క్రమం చివరివరకూ కొనసాగితే ఆ ప్రబంధం అంతాది అనబడుతుంది. ఇదే ద్రావిడంలో అన్దాదిగా వ్యవహరింపబడుతున్నది. చివరి పాశురంలోని చివరి భాగంతో మొదటిపాశురం ఆరంభమైతే ఆ అన్దాది మణ్డల అన్దాది అనబడుతుంది. ముదలాళ్వార్ల ప్రబంధాలన్నీ ఇటువంటివే.

చాలాకాలం ఒకరికొకరు తెలియకుండా గ్రామైకరాత్రంగా సంచరిస్తూ, భగవానుని దివ్యకళ్యాణగుణాలను, లీలలను అనుసంధిస్తూ ఉండే వీరు ముగ్గురూ భగవత్సంకల్పానుసారం ఒకనాడు గోపాలపురంలో (తిరుక్కోవలూర్) రాత్రివేళ బాగా వర్షం కురుస్తున్న సమయంలో, మృకండుముని ఇంటి వసారాలో కలిసారు. అపుడు శ్రీమన్నారాయణుడు వారి మధ్యలోకి వచ్చి చేరి, వారికి సమ్మర్దాన్ని కలిగించాడు. తమ మధ్యలో వేఱొకరు ఎవ్వరో వచ్చి చేరారు – అనే సంగతిని గుర్తించిన ముదలాళ్వార్లు తమ జ్ఞాననేత్రంతో భగవానుని దర్శించి, ఆ అనుభవం లోపల ఇముడక పెల్లుబకగా దివ్యప్రబంధాల రూపంలో లోకానికి పంచిపెట్టారు. పొయ్గై ఆళ్వార్లు ముదల్ తిరువన్దాదిని, పూదత్తాళ్వార్లు ఇరణ్డామ్ తిరువన్దాదిని, పేయాళ్వార్లు మూన్ఱామ్

తిరువన్దాదిని ఆశువుగా పలికారు. ఈ మూడు ప్రబంధాలు నూఱు పాశురాలను కల శతకాలు. ఇవి శబ్దమాధుర్యాన్ని, అర్థగాంభీర్యాన్ని కల్గిన ఉత్తమోత్తమ కవిత్వానికి తార్కాణాలు. ఎన్నో వేదాంతతత్త్వాలకు నిలయాలు. ప్రత్యేకించి ఈ మూడు ప్రబంధాలలో శ్రీవేంకటాచలవైభవం, శ్రీనివాసుని మహిమ విస్తృతంగా వర్ణింపబడింది.

ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్ట్, టి.టి.డి, ఆళ్వార్ల ప్రబంధాలను, ఆళ్వార్ల తర్వాత భక్తి సంప్రదాయాన్ని భారతావనిలో ప్రచారం చేసిన పలువురు శ్రీవైష్ణవాచార్యులు లోకానికందించిన సాహిత్యాన్ని విస్తృతమైన ప్రచారాన్ని చేయాలనే ఉద్దేశ్యంతో సులభమైన వ్యావహారికభాషలో చిన్న చిన్న గ్రంథాలను ప్రచురించి, అందరికీ ఆ వాఙ్మయాన్ని అందించాలని ప్రయత్నిస్తున్నది. ఇప్పుడు చేయబడే టీకా తాత్పర్యాలతో కూడిన ఇరణ్డామ్ తిరువన్దాది గ్రంథప్రచురణం ఈ ప్రయత్నంలో ఒక భాగమే. ఇరణ్డామ్ తిరువన్దాదికి సులభమైన భాషలో టీకా తాత్పర్యాలను సిద్ధం చేసిన ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ డా॥ ఈ.ఏ. శింగరాచార్యులు, ఈ గ్రంథాన్ని ప్రచురించ డానికి తగిన ప్రయత్నాన్ని చేసిన దివ్యప్రబంధ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ చొక్కలింగం అభినందనీయులు. భక్తులు, ఆస్తికులు, సాహిత్యరసికులు టీకా తాత్పర్యాలతో కూడిన ఈ ఇరణ్డామ్ తిరువన్దాదిని చదివి ఆనందిస్తారని నమ్ముతున్నాను.

శ్రీ ఎల్.వి. సుబ్రహ్మణ్యం, ఐ.ఏ.ఎస్.
కార్యనిర్వహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి-517 507

పొయ్‌కైయాళ్వార్ అనుగ్రహించిన

ముతల్ తిరువన్దాది

పూదత్తాళ్వార్ అనుగ్రహించిన

ఇరణ్డామ్ తిరువన్దాది

తిరుక్కురుకై ప్పిరాన్ అనుగ్రహించిన తనియన్

ఎన్ పిఱవి తీర విఱైక్కిఱైనే నిన్నముతా
అన్బే తకళి యళిత్తానై- నన్ పుకళ్ శేర్
శీతత్తార్ ముత్తుక్కళ్ శేరుమ్ కడల్మల్లై
పూదత్తార్ పొన్నఙ్గళల్

తీయని (భోగ్యమైన) అమృతంగా **"అన్బే తకళి"** అని ప్రారంభం అయ్యే రెండవ తిరువన్దాదిని అనుగ్రహించినవారై గొప్ప కీర్తి చేరిన చల్లదనం నిండిన ముత్యాలు చేరే **"తిరుక్కడల్ మల్లై"** అనే తిరునామాన్ని కల దివ్యదేశంలో అవతరించిన, పూదత్తాళ్వార్ల అభిలషించదగిన అందమైన శ్రీచరణాలను నా జన్మలు తీరేటట్లు (తీరడంకోసం) స్తుతించాను.

ఈ తనియన్ పాశురాన్ని భగవద్రామానుజుల శిష్యులలో ముఖ్యులు, వారి జ్ఞానపుత్రులుగా కీర్తింపబడేవారైన తిరుక్కురుకైప్పిరాన్‌పిళ్ళాన్ (కురుకేశులు) రచించారు. ఈ కురుకేశులే తిరువాయ్‌మొళ్ళికి ఆఱాయిరప్పడి అనే వ్యాఖ్యను రచించారు.

---

1. అవ :- పొయ్‌కై ఆళ్వార్లు **"వైయమ్ తకళియా"** అని ప్రారంభించి భగవానుని విచిత్రమైన లోకాన్ని నిర్వహించే గొప్పతనాన్ని అనుసంధించారు. భక్తి, పరభక్తి (ఆర్వమ్) మొదలైనవానిని కల్గించి, నన్ను కూడా సంస్కరించిన రీతిని చూస్తే, విచిత్రమైన లోకాన్ని స్వామి నిర్వహించడం అంతా తగి ఉన్నది- అని అంటూ తమ అభినివేశాన్ని పూదత్తాళ్వార్లు ఈ పాశురంలో ప్రకటిస్తున్నారు. పరమపురుషుని కృపతో ఏర్పడిన తమ భక్త్యవస్థలను ప్రమిదగా, నేయిగా రూపిస్తూ, అందరికీ నాథుడైన నారాయణునకు పరజ్ఞానం అనే ప్రజ్వలించే దీపాన్ని వెలిగించి, కైంకర్యాన్ని చేయగలిగాను కదా!- అని

దీనిలో ఆనందిస్తున్నారు.

అన్బే తకళియా ఆర్వమే నెయ్యాక
ఇన్బురుకు శిన్తై యిడు తిరియా- నన్బురుకి
ఞానచ్చుడర్ విళక్కేన్ఱినేన్ నారణఱ్కు
ఞానత్తమిళ్ పురిన్ద నాన్

జ్ఞానాన్ని కల్గించే ద్రావిడమాలను రచించిన నేను భక్తినే ప్రమిదగా పరభక్తినే నేయిగా భోగ్యతవల్ల కఱిగిపోయే మనస్సు ప్రమిదలో పెట్టబడే వత్తిగా జ్ఞానస్వరూపమైన ఆత్మ కఱిగి పరజ్ఞానం అనే ప్రజ్వలించే దీపాన్ని శ్రీమన్నారాయణునకు వెలిగించాను.

2. అవ:- భక్తికి వశమై, క్రమవివక్ష లేకుండా తిరునామాలను అనుసంధించి పిలిచేవారికి సర్వేశ్వరుడు నిత్యసూరులతో సాటి వచ్చే గొప్పతనాన్ని పరమపదంలో అనుగ్రహించి, రక్షిస్తాడు- అని ఈ రెండవ పాశురంలో అంటున్నారు.

ఞానత్తాల్ నన్గుణర్న్దు నారణన్దన్ నామఙ్గళ్
తానత్తాల్ మన్ఱవన్ పేర్ శాన్ఱినాల్- వాన
త్తణియమరర్ ఆక్కువిక్కు మంశితత్తే నఙ్గళ్
పణియమరర్ కోమాన్ పరిశు

శ్రీమన్నారాయణుని స్వరూపరూపగుణాలను తెలిపే) నామాలను ఇంకా ఆ స్వామియొక్క (విభూతి విస్తృతికి వాచకాలైన) తిరునామాలను భక్తిరూపాపన్నజ్ఞానంతో యథాతథంగా తెలిసి (భక్తిపరాకాష్ఠ అయిన) స్థానంలో నిలచి అనుసంధిస్తే మనకు బంధువులుగాను, సదా కైంకర్యపరులుగానే ఉండే నిత్యసూరులకు నాథుడైన భగవానుని స్వభావం పరమపదానికి అలంకారభూతులతో అయిన నిత్యసూరులతో సమానంగా మనలనుకూడా చేస్తుంది కదా! (ఈ లోకంలో స్వయం ప్రయోజనంగా, క్రమవివక్ష లేకుండా తిరునామాను సంధానం చేసినవారిని, ఆ లోకం అయిన పరమపదంలో క్రమవివక్ష లేకుండా నామానుసంధానం చేసే నిత్యసూరుల గోష్ఠిలోకి స్వామి చేరుస్తాడని భావం. **"నఙ్గళ్ అమరర్", "పణి అమరర్"** (మనకు సహజమైన బంధువులు, కైంకర్యం చేయడమే స్వరూపంగా కలవారు) అని విశేషించి పల్కడంవల్ల అహంకారులైన ఇంద్రాదిదేవతలు బంధువులు కారని చెప్పబడింది.

3. అవ :- గత పాశురంలో తెల్పిన విషయాన్నే ఇందులో మళ్ళీ వివరిస్తున్నారు. పరమపదంనుండి, సంసారులకు సమీపంలో ఉండే పాలకడలిలోకి వచ్చి శయనించిన

సౌలభ్యాన్ని కలవాని శ్రీపాదాలను ఉపాయంగా ఆశ్రయించేవారు బ్రహ్మాది దేవతలచేత పొందడానికి సాధ్యం కాని పరమపదాన్ని చేరుతారు - అని అంటూ తమకు భగవానుడు చేసిన హితాన్నిగూర్చి ఆళ్వార్లు అభినివేశాన్ని పొందుతున్నారు.

పరిశు నఱు మలరాల్ పాఱ్కడలాన్ పాతమ్
పురివార్ పుకప్పెఱువర్ పోలామ్- పురివార్కళ్
తొల్లమరర్ కేళ్వి త్తులఙ్గాళిశేర్ తోన్ఱిత్తు
నల్లమరర్ కోమాన్ నకర్

క్షీరాబ్ధినాథుని చరణాలను పరిమళం అతిశయించిన పుష్పాలతో భక్తిమార్గంలో ఆశపడి, సేవించేవారు సాధనానుష్ఠానపరులైన బ్రహ్మాది సనాతన దేవతలకుకూడా (నేత్రాలతో దర్శించడానికి సాధ్యం కాకుండా) చెవులతో మాత్రం వినడానికి వీలయినది చాలా గొప్పగా వెలిగే, కాంతి నిండిన దర్శనాన్ని కల్గినది అయిన నిత్యసూరుల నాథుని గొప్ప నగరం అయిన పరమపదాన్ని పొందగలవారే అవుతారు. **("పోలామ్"** అనే పదం ఆశ్చర్యాన్ని సూచిస్తుంది. చిరకాలం సాధనానుష్ఠానాన్ని చేసినవారికిసైతం పొందడానికి వీలు కాని పరమపదం ఒకసారి అతనినే ఉపాయంగా తలచినవారికి సులభం కావడం అత్యాశ్చర్యకరం కదా! ఈ ఆశ్చర్యం ఘటించడానికి కారణం - బ్రహ్మాదిదేవతలకు భగవత్సంబంధజ్ఞానం పరిపూర్ణంగా లేకపోవడం, ప్రపన్నులకు అది పరిపూర్ణంగా ఉండడమే. కూలిపని చేసి, దానికి తగిన జీతం పొందాలనుకొనే కూలివాడికి, కూలికి తగిన పనిచేసిన తర్వాత ఆ కూలి లభించడం, సంబంధజ్ఞానం కల భార్యాబిడ్డలు మొదలైన అతని బంధువులు ఏ కూలి చేయకపోయినా ఆ కూలి ఫలాన్ని పొందడం చూస్తూనే ఉన్నాము కదా! అదేరీతిలో భగవానుడు మనకు అన్ని విధాలుగా బంధువు అనే విషయాన్ని గుర్తించకుండా, ఏదో ఒక సాధనాన్ని అనుష్ఠించి ఫలాన్ని పొందాలని ప్రయత్నించే బ్రహ్మాదులకు, గొప్పది అయిన మోక్షానికి కొంచెం అయినా సాటిరాని వారు కోరే అల్ప ఫలాన్ని సైతం పెద్ద ప్రయత్నాన్ని చేస్తే తప్ప ఇవ్వడు. "అతడు మనకు అన్ని విధాలుగా బంధువు కనుక, మన రక్షణ అతని బాధ్యత- అని తలచే ప్రపన్నులనుండి ఏ ప్రయత్నాన్ని ఎదురు చూడకుండా పరమపురుషార్థాన్ని ఇస్తాడు. ఇదే ఈ పాశురంలో చూపబడ్డ ఆశ్చర్యానికి కారణం.

4. అవ:- **"అన్బే తకళి"** అనే మొదటి పాశురంలో భక్తి ప్రారంభదశలను ప్రమిదగాను, నేయిగాను, పండిన దశలైన పరజ్ఞానాన్ని ఒక దీపంగాను, రూపించి పల్కినట్లే, ఇందులో తమ భక్త్యవస్థావిశేషాలను రేకులు, కేసరాలు, పుప్పొడి- మొదలైనవానితో కూడిన

తామరపూవుగా రూపిస్తూ ఆ పూవుతో భగవానుని ఆళ్వార్లు ఆశ్రయిస్తున్నారు.

నకరిళైత్తు నిత్తిలత్తు నాణ్మలర్ కొణ్డు ఆజ్గే
తికళ్ మణివయిరమ్ శేర్త్తు-నికరిల్లా
పైజ్గమల మేన్ది ప్పణిన్దేన్ పనిమలరాళ్
అజ్గమ్ వలమ్ కొణ్డానడి

నా మనస్సును భగవానుడు నివసించదగిన గొప్ప నగరంగా మలచుకొని, (అందులో) ముత్యంవంటి స్నేహాన్ని అపుడే విరిసిన బయటి పూరేకుగా చేసికొని సంగం, కామం - అనే రెండు మంచి మాణిక్యాన్ని, వజ్రాన్ని ఆ తామరలోని కేసరాలుగా, పుప్పొడిగా అమర్చి సాటి లేని భక్తి అనే అందమైన తామరపూవును ధరిస్తూ చల్లని తామరపూవులో వేంచేసి లక్ష్మిని వక్షఃస్థలంలో కుడివైపున కల భగవానుని శ్రీపాదాలను, సేవించాను.

పరిపూర్ణం కాని సమాశ్రయణాన్ని, అంటే- ప్రపత్తిని సైతం పరిపూర్ణం చేయగల లక్ష్మీపురుషకారాన్ని పురస్కరించుకొని నారాయణుని శ్రీచరణాలను ఆశ్రయించానని ప్రకృత భావం. ఇది ద్వయం పూర్వఖండార్థం. స్నేహం, సంగం, కామం- మొదలైనవానిని ముత్యం, మాణిక్యం, వజ్రం- అని, తామరపూవులోని బయటి రేకులుగా, లోపలి రేకులుగా, కేసరాలుగాను రూపణం చేయడంలో ఏం తాత్పర్యం? -అంటే, మనస్సును నగరంగా రూపించినందువల్ల ఆ నగరం ముత్యాలను, మాణిక్యాలను, వజ్రాలను కల్గినదని తెలుపడంకోసం స్నేహాదులను ముత్యాదులతో రూపిస్తున్నారు. **"పైజ్గమలమ్"** అని భక్తిని తామరపూవుగా రూపించినందుకు అనుగుణంగా, భక్తికి పూర్వపు అవస్థ అయిన స్నేహాదులను బయటి రేకులు మొదలైనవానితో రూపించి, కొన్నిటిని వ్యక్తం చేస్తూ, మఱి కొన్నిటిని గూఢంగా సూచిస్తున్నారు. భక్తి అనేది భగవానుని అనుభవించడానికి సాధనంగాను, అనుభావ్యంగాను, అంటే- ప్రాపకంగా, ప్రాప్యంగాను ప్రకాశిస్తున్నందున, ఇతర సుఖాలను పొందడానికి సాధనం గాను, తానే భోగ్యంగాను ఉండే తామరపూవుతో దానిని పోల్చారు. మనస్సును రాజధానిగా రూపించడంలో ఏమి తాత్పర్యం, అని అంటే, శరణు పొందగానే, ఏ పరిణామం లేని పరమపదంలో తనకు గల అభినివేశానికి మించిన అభినివేశాన్ని తన మనస్సులో మనపట్ల కల్గి, అతడు ఎంతో ప్రేమతో, సరసంగా వర్తిస్తాడని సూచించడం కోసం, మనస్సును రాజధానిగా పోల్చారు.

5. అవ :- ఇంతకు ముందు **"నన్గుణర్న్దు పేర్ శాత్తినాల్"** (2) అని, **"పాదమ్ పురివార్ పుక పెఱువర్"** (3) అని, **"అడి పణిన్దేన్"** (4) అని అన్నారే! మీరు నన్ను బాగా గ్రహించి, అన్నారా మఱి!- అని అంటే, "నిన్ను పూర్తిగా తెలియడానికి ఎవరికైనా సాధ్యమా! నీ పరత్వాన్ని కొంచెం తెలిసినా తెలియవచ్చునేమో కాని, సౌలభ్యాన్ని ఎవరూ తెలియలేరుకదా! - అని ఇందులో అంటున్నారు.

అడి మూన్ఱిప్పులకమ్ అన్ఱళన్దాయ్ పోలుమ్
అడిమూన్ఱిరన్డవని కొణ్డాయ్ -పడి నిన్ఱ
నీరోత మేని నెడుమాలే ! నిన్నడిమై
యారోతవల్లా రఱిన్దు

భూమిలో అవతరించిఉండే సముద్రవర్ణుడవైన ఓ సర్వేశ్వరా! మూడడుగుల నేలను మహాబలివద్ద యాచించి పొందావు ఆ కాలంలో ఈ లోకాన్ని మూడు పాదాలతో కొలిచావా! (లేదే) నీ శ్రీపాదాన్ని బాగా తెలిసికొని పలుకగలవారెవరు? (ఎవరూ లేరు) **"పరో మాత్రయా తన్వా పృథాన న తే మహిత్వ మన్వశ్నువంతి"** అనే వైదిక సూక్ష్మార్థం ప్రకృతంలో భావ్యం.

6. అవ :- "ఎవరూ భగవానుని తెలియకలేకపోతే భగవద్విషయం గగనకుసుమంవలె శూన్యమై, తుచ్ఛమే కావలసివస్తుంది కదా! ఆవిధంగా సర్వథా శూన్యం కాకపోయినా, అరుదైనది అవుతుంది కనుక, దానిని అందరూ కోల్పోవలసి వస్తుంది. కనుక, నిష్ఫలమే అవుతుందికదా''- అనే ప్రశ్న తల ఎత్తగా, "ఆ విధంగా కాదు. ఇతరవిషయాలలో సంగాన్ని వీడి, అతనిపట్ల గొప్ప అనురాగంవల్ల అతని తిరునామాలను ఆర్తితో పల్కి కీర్తించే భాగ్యాన్ని కలవారు అతనిని తప్పక పొందుతారు'' అని అంటున్నారు. గత పాశురంలో "అతనిని ఎవ్వరూ తెలియలేరు" అనే మాటకు- ఎంతటి జ్ఞానాన్ని కలవారైనా అతనిని ఇదమిత్థంగా పరిచ్ఛేదించి తెలియగల్గినవారుకాదని భావం. ఇక్కడ- "భక్తితో అతనిని ఆశ్రయించేవారికే కదా తనను దర్శింపజేస్తాడు'' అని చెప్పబడింది. కావున ఈరెండిటి అర్థంలో పరస్పరవిరోధం లేదు.

అటినైన్దు ముళ్ళడక్కి అయ్మలర్ కొణ్డు ఆర్వమ్
శెటిన్ద మనత్తరాయ్ చ్చెవ్వే- అటిన్దవట్టన్
పేరోది యేత్తుమ్ పెరున్దవత్తోర్ కాణ్బరే
కారోత వణ్ణన్ కழల్

(భగవానుని గొప్పతనాన్ని, లౌకికవిషయాల నైచ్యాన్ని చక్కగా) తెలిసికొని పంచేంద్రియాలను (అన్యవిషయాలో ఆసక్తిని కల్గి ఉండని రీతిలో బాగా నియంత్రించి) భగవద్విషయంలో ఊనికను కల్గి ఉండేటట్లుగా నియమించి (భగవానునకు తగిన రీతిలో) పరిశీలించి, పూలను సమర్పిస్తూ (భగవానునకు, తమకు మధ్య ఉండే శేషశేషిభావసంబంధాన్ని) బాగా తెలిసికొని ఆ స్వామి తిరునామాలను నిరంతరం అనుసంధిసూ స్తుతించే మహాభాగ్యశాలురు నల్లని సముద్రవర్ణంవంటి వర్ణాన్ని కల ఆ భగవానుని శ్రీచరణాలను దర్శించి, అనుభవించగలరు. (శ్రీచరణాలను ఉపాయంగా ఆశ్రయించి, శ్రీచరణాలనే ప్రాప్యంగా పొందుతారు. అని భావం.)

7. అవ :- ఈ విధంగా భాగ్యశాలురందఱూ సంతోషించి, ఆశ్రయించి ఉజ్జీవించే విషయాన్ని నీవుకూడా ఆనందించి, ఆశ్రయించి, ఉజ్జీవించు - అని అంటూ తమ మనస్సును ఉద్దేశించి ఇందులో ఉపదేశిస్తున్నారు. పాపాలు మొదలైన ఆటంకాలు అతనిని ఆశ్రయించిన వెంటనే నముచి పడిన పాట్లను పడతాయి -అతని తెలుపడం కోసం నముచి వృత్తాంతాన్ని ఇక్కడ ప్రస్తావిస్తున్నారు.

కழలెడుత్తు వాయ్ మడిత్తు కణ్ శుழన్ఱు మాత్తార్
అళలెడుత్త శినైయరాయఞ్ఞ- తழలెడుత్త
పోరాழి యేన్దినాన్ పొన్ మలర్ చ్చేవడియే
ఓరాழి నెఞ్చే! యుకన్దు

సముద్రంవలె గంభీరం అయిన ఓ మనసా!, (పూర్వం స్వామి త్రివిక్రమావతారాన్ని ఎత్తినపుడు) తన శ్రీపాదాలను ఉన్నతంగా ఎత్తిన వాడుగాను తనను ఎదిర్చిన నముచి మొదలైన వారు భయాగ్ని ప్రజ్వలించే మనస్సును కలవారై, భయపడేటట్లుగా దవుడలను మడిచి (చూచే చూపులోనే ఆ శత్రువులు పడిపోయేటట్లుగా) కన్నులను గుండ్రంగా తిప్పుతూ నిప్పును ఉమిసే, పోరును చేయగల సుదర్శనుని ధరించేవాడై ఉండే భగవానుని అందమైన పూవువంటి శ్రీపాదాలనే ఆశపడి అనుసంధించు. (మధురమైన పాలను తాగడంకోసం కాళ్ళు పట్టుకోవాలా? చండిబిడ్డకు తల్లిపాలవలె, శేషభూతుడైన చేతనునకు అనుభావ్యంగా ఉండే భగవానుని శ్రీచరణాలను ఆశ్రయించమని వేఱే చెప్పాలా? నాకంటే ముందుగానే నీవే ఆశ్రయించదగిన విషయం కదా ఇది - అని భావం.)

8. అవ :- ఈ విధంగా భగవానుని శ్రీపాదాలను ఆశ్రయించేటపుడు ఆటంకాలు కల్గితే ఏం చేయాలి? అని అంటే, పూతనను నశింపజేసినట్లే అతడే ఆ అన్ని

ఆటంకాలను పోగొడతాడు - అని చూపడంకోసం ఇందులో పూతనా వృత్తాంతాన్ని ఆళ్వార్లు అనుసంధిస్తున్నారు. ఆర్తితో అతని శ్రీచరణాలను పొందేటపుడు పూతనవలెనే అసత్యమైన ప్రీతితో అతని దరి చేరితే నాశమే కల్గుతుంది. అందువల్ల నిజమైన భక్తితో ఆశ్రయించాలి- అని తెలుపడంకోసం పూతనావృత్తాంతాన్ని అనుగ్రహిస్తున్నారని కూడా అనవచ్చు.

ఉకన్దున్నై వాజ్గి ఒళినిఱజ్గోళ్ కొణ్డై
అకమ్ కుళిర వుణ్ణెన్ఱాళావి- ఉకన్దు
ములై యుణ్బాయ్పోలే మునిన్దుణ్డాయ్ నీయుమ్
అలై పణ్బా లానమైయాలన్ఱు

యశోదాదేవివలె ప్రేమను కల్గినదిగా అభినయించి (నీవు నిద్రించేటపుడు వచ్చి) నిన్ను ఎత్తి తీసికొని (పాలు ఉప్పొంగి రావడంవల్ల) వెలిగే సౌందర్యాన్ని కల తన స్తనాలను (శిశువు) మనస్సు ఆనందించేటట్లుగా "తాగు" అని అన్నది అందువల్ల ఆమె స్తన్యాన్ని ఇచ్చిన ఆ కాలంలో చిన్న బిడ్డవైన నీవుకూడా అలలు లేచే (అధికమైన) నీ శైశవంవల్ల వాస్తవంగానే పాలను తాగేవానివలె (అలభ్యలాభం పొందినవానివలె బయటకు) ఆనందాన్ని చూపిస్తూ మనస్సులో చాలా కోపాన్ని పొంది (ఆ పూతన యొక్క), ప్రాణాలను (పాలతో పాటు పీల్చి) ఆరగించావు.

"అలై పణ్బాల్ ఉణ్" అని అన్వయించి, క్రూరమైన గుణంతో బిడ్డను చంపాలని తలచి, విషం పూసిన స్తన్యాన్ని "తాగు" అని అన్నది- అని చెప్పవచ్చు. **"అలై పణ్బాల్ ఆనమైయాల్"**- దాసులపట్ల ఉండే అత్యధికమైన అలలు వీచే పక్షపాతంతో - అనే అర్థాన్ని చెప్పవచ్చు. **"మిత్రభావేన సంప్రాప్తం న త్యజేయమ్"** అనే రీతిలో పైన ఆరోపించుకొన్న స్నేహంతో వచ్చిన పూతనకు కూడా కార్యసిద్ధిని కల్గించాలని తలచే నీవు నిన్ను నశింపజేసికోకుండా కాపాడుకొని, పూతనను వధించి, మాకు నిన్ను అనుగ్రహించడానికి కారణం- భక్తుల పట్ల నీకు ఉండే అపరిమితం అయిన పక్షపాతమే కదా !- అని అంటున్నారు.

9. అవ :- పూతనయొక్క అసత్యమైన ప్రేమను స్మరించినందువల్ల కల్గిన దుఃఖం తీరేటట్లు, శ్రీకృష్ణునిపట్ల స్థిరమైన, సత్యమైన భక్తిని కల యశోదాదేవికి ఉపమానం ఉన్నదా ! అని అంటూ ఆమె ప్రేమను గొప్పగా ఇందులో ప్రశంసిస్తున్నారు.

అన్ఱు కణ్ణఞ్జాత ఆయ్చ్చి యునక్కిరఙ్గి

నిన్ను ముయై తన్ద విన్నీర్మైక్కు- అన్ను
వరన్ ముత్తైయాల్ నీ యళన్ద మాకడల్శూళ్ శాలమ్
పెరు ముత్తైయాలెయ్దుమో పేర్త్తు

(పూతన చచ్చి శవంగా పడేటట్లుగా నీవు ఆమె స్తన్యాన్ని తాగి, ఆమెను వధించిన) ఆ కాలంలో స్తన్యాన్ని ఇచ్చి ఆమె చచ్చిపడిన భయంకర దృశ్యాన్ని కళ్ళతో చూచి స్తన్యాన్ని ఇచ్చే నేనుకూడా చచ్చిపోతానో ఏమో!" అని భయపడని యశోదాదేవి ధరించి నిలచి, (ఆ పూతన విషానికి మాఱుగా) నీ విషయంలో ప్రేమను కల్గి, స్తన్యాన్ని ఇచ్చిన, ఈ మహాగుణానికి, అన్ను నీ వరన్ ముత్తైయాల్ అళన్ద మా కడల్ శూళ్ పూర్వం నీవు గొప్ప దైన స్వస్వామిరూపసంబంధాన్ని పురస్కరించుకొని కొలిచిన, గొప్ప సముద్రంచే చుట్టబడి ఉండే ఈ భూలోకం ఇది పెద్దది అని చూచే క్రమంలో సాటివస్తుందా! (ఈ భూమి సమస్తం అయినా యశోదాదేవి మహాగుణానికి సాటిరాదు).

"మాకడళ్ శూళ్ శాలమ్ అళన్ద ఎయ్దుమో ?"- అని అన్వయించి, ఆమె ఆ దశలో కూడా స్తన్యాన్ని ఇచ్చిన స్వభావానికి నీవు లోకాలను అన్నిటినీ చల్లగా తడిమి కొలిచిన గొప్పతనం సైతం సాటి వస్తుందా ?- అని కూడా చెప్పవచ్చు. నీవు లోకాలను కొలిచిన లీల గొప్పదే అయినా, ఈ తల్లి చేసిన గొప్ప పనికి అదికూడా సాటి రాదని భావం. ఈ రీతిగా, యశోదకు కృష్ణునిపట్ల ఉండే వాత్సల్యాతిశయాన్ని కీర్తించి విద్దులయ్యారు.

10. అవ :- ఆ యశోదాదేవివలె నీ విషయంలో నాకు అంతటి చాలా గొప్ప ప్రేమ లేకపోయినా, కొంచమైనా భక్తి లేకపోలేదు. దానిని మూలంగా చేసికొని, నేను పలు జన్మలలో, నాకు కన్పించిన దైవాల కాళ్ళలో శిరస్సు వంచిన నా నైచ్యాలను అన్నిటినీ పోగొట్టి నీవే రక్షించాలి- అని అంటున్నారు.

పేర్త్తై మాశకడమ్ పిళ్ళైయాయ్ మణ్ ఇరన్ద
కాత్తై పల్లురుమ్ కావలనే - ఏత్తియ
నావుడైయేన్ పూవుడైయేన్ నిన్నుళ్ళి నిన్తమైయాల్
కా వడియేన్ పట్ట కడై

సర్వరక్షకా చిన్న బిడ్డవై ఉండి అసురావేశాన్ని కల పెద్ద బండిని విఱిగి రాలిపోయేటట్లుగా తన్ని తోశావు భూమిని, (మహాబలిదగ్గరనుండి) యాచించి పొంది, (శ్రీపాదంతో చల్లగా తడవి) అన్ని ఆత్మలను రక్షించావు ఈవిధంగా రక్షకుడవైన, నిన్ను (రక్షకుడు) తలచినందువల్ల నిన్ను స్తుతించడమే స్వభావంగా కల జిహ్వాను కల్గినవాడనై ఉన్నాను,

(అర్చించడానికి తగిన) పూలను కలవాడనై ఉన్నాను. (అందువల్ల) నీకు దాసుడనై ఉండే గొప్ప పదవిని పొందిన నేను (చాలా కాలంగా మిగిలిన దైవాలనుగూర్చి) ఆశ్రయించి పొందిన నైచ్యాలను పోగొట్టాలి. (చక్రవర్తిని ఆశ్రయించినవారు అతని సేవకుల పాదాలపై పడతారా? అదే విధంగా, నేను పూర్వజన్మలలో కన్పించిన దేవతలందఱి పాదాలపై శిరస్సు వంచిన నైచ్యాలు, సేవించి పడిన పాట్లు అన్నీ తీరేటట్లుగా, వాటిని ఇకపై నేను పడనట్లుగా సర్వరక్షకుడవైన నీవే రక్షించాలి.

11. **అవ:-** "అనాదికాలంగా నేను మిగిలిన దైవాలను ఆశ్రయించి, అనుభవించిన నైచ్యాన్ని ఇక పొందకుండా ఉండేటట్లు పోగొట్టాలి" అని అంటూ ఆళ్వార్లు గత పాశురంలో అనగానే, "చక్రవర్తి అయిన నేనుండగా, నా సేవకులైన అన్యదైవాలను ఆశ్రయించి, అనర్థాన్ని పొందేవారున్నారా!"- అని భగవానుని మనస్సులోని భావనగా తలచి, "లోకంలో పలువురు క్షుద్రదైవాలను ఆశ్రయించి, క్షుద్రపురుషార్థాలను పొందుతున్నారే తప్ప, నీ శ్రీచరణాలనే ప్రాప్యంగా తెలిసికొని నిన్ను ఆశ్రయించేవారు చాలా కొద్దిమందే కదా స్వామీ!" అని అంటున్నారు.

కడైనిన్ఱమరర్ కళల్ తొళుతు నాళుమ్
ఇడైనిన్ఱ విన్బుత్తరావర్- పుడై నిన్ఱ
నీరోత మేని నెడుమాలే ! నిన్నడియై
యారోతవల్లావర్

(సంసారులు) అన్యదేవతల వాకిళ్ళను ఆశ్రయించి ఉండి ప్రతిదినం వారి కాలిలో పడి (గొప్ప ఆనందాన్ని పొందకుండా) మధ్యలో లభించే (స్వర్గాన్ని) సుఖాన్ని పొంది తృప్తిపడతారు (ఈలోకాన్ని) చుట్టి ఉండే సముద్రంవంటి తిరుమేనిని కల సర్వేశ్వరా! నీ శ్రీచరణాలను భావించగల గొప్పతనాన్ని కలవారు ఎవరైనా ఉన్నారా!, (ఎవరూ లేరు)

(ఈవిధంగా సర్వాధికుడవైన నీ శ్రీచరణాలనే పరమభోగ్యంగా గ్రహించి స్తుతి మొదలైనవానిని చేసి, ఆశ్రయించగల గొప్పతనాన్ని కలవారు ఈ లోకంలో ఎవరున్నారు? లోకంలో సామాన్యంగా అన్యదైవాలను ఆశ్రయించి, అల్పఫలాలను పొందేవారే ప్రచురంగా ఉన్నారు. భగవానుని ఆశ్రయించేవారిలోకూడా చాలా మంది ఆ స్వామిని ఉపాయంగా, ఉపేయంగా ఆశ్రయించడం లేదు. అతనినే ఉపాయంగా ఆశ్రయించి, అతని శ్రీచరణాలలో కైంకర్యం చేయాలని ఆశపడేవారు చాలా

తక్కువమంది- అని తాత్పర్యం. **"వాసుదేవ స్సర్వ మితి స మహాత్మా సుదుర్లభః"** అని గీతాచార్యుడే అన్నాడు కదా!

పాశురంలో మొదటి రెండు చరణాలకు వేటే రీతిలో అర్థాన్ని నిర్వహించవచ్చు. (అమరర్)- బ్రహ్మరుద్రాదిదేవతలు, **(కడై నిన్ఱు)** - నీ కోవెల వాకిటిలో నిలచి, **(కழల్ తొழుదు)** -నీ శ్రీచరణాలను సేవించి, **(నాళుమ్ ఇడైనిత్త ఇచ్చత్తరావర్)** -నిన్నే ప్రయోజనంగా గ్రహించకుండా ఎల్లప్పుడూ బ్రహ్మపదవి, రుద్రపదవి, ఇంద్రపదవి మొదలైన మధ్యమపురుషార్థాలను పొందుతారు. కల్పవృక్షం దగ్గర కోపీనాన్ని కోరినట్లు, ఇదేమి జ్ఞానహైన్యం ?- అని గర్హిస్తున్నారు.

12. అవ :- అన్యదైవాలను ఆశ్రయించేవారు జ్ఞానహీనులు- అని ఆళ్వార్లు గత పాశురంలో అన్నారు. దీనికి ఏం కారణం? - అని అంటే, వీరిచే ఆశ్రయింపబడే ఆ దైవాలుకూడా మన మనోరథాలను పొందడానికి అతనినే ఆశ్రయించడంవల్ల, మనంకూడా అతనిని ఆశ్రయించడమేకదా తగినది- అని ఇందులో అంటున్నారు.

అవరివరెన్ఱిలై అరవణైయాన్ పాతమ్
ఎవర్ వణఙ్గి యేత్తాతా రెణ్ణిల్- పవరుమ్
శెழుఙ్గతిరో నొణ్మలరోన్ కణ్ణుతలో నట్టే
తొழున్దైయార్ నాళుమ్ తొడర్న్దు

(భగవానుని సేవించి, ఉజ్జీవించేవారు ఎవరు? అని) లెక్కించినపుడు వీరే ఆశ్రయించేవారు, వీరు ఆశ్రయించనివారు - అనే భేదం లేదు ఆదిశేషశయనుడైన ఆ స్వామి శ్రీపాదాలను నమస్కరించి స్తుతించనివారు ఎవరు? (ఎవరూ లేరు), విస్తరించిన, అందమైన వేయి కిరణాలను కల సూర్యుడుకూడా అందమైన తిరునాభీ కమలాన్ని జన్మస్థానంగా కల బ్రహ్మ ఫాలనేత్రుడైన రుద్రుడు - అనే దేవతలంతా ప్రతిదినం ఆస్వామి వేంచేసి ఉండే స్థానాన్ని వెదకి, అతనిని నమస్కరించే స్వభావాన్ని కలవారుకదా!

ప్రతి అవతారంలోను బ్రహ్మాదులు భగవానుని సేవించిన వృత్తాంతాలు వేన వేలు పురాణేతిహాసాలలో కన్పడతాయి. గడచిన పాశురంలో **"నెడుమాలే నిన్నడిమై ఆర్ ఓదవల్లార్?"** అని పల్కి, ఈ పాశురంలో **"అరవణైయాన్ పాదమ్ ఎవర్ వణఙ్గి ఏత్తాదార్"** అని అనడం పరస్పరవిరుద్ధం కదా ?- అని అంటే, కాదు. గత పాశురంలో పరమపురుషుని శ్రీచరణాలనే ప్రాప్యంగా తెలిసికొని, అతనిని స్తుతించేవారు అరుదు- అని అన్నారు. ఈ పాశురం అన్యప్రయోజనాలకోసం బ్రహ్మాది దేవతలతో, మానవులలో తేడా లేకుండా, అందఱూ అతనిని స్తుతించేవారే- అని అంటున్నారు. అందువల్ల విరోధం లేదు.

13. అవ:- జ్ఞానంలో, శక్తిలో గొప్పవారైన బ్రహ్మరుద్రాదులకు ఇతనిని ఆశ్రయించడం వీలవుతుందా? అని అంటే, ఆవిధంగా కాదు, జన్మ, వృత్తం, జ్ఞానం మొదలైనవానిలో చాలా తక్కువ అయిన తిర్యక్కులు సైతం ఇతనిని ఏ సంకోచం లేకుండా ఆశ్రయించ వచ్చు. వారికి కూడా ఇతడు సులభుడుగా ఉన్నాడని అంటున్నారు.

తొడరెడుత్త మాల్యానై శూழ్కయముక్కఞ్జి
పడరెడుత్త పైఙ్గమలమ్ కొణ్డు- అట్టిడరడుక్క
ఆழియాన్ పాతమ్ పణిన్దన్ఱే వానవర్ కోన్
పాழి త్తానెయ్తి నీర్మై ప్పణ్డు

కాలి సంకెళ్ళను ఛేదించుకొని తొండంతో పట్టుకొని తిరిగే స్వభావాన్ని కల మదపుటేనుగు విశాలంగా ఉండే కొలనులో దిగి, ప్రవేశించి వికసించి, ఉన్నతంగా ఉండే అందమైన తామరపూలను (భగవానుని శ్రీచరణాలలో సమర్పించడం కోసం) చేతిలో ధరించి ఆ స్థితిలో (మొసలినోటిలో చిక్కుకొని తనను విడిపించుకోలేని) గొప్ప దుఃఖం కలుగగా (వాడిపోవడానికి ముందే ఆ పూలను భగవానుని శ్రీచరణాలలో సమర్పించలేకపోతానో! ఏమో! అని) మనస్సులో భయపడి మొసలిని ఖండించే సాధనం అయిన శ్రీసుదర్శనాన్ని శ్రీహస్తంలో ధరించిన భగవానుని శ్రీచరణాలను, పణిన్దు (శరణు పొంది) నమస్కరించినందువల్లనే కదా! ఆ గజేంద్రుడు పూర్వకాలంలో నిత్యసూరినాథుని వాసస్థానం అయిన పరమపదాన్ని పొందింది.

పూర్వం ఒకానొక సమయంలో నిత్యసూరినాథుడైన నారాయణుని అప్రాకృత సంస్థానం అయిన పరమపదాన్నికదా గజేంద్రుడు పొందాడు. తిర్యక్ జాతిలో పుట్టినవాడుకదా అతడు. అందువల్ల భగవానుని ఆశ్రయించడానికి వీరే యోగ్యులు, వీరు కారు- అనే నియమం లేదు- అని భావం. అయితే, అధికారినియమం లేకపోవడం ఏమి? అని అంటే, ధర్మపుత్రాదులు ద్రౌపది, కాకాసురుడు, కాళియుడు, శ్రీగజేంద్రుడు, విభీషణుడు, గుహుడు- మొదలైనవారు ఆశ్రయించినందువల్ల అధికారి నియమం లేదని తెలిపే శ్రీవచనభూషణసూత్రం (32), దాని వ్యాఖ్య అనుసంధేయాలు.

14. అవ :- ఈ రీతిలో భగవానుని ఆశ్రయించడానికి యోగ్యులు కానివారెవ్వరూ లేనపుడు, సంసారాన్ని వృద్ధిచేయడానికే సహాయపడే అధములైన సంసారులను స్తుతిస్తూ సంచరించకుండా, సర్వేశ్వరుని శ్రీచరణాలను సేవించి, అతని తిరునామాలను అనుసంధించి, మీ సంబంధంతో లోకాన్ని పవిత్రం చేయండి- అని ఇందులో అంటున్నారు.

పణ్డి పెరుమ్బతియై యాక్కి పழ్ది పావమ్
కొణ్డిఙ్గు వాழ్వారై క్కూఱితే- ఎణ్డిశైయుమ్
పేర్త్తకర నాన్గుడైయాన్ పేరోతి ప్పైతైకాళ్
తీర్త్తకరరామిన్ తిరిన్దు

కడుపును పెద్ద ఊరువలె కన్పించినదానితో అంతటితో నింపి, పెంచి తెలియక చేసే తప్పులను, తెలిసిచేసే పాపాలను ఇంకా ఇంకా వృద్ధిచేసికొంటూ ఈ లోకంలో, బ్రతికే సంసారులను పొగడకుండా (లోకాలను కొలిచిన కాలంలో) ఎనిమిది దిక్కులలో అంతటా వ్యాపించేటట్లు వృద్ధి అయిన నాల్గు బాహువులను కలవాడైన త్రివిక్రముని తిరునామాలను ఏ ప్రయోజనాన్ని ఆశించకుండా అనుసంధించి లోకంలో అంతటా సంచరించి (మీ సంబంధంలో) లోకాలను అన్నిటినీ పావనం చేయండి.

ఈ విధంగా, నిర్దుష్టమైన సన్మార్గాన్ని దర్శింపజేస్తూ లోకంలో అంతా సంచరించి, మీ స్పర్శ, కటాక్షం మొదలైనవానితో సంబంధాన్ని పొందిన పదార్థాలను అన్నిటినీ పవిత్రం చేయండి అనిభావం. ఆవిధంగా కాకుండా మీ పొట్టను పెద్ద ఊరు చేసికొని, కనబడిన వాటితో నింపుకొంటూ, తెలిసి తెలియకచేసే పనులతో ఇంకా ఇంకా మీ పాపాలను పెంచుకొంటూ ఉంటే, మీకు, వారికి (మీ సంబంధం ఉన్నవారికి) అనర్థాలనే పెంచుకొంటారు అంతే. ఎనిమిది దిక్కులలో వ్యాపించేటట్లు వృద్ధిచెందిన నాల్గు దిక్కులను కల త్రివిక్రముని నామాలను ఫలాభిసంధిరహితంగా అనుసంధిస్తూ సంచరిస్తే మీ పాపాలను, ఇతరులను పాపాలను తీర్చిన వారవుతారు- అని భావం.

15. అవ :- త్రివిక్రముడై అరణ్యాలను, మిట్టలను, పూవుకంటే సుకుమారం అయిన తన శ్రీపాదాలతో కొలిచి పొందిన శ్రమ గతపాశురంలో స్మరణకు రాగానే, వెంటనే ఈ పాశురంలో మిగిలిన అవతారాలలో భక్తులకోసం స్వామి పడిన పాట్లను తలచి నొచ్చుకొంటున్నారు- అని అనవచ్చు. లేక, **"పణ్డి పెరుమ్ పదియై యాక్కి పழ్ది పావమ్ కొణ్డు"** (14 వ పాశురం) అనే రీతిలో జీవించే హీనులైన ఈ సంసారుల కోసం అతడు శ్రీరాముడుగా, శ్రీకృష్ణుడుగా అవతరించి, పరత్వం అతిశయించిన తన తిరుమేనితో పడిన పాట్లను తలచి నొచ్చుకొంటున్నారు- అని కూడా అనవచ్చు.

తిరిన్దతు వెఞ్చమత్తు త్తేర్ కడవి అన్ట
పిరిన్దతు శైతైయై మాన్పిన్ పోయ్- పురిన్దతుపుమ్
కణ్ పళ్ళికొళ్ళ అழகియతే నాకత్తిన్
తణ్ పళ్ళికొళ్వాన్తనక్కు

(శ్రీకృష్ణుడై అవతరించినపుడుజరిగిన) భయంకరమైన భారతయుద్ధంలో (పార్థ సారథియై) రథాన్ని నడపి పరిభ్రమించడం శ్రీరాముడుగా అవతరించినపుడు మారీచుడనే మాయామృగం వెంట పోయి సీతాదేవిని విశ్లేషించి, బాధపడడం పరుండడం కోసం కోరడం - అనే ఈ లీలలు అన్నీ ఆదిశేషుడనే చల్లని పడుకపై పరుండి ఉండే భగవానునకు తగినవా! (కావు).

లక్ష్మీదేవి, తాను కలసి చల్లని తిరుమేనిని కల ఆదిశేషునిపై పరుండి ఉండేవానికి ఒక మాయామృగం వెంటపోయి, లక్ష్మిని విశ్లేషించిన కార్యం తగినదా? ఎంతో సౌకుమార్యాన్ని కల తిరుమేనికి, ఈ లీలకు ఏమి పొందిక ఉన్నది? **"పణ్డి పెరుమ్ పదియై యాక్కి పழ్ది పావమ్ కొణ్డు"** అనే రీతిలో జీవించే కుక్షింభరులను తరింపజేయడం కోసమా? ఈ లీలను చేసినది? అని భావం.

16. అవ :- ఈ రీతిలో మనలను పొందడంకోసం భగవానుడు స్వయంగా అవతరించి సాక్షాత్తుగా తానే కార్యాన్ని చేస్తూ ఉండగా, అతడు మన విషయంలో అత్యంత ప్రావణ్యాన్ని కలవాడై మనలను అనుగ్రహిస్తూ ఉండగా, ఆ ప్రయత్నాన్ని అడ్డుపెట్ట కుండా మనం జ్ఞానం కలవారమై ఉన్నదానికి తగినట్లుగా, "భగవానుని పొందాలి" అనే రుచిని కలవారమై ఉండడం తప్ప, మన ప్రయోజనసిద్ధికోసం మనం ప్రయత్నించాలి- అనే విషయం ఒకటి ఉన్నదా ! లేదు కదా - అని ఇందులో అంటున్నారు. పరగతస్వీకారవైభవాన్ని తెలిపే పాశురం ఇది.

తనక్కుడిమై పట్టతు తానటియానేలుమ్
మనత్తడైయ వైప్పతామ్మాై- వనత్తిడరై
ఏరియామ్ వణ్ణమ్ ఇయన్ఱు మితువల్లాల్
మారియార్ పెయ్కిఱ్పార్ మన్ఱు

చేతనుడైన తనకు శేషత్వమనేది పాసగి ఉన్నది అనే విషయాన్ని తాను తెలిసికోలేనివాడై ఉన్నా, (భగవానుడే స్వయంగా) మనస్సులోకి వచ్చి చేరగానే ఆ

స్వామిని అవకాశం ఇచ్చి నిలుపుకోవడం అనేది యుక్తం, (ఇతనికి ఇంత మాత్రం రుచి అయినా కల్గితే విరోధులను పోగొట్టి, తనను తానే స్వామి అనుగ్రహిస్తాడు. అది ఏవిధంగా? అంటే) అడవిగా మాటిన మెట్టప్రాంతాన్ని కురిసే వర్షపు నీరు ఆవలివైపుకు పోకుండా అడ్డుకొని, లోపలకు వచ్చి చేరేటట్లుగా) చెఱువుగా గుంట తవ్వడం చేయడమే తప్ప మటి ఇంకా వర్షాన్ని కురిసేటట్లుగా చేయగల్గినవారు ఎవరున్నారు? (వర్షం కురవడం అన్నది భగవత్సంకల్పంవల్లనే కదా సంభవిస్తుంది!)

మానవులను ప్రేరేపించి, అరణ్యంలో ఉండే మిట్టను తవ్వించేవాడు, ఆ తరువాత ఇంద్రుడు, వరుణుడు మొదలైనవారిని ప్రేరేపించి వర్షం కురిసేటుట్లచేసేవాడు సర్వేశ్వరుడు తప్ప వేఱెవరు? బయటకు మాత్రం కొందఱు మానవులు చెఱువు తవ్వినట్లు, ఇంద్రుడు మొదలైనవారు వర్షాన్ని కురిపించినట్లు తోచినా, వీరిని అందఱినీ ప్రేరణచేసి చెఱువును తవ్వించడం, వర్షాన్ని కురిపించడం చేసేవాడు సర్వేశ్వరుడే కదా! ఇదే రీతిలో, ఈ జీవుడు తనకు హితంలో రుచిని కల్గించుకొంటున్నట్లు, ఆ పరమచేతనుడు కరుణను కురిపించినట్లు పైకి తోచినా, ఈ చేతనుని మనస్సులోని మిట్టవంటి అవిద్యను, కర్మ, వాసనలనే ముళ్ళపొదలను తొలగించి, రుచి అనే విత్తును విత్తి, అది పెరగడంకోసం తన కల్యాణగుణాలనే వర్షాన్ని కురిపించేవాడు ఆ పరమపురుషుడే- అని తాత్పర్యం. ఇది కూరేశుల నిర్వాహం. **"విత్తుమ్ ఇడ వేణ్డుమ్ కోలో విదై యుడర్త పత్తియుళ్ళువన్ పళమ్ పునత్తు"** అని (నాన్ముకన్-23) అని తిరుమళిశై ఆళ్వార్లు అన్నారుకదా !

అన్నీ భగవదధీనాలైతే, ఇతడు (జీవుడు) చేయవలసినది ఏదీ లేదా ?- అని అంటే, ఇతడు చైతన్యాన్ని కలవాడైనందులకు తగినట్లుగా అప్రతిషేధాన్ని, రుచిని కలవాడుగా ఉండవలసినదే. అనాదికలంగా తానున్న స్థితిని, ఎన్నో జన్మలను పొందుతూ పడిన పడరాని పాట్లను చూస్తే, ఈ అప్రతిషేధం, రుచికూడా ఆ భగవానునివల్లనే కలిగాయి- అని తలవాలి- అని భావం. అందువల్లనే తిరుమలైనంబి నిర్వాహానికి, కూరేశుల నిర్వాహానికి అన్వయభేదమే తప్ప విరోధం లేదు. ఇక తిరుమలైనంబి నిర్వాహం ఏమంటే- వర్షాన్ని కురపించి చెఱువు నీరు నిండేటట్లుగా చేయడం మానవులకు సాధ్యమా? వర్షానికి అధిదేవత అయిన వరుణునియొక్క, అతనికి అంతర్యామి అయిన భగవానునియొక్క సంకల్పంవల్ల తప్ప, చెఱువువల్ల ప్రయోజనం సిద్ధిస్తుందా? చెఱువు తనకు తానే వర్షాన్ని కురిపించగల్గినపుడు కదా, ఈ చేతనుడు తానే భగవత్ప్రాప్తిని కల్గించుకోగలడు. అరణ్యంలోని మిట్టను చెఱువుగా తవ్వి మార్చేటట్లే, ఇతడు (జీవుడు) తనకు రుచితో సంస్కరించుకోవచ్చునే తప్ప, ఫలాన్ని పొందేటట్లుగా చేయడం ఇతనివల్ల అవుతుందా ? కాదని భావం. ఇందువల్ల, ఈ చేతనుని దగ్గర ఉండేది ఏదయినా అది అధికారి విశేషణం అవుతుందే తప్ప, అతనిని పొందడానికి సాధనం కాబోదు- అని, అతడే అతనిని పొందడానికి ఉపాయం అవుతున్నాడని తెలియడమే జ్ఞానులకు తగినది- అని తెలుపబడింది. చేతనుని దగ్గర ఉండే రుచిని మాత్రం ఆధారంగా చేసికొని భగవానుడు తనను అనుగ్రహిస్తాడని -ఈ నిర్వాహంలోని సారం.

శాస్త్రాలలో ఉపాయాంతరాలకు ఫలకరణత్వం ఉన్నదని చెప్పబడుతూ ఉండగా, ఈ విధంగా జీవుడు ఆచరించవలసినదేదీ లేదని నిషేధించడం తగునా ?- అని అంటే, పరమపురుషుని ఉపాయంగా కల్గిన ప్రపన్నుని అనుసంధానప్రకారాన్ని ఈ పాశురం తెలుపుతున్నది కనుక, తప్పు లేదు. ఉపాయాంతరనిష్ఠులు భక్తిమొదలైన ఉపాయాంతరాలలో ఉపాయత్వబుద్ధిని కల్గి ఉండడంచేత, సర్వేశ్వరుడుకూడా వాటికి ఫలకరణత్వాన్ని అంగీకరించి, తాను ఫలప్రదుడుగా మాత్రమే ఉంటాడు. అందువల్ల, వాటికి ఉండే ఫలకరణత్వం ఔపాధికం. ఇక, ప్రపన్నుల విషయంలో అయితే, సర్వేశ్వరుని ఫలకరణత్వం నిరుపాధికం. అందువల్లనే భట్టర్ **"ఉపాయోపేయత్వే తదిహ తత్వమ్"** అని అన్నారు. అంతేకాక, మోక్షఫలగౌరవాన్ని తలచినపుడు, భక్తి మొదలైనవి కేవలం వ్యాజాలు- అని, చెప్పేటట్లుంటుంది. కనుకనే, ప్రపన్నుడైన ముముక్షువు విషయంలో- ఈ చేతనుడు చేయవలసిన కర్తవ్యం ఏదీ లేదని, అన్నీ అతనివల్లనే అని అనుసంధించడం ఏ రీతిలో అయినా యుక్తమే -అని భావం.

17. అవ :- ఈ విధంగా నిరపేక్షోపాయంగా ఉండే భగవానుడు తప్ప ఆశ్రయణీయులు ఇంక ఎవరున్నారు - అని ఇందులో అంటున్నారు.

మన్నియలావార్ వానవర్కోన్ మామలరోన్
తన్నిగరిల్లా తలైవనాయ్ -ఒన్నియ్
పిళ్ళై యిరుంద శెళ్ళైయిలాన్ పిన్ శెన్ఱు మాలై
క్కుళ్ళై యిరుందు తాన్ ముడిత్తాన్ కోయిల్

దేవతలకు ప్రభువైన ఇంద్రుడు (భగవానుని) గొప్ప తిరునాభీకమలాన్ని వాసస్థానంగా కల బ్రహ్మ పార్శ్వభాగాలలో చుట్టుకొని ఉండి, ఆశ్రయించడానికి తగిన సౌలభ్యసౌందర్యాది గుణాలను, తత్ప్రయుక్తాలైన చేష్టలను కలవాడైన భగవానుని మనస్సులో నిలుపుకొని ఒక కళమాత్రం మిగిలి ఉండే చంద్రవంకను ధరించిన,

ఎట్టని జటలను కల రుద్రుడు వెంబడించి నిలచి ప్రార్థించగా (బ్రహ్మహత్యాదోషం అనే) అతని కొఱతను తాను తీర్చాడు, (కనుక) ఆశ్రయించేటట్లుగా యోగ్యతను కలవారు ఆ సర్వేశ్వరుడు తప్ప వేఱు ఎవరున్నారు? (ఎవరూ లేరు)

18. అవ :- ఈ రీతిలో బ్రహ్మరుద్రాదులకుకూడా ఆశ్రయణీయుడై, వారికికూడా ఈశ్వరుడై ఉన్నా, రూపాన్ని మార్చుకొని, తక్కువ చేసికొని అయినా, దాసులను రక్షించే స్వభావాన్ని కలవాడై ఉన్నాడు- అని ఇందులో అంటున్నారు.

కొండ్రతులకమ్ కుఱుకురువాయ్ క్కోళరియాయ్
ఒణ్ తిఱలోన్ మార్వత్తుకిర్ వైత్తతు- ఉణ్డతువుమ్
తాన్ కడన్ద వేళ్వులకే తామరైక్కణ్ మాలొరునాళ్
వాన్ కడన్దాన్ శెయ్ద వళ్వక్కు

వామన రూపియై (మహాబలి దగ్గరకు పోయి యాచించి) భూమి మొదలైన లోకాలను ఆక్రమించడం గొప్ప బలాన్ని కల నరసింహమూర్తియై మహాబలశాలి అయిన హిరణ్యకశిపుని వక్షఃస్థలంలో తన గోళ్ళను గుచ్చి చీల్చి చంపడం ఒకానొక కాలంలో తాను కొలిచిన అన్ని (ఏడు) లోకాలను (ప్రళయం మింగకుండా), తన కడుపులో పెట్టుకోవడం- (అనే ఈ లీలలు) విస్తృతమైన ఆకాశాన్ని పరిచ్ఛేదించినా, ఇదమిత్థంగా లెక్కకట్టడానికి వీలు లేని రీతిలో ఉండే గొప్పతనాన్ని కలవాడు ఎట్టి తామరలవంటి కన్నులను కలవాడైన ఆశ్రిత వ్యామోహాన్ని కల స్వామి చేసిన న్యాయమైన, సహజమైన లీలలు.

"నా సొత్తును నేనే, నన్ను తక్కువచేసికొని అయినా, రక్షించడం నాకు కర్తవ్యం కదా !" అనే భావనతో సర్వరక్షకుడైన భగవానుడు చేసిన లీలలు ఇవి. ఇవి అన్నీ భక్తులకు చెందిన కార్యాలే అయినా, "వారి కార్యాలు కదా ఇవి !" అని ఉపేక్షించకుండా, తన కార్యాన్ని చేస్తున్నట్లుగానే చేసి ఆనందిస్తాడని భావం. **"అభిషిచ్య చ లంకాయాం రాక్షసేంద్రం విభీషణమ్, కృతకృత్య స్తదా రామో విజ్వరః ప్రముమోద"** అని కదా వాల్మీకి వాక్కు. సొత్తు రక్షణ స్వామికార్యం కదా !

19. అవ :- "నా స్వరూపం మాటినా నా సొత్తును రక్షించడం నా బాధ్యత"- అని సర్వేశ్వరుడు అనుకొంటాడనే విషయం గత పాశురంలో ప్రస్తుతంకాగానే, అతని తిరుమేనియొక్క గొప్పతనాన్ని స్మరించి, "నీ జగద్రక్షణలీలలు నీ ఈ రూపానికి తగినవా స్వామీ! చెప్పు" అని అంటూ కడుపును మోదుకొంటున్నారు. (బాధపడుతున్నారు)

వళ్వక్కన్ఱు కణ్డాయ్ వలిశకడమ్ శెన్ఱాయ్
వళ్వక్కెన్ఱు నీ మతిక్కవేణ్డా- కుళ్వక్కన్ఱు
తీ విళవిన్ కాయ్క్కెఱిన్ద తీమై తిరుమాలే !
పార్విళక్క చ్చెయ్తాయ్ పళ్ళి

శ్రియఃపతీ శ్రీకృష్ణుడవై అవతరించినపుడు, నీవు బలిష్ఠమైన శకటాన్ని తన్ని, విఱిచి, కూలదోశావు ఇది నీకు తగినది కాదు సుమా! "ఇది నాకు తగినదే" అని నీవు భావించకు, ఈ సాహసకార్యాన్ని చేయడమేకాకుండా అసురావిష్టమైన లేగదూడను, అసురావేశాన్ని కల్గి ఉన్నందున చెడ్డదైన వెలగకాయను రూపుమాపడంకోసం విసరిన, ఈ తగని కార్యాన్ని భూమిలో ప్రకాశించేటట్లుగా తప్పు చేశావు.

ఎన్నో లీలలు పలు అవతారాలలో ఉన్నా, వాటిని ప్రస్తుతించకుండా, ఇక్కడ శకటాసురనిరసన, కపిత్థాసుర భంజనం - అనే ఈరెండు లీలలను ఎత్తి, అస్థానే భయశంకను ప్రదర్శించడం ఎందుకు? అని అంటే, శ్రీకృష్ణావతారంలో తల్లితండ్రులు సాధువులు. గొల్లలు, ఊరు రేపల్లె, శత్రువులను చూస్తే కంసాదులు, అన్నీ ఒక క్షణం దూరం అయితే, తాను పాము నోట్లో పడే ప్రమాదకరచేష్టలను చేసేవాడు కృష్ణుడు. పూతనాదుల వల్ల కల్గిన ఆపదలకు అంతే లేదు. శ్రీకృష్ణావతారంలో మంగళాశాసనం చేసేవారే లేరు. - అనే ఈ హేతువులనుబట్టి ఆళ్వార్లు శ్రీకృష్ణావతారంలోనే ఎక్కువగా మంగళాశాసనాన్ని చేయడంలో నిమగ్నులై ఉంటారని భట్టర్‌సూక్తి)

20. అవ :- పరమపురుషుని పూర్ణంగా ఆశ్రయించగల్గినవారితోపాటు, అతనిని ఆశ్రయించడం ప్రారంభించినవారితోపాటు ఏ భేదం లేకుండా అందఱు ఉజ్జీవనాన్ని పొందుతారు - అని అంటున్నారు.

పళ్ళిపావమ్ శైయకత్తి ప్పల్ కాలుమ్ నివ్వై
వళ్ళి వాళ్ర్వార్ వాళ్ర్వరామ్ మాతో- వళ్ళువిట్టి
నారణన్దన్ నామఙ్గళ్ నన్గుణర్న్దు నన్గేత్తుమ్
కారణఙ్గళ్ తాముడైయార్ తామ్

నిందను తెలిసి చేసే పాపకృత్యాలను పోగొట్టి సదా నిన్ను శాస్త్రవిధిలో ఆశ్రయించేవారు శ్రీమన్నారాయణుడవైన నీయొక్క తిరునామాలు చక్కగా గ్రహించి దోషాలు ఏమీ లేకుండా ఉండేటట్లు అందంగా స్తుతించడానికి తగిన కారణపరంపరలను కలవాడు - అనే ఈ రెండు విధాలైన అధికారులు యాచించి, ఉజ్జీవిస్తారు. ఇదేమి

ఆశ్చర్యం !

నారాయణుడవనే చాలా గొప్ప పేరును కలవాడవు కనుక సర్వరక్షకుడవైన నీ వేయి నామాలను నిరంతరం ప్రేమతో అర్థానుసంధానపురస్సరంగా చక్కగా తెలిసికొని, భక్తిప్రకర్షను కలవాడై, అందంగా స్తుతించడానికి కారణం అయిన భక్తి, దానికి కారణం అయిన నిన్నుగూర్చి అధికంగా భజనం చేయడం, దానికి కారణం అయిన రుచి, దానికి కారణం అయిన పుణ్యం, దానికి కారణం అయిన నీ జాయమాన కటాక్షం - అని ఈ రీతిలో చెప్పబడే కారణపరంపరలను పొందినవారుకూడా ముందు తెలుపబడ్డ అధికారులవలె ఉజ్జీవనాన్ని తప్పక పొందుతారు. నిన్ను పరిపూర్ణంగా ఆశ్రయించ గలవారు తరించడం నిశ్చయం అయినట్లే, నిన్ను ఆశ్రయించడానికి తగిన కారణ పరంపరలను కలవారు ఉజ్జీవించడం అనేది నిశ్చయంగా ఉండడం ఎంతో ఆశ్చర్యం కదా! అని అంటున్నారు. ఆశ్రయించడానికి తగిన రుచి- మొదలైన కారణ పరంపరలను కలవారికి కూడా, ఆ కారణపరంపరలను భక్తిలోకిగాని, ప్రపత్తిలోకి గాని అంతర్భవింఎ జేసి, ఫలాన్ని పొందింపజేయడం నిశ్చయం కనుక, పరిపూర్ణంగా ఆశ్రయించివలెనే వీరు కూడా ఫలాన్ని పొందడం నిశ్చయమని తాత్పర్యం. **"నేహాభిక్రమనాశోఽస్తి"** అని కదా గీతాసూక్తి. **"కారణఙ్గళ్"** అనే బహువచనప్రయోగాన్ని **"తారణఙ్గళ్ తాముడైయార్‌తామ్"** అనేప్రాసకు అనుగుణంగా గ్రహిస్తే, అపుడు **"తారణమ్"** అనేది సంస్కృతపదం. ధృతి అనబడే మనఃస్థైర్యం కలవారు భగవానుని పొందడం నిశ్చయం అని భావం. **"నాయ మాత్మా బలహీనేన లభ్యః"** అనే శ్రుతి వ్యతిరేకముఖంగా పల్కినదానినే ఇక్కడ ఆళ్వార్లు **"తారణఙ్గళ్ తాముడైయార్ తామ్"** అని అంటూ అనుకూలక్రమంలో తెలిపారు.

21. అవ :- భగవద్విషయంలో మొట్టమొదటి అడుగును పెట్టినవారు సైతం ఉజ్జీవనాన్ని పొందే ఆశ్చర్యాన్ని గత పాశురంలో అనుగ్రహించారు. సర్వేశ్వరునిపట్ల భక్తిని కల్గి ఉండడానికి ఆవశ్యకం అయిన సాధనాలు అన్నీ నిండి ఉన్నా, సంసారులు బలవంతంగా చెడ్డదారులన్నిటిలో పయనించి, సంసారంలో పడే మహాశ్చర్యాన్ని చూచి ఆళ్వార్లు ఈ పాశురంలో విస్మితులవుతున్నారు, ముదల్ తిరువన్దాదిలోని **"నా వాయిల్ ఉణ్డే"** అనే పాశురాన్ని అనుసరిస్తున్నది ఈ పాశురం.

తామళరే తమ్మళ్ళ ముళ్ళతే తామరైయిన్
పూవుళతే యేత్తుమ్ పాఴ్‌తుణ్డే- వామన్
తిరుమరువు తాళ్‌మరువు శెన్నియరే శెవ్వే
అరు నరకమ్ శేర్వదరిదు

(భగవానుని సేవించడానికి తగిన దేహేంద్రియాలను కల) చేతనులు తాము ఉండనే ఉన్నారుకదా!, భగవానుని చింతించడంకోసం తమ మనస్సుకూడా (బయటకు పోయి వెదకవలసిన అవసరం లేకుండా) తమలోనే ఉన్నదికదా! (భగవానుని శ్రీచరణాలో సమర్పించదగిన) తామరపూలు జలాశయాలు అన్నిటిలోను నిండుగా ఉన్నాయికదా!, అతనిని నోఱు తెఱచి స్తుతించడానికి తగిన కాలం పూర్ణంగా ఉన్నదికదా!, అందటి తలలపై పాదాన్ని పెట్టిన, వామనమూర్తి అయిన సర్వేశ్వరుని అందమైన శ్రీపాదాలను సేవించడానికి యోగ్యమైన తలలను కలవారై ఉన్నారు కదా! (అయినా, ఏ కొఱత లేకపోయినా, ఈలోకంలోనివారు) నేరుగా క్రూర నరకాన్ని చేరడమన్నది చేయరాని కార్యంగా తోస్తున్నది.

ఈవిధంగా భగవానుని పొందడానికి ఆవశ్యకాలైన ఉపకరణాలు కొఱత లేకుండా ఉన్నా, క్రూరనరకం అయిన సంసారంలో నేరుగా పడి చేతనులు అలమటించడం ఎంత ఆశ్చర్యం! అని అంటున్నారు. దారి కాని దారిలో ప్రవర్తించినందువల్లనే ఈ సంసారులు ఇంకా ఈ క్రూరనరకంలో పడిమునిగి ఉన్నారు. ఏవిధంగా ఎప్పటికి దీని దరిచేరతారో! అని విస్మితులవుతున్నారు. **"నారాయణేతి శబ్దోఽస్తి వాగస్తి వశవర్తినీ, తథాఽపి నరకే ఘోరే పతంతీతి కిమద్భుతమ్"** అనే సూక్ష్మార్థం ప్రకృతంలో భావ్యం.

22. అవ :- తమకు భగవానుని పొందడానికి తగిన ఉపకరణాలు ఏమీ లేకపోయినా, అతని సన్నిధిలో తమ రక్షణభారాన్ని సమర్పించి, శరణు పొందినవారికి అతనిని ఆశ్రయించడంతోపాటు, అతనిని పొందడంతోపాటు తేడా లేకుండా అంతా సులభంగా ఉంటుంది- అనే విషయాన్ని దృష్టాంతపూర్వకంగా చూపి, వివరించి, ఆ స్వామి సౌలభ్యగుణ వైభవాన్ని అనుగ్రహిస్తున్నారు. ప్రపత్తిపరమైన నిర్వాహం, భక్తిపరమైన నిర్వాహం- అనే రెండు నిర్వాహాలను (వివరణాలను) పూర్వాచార్యులు ఈ పాశురానికి అనుగ్రహించారు. ఈ క్రింది వివరణం ప్రపత్తిపరమైన నిర్వాహం.

అరియ తెళితాకుమ్ ఆ*ఴ్*ఴిక్ మా*ఴ్*ఴి
పెరుక ముయల్వారై పెఱ్ఱాల్- కరియతోర్
వెణ్‌కోట్టు మాల్‌యానై వెట్టి ముడిత్తవే
తణ్ కోట్టు మామలరాల్ తా*ఴ్*ందు

తనశక్తితో (చేతనుడు చేసే ప్రయత్నం అనే) ఆటంకాన్ని తొలగించి చేతనునకు

హితం అయిన సకలకార్యాలను తానే చేసేటట్లుగా సకలభారాన్ని తానే వహించి, గొప్ప ప్రయత్నం చేసే మహానుభావుడైన భగవానుని పొందగల్గితే పొందడానికి అరుదైన మోక్షం సులభం అవుతుంది. (ఈ విషయాన్ని ఎక్కడ చూచాము) అని అంటే తెల్లని వర్ణాన్ని కల దంతాలను కల్గిన పెద్ద నల్లని వర్ణాన్ని కల, సాటి లేని ఏనుగు అయిన గజేంద్రుడు మొసలిని జయించి, వధించి చల్లని సరస్సుతీరంలో గొప్ప తామర పూవులతో భగవానుని నమస్కరించి, కైంకర్యం చేయగల్గిందికదా!

"పరమాపద మాపన్నో మనసాఽ చింతయద్ధరిమ్, స తు నాగవరః శ్రీమాన్ నారాయణపరాయణః" అనేరీతిలో అతనినే ఉపాయంగా నమ్మినందువల్ల అరుదైన ఇష్టప్రాప్తిని, అనిష్టనివృత్తిని పొందిన గజేంద్రునివలె, భగవానునే ఉపాయంగా కల్గి ఉంటే అరుదైన ఫలం అయిన భగవత్ప్రాప్తి సులభం అవుతుందని చెప్పినట్లయింది. ఇది ప్రపత్తిపరమైన నిర్వాహం. ఇక భక్తిపరమైన నిర్వాహం ఏమంటే-

జన్మాంతరంలో భగవద్భక్తుడైన ఒక రాజు శాపవశంచేత గజేంద్రునిగా పుట్టి, పూర్వజన్మస్మృతిని కల్గి ఉన్నందువల్ల భగవానునే నిత్యం స్మరిస్తూ పుష్పాలతో ఆరాధించేవాడని, ఆవిధంగా ఒకనాడు దైవారాధన కోసం పూలుకోయడానికై సరస్సులోకి వెళ్ళినపుడు అతని కాలును మొసలి పట్టుకోగా, ఆ భగవత్సేవలో కల్గిన ఆటంకాన్ని భగవానుని శరణు వేడి పోగొట్టుకొని, స్వామి శ్రీపాదాలలో పూలను సమర్పించి, తన భక్తియోగాన్ని పూర్తిచేసికొని, మోక్షాన్ని పొందాడనే వృత్తాంతాన్ని బట్టి తదనుగుణంగాను, **"తాళ్ందు వెట్టి ముడిత్తన్నే"** అనే శబ్దస్వారస్యానుగుణంగాను భక్తిపరంగా ఈపాశురం వివరింపబడింది. నల్లని రూపాన్ని, తెల్లని దంతాలను కల గొప్ప గజేంద్రుడు పెద్దపెద్ద పూలను తీసికొని, చిరకాలం భగవానుని సేవించి, నమస్కరించినందువల్లకదా తన కార్యాన్ని సఫలం చేసికొన్నది. చిరకాలం భగవానుని సేవించినదానికి ఫలంగానే భగవానుని శరణు పొంది, మొసలివల్ల కల్గిన ఆటంకాన్ని తీర్చుకొని, తనభక్తి యొక్క సిద్ధిని పొందింది- అని భావం. మొదటి (ప్రపత్తి) నిర్వాహంలో- శరణాగతివల్లనే భగవత్ప్రాప్తి విరోధి అయిన మొసలి నశింపజేసికొని భగవానుని పొందింది-అని తాత్పర్యం.

ఈ రెండు నిర్వాహాలలో, చిరకాలం గజేంద్రుడు అనుష్ఠిస్తూ వచ్చిన భగవద్భక్తి అనే ప్రయత్నమే శరణాగతిలో అన్వయింపజేసి, కల్గిన అంతరాయాన్ని తీర్చి, భక్తియోగాన్ని పూర్తిచేసి, భగవత్ప్రాప్తిని కల్గించింది- అని భావం. మొదటి నిర్వాహంలో స్వతంత్రప్రపత్తి (అంగిప్రపత్తి) వల్లనే ఇష్టప్రాప్తి- అనిష్టనివృత్తులు కలిగాయని, రెండవ నిర్వాహంలో అంగప్రపత్తివల్ల మొసలిద్వారా ఏర్పడ్డ ఆటంకాన్ని తీర్చుకొని, భక్తియోగానుష్ఠానాన్ని పూర్తి చేసికొని భగవత్ప్రాప్తిని గజేంద్రుడు పొందాడని తెలుప బడింది. ఈ రెండు వివరణలలో **"పిడి శేర్ కళిరళిత్త పేరాళా' (97)** అని అంటూ సరోయోగి తమ ప్రబంధంలో గజేంద్రుడు భక్త్యంగం అయిన వైరాగ్యాన్ని లేనివాడై ఉన్నాడని వచించినందువల్ల, తదనుగుణంగా పూర్వాచార్యులు మొదటి నిర్వాహాన్నే, అంటే -ప్రపత్తి పరమైన నిర్వాహాన్నే ఆదరించారు.

23. అవ :- తనను ఆశ్రయించేవారు ప్రపన్నులైనా, ఉపాయాంతరనిష్ఠులైనా, అనన్య ప్రయోజనులైనా, ప్రయోజనాంతరపరులైనా- వారికి తానే సులభుడై, వారి విరోధులను పోగొట్టి, ఇష్టప్రాప్తిని కల్గించి, వారి మనోరథానికి తగినట్లు వారివారిని రక్షిస్తాడు- అని అంటున్నారు.

తాళ్ందు వరజ్గొణ్డు తక్క వకైకళాల్
వాళ్ందు కళివారై వాళ్విక్కుమ్- తాళ్ంద
విళజ్గినిక్కు క్కన్టెటిన్దు వేన్రుమరువాయ్ శాలమ్
అళన్దడిక్కీళ్ క్కొణ్డవవన్

(పండ్ల బరువువల్ల గెలలు) కిందకు వంగి ఉండే వెలగచెట్టుయొక్కపండ్లను రాలగొట్టడంకోసం లేగదూడను (విసరికొట్టే కర్రగా గ్రహించి) విసరి కొట్టినవాడు (దానం ఇచ్చి, ఇచ్చి పొడుగైన చేతిని కల తనకు) తగని, యాచకుడైన వామనరూపంలో భూమిని కొలిచి తన శ్రీచరణాల కింద అడగి ఉండేటట్లు గ్రహించినవాడైన ఆస్వామి తన శ్రీపాదాలలో నమస్కరించి తన కృపను పొంది (తమ తమ స్థితికి) తగిన విధంలో ఐశ్వర్యాన్ని కాని, కైవల్యాన్ని కాని, భగవత్ప్రాప్తిని కాని పొంది ఇంకా ఇంకా సుఖాన్ని మిక్కిలిగా పొందాలని ఉండే ఆయా అధికారులను ఉజ్జీవింపచేస్తాడు. (తనదైన భూమిని తానే కొలిచి, తన శ్రీచరణాలకింద పెట్టుకొన్న ఆ సర్వేశ్వరుడు ఉజ్జీవింప చేస్తాడని అన్వయం.)

24. అవ :- ఈ జీవునకు, ఇతడు అభిలషించిన దానిని ఇచ్చి రక్షిస్తాడు- అన్నది గొప్ప కాదు. ఇతని సత్తకుకూడా కారణమై, మొదటినుండి అన్నిటినీ ఇతనికి చేసేవాడేకదా ఆ సర్వేశ్వరుడు- అని ఇందులో అంటున్నారు.

అవన్ కణ్డాయ్ నన్నెజ్ఞే ! ఆరరుళుమ్ కేడుమ్

అవన్ కణ్డా యైమ్బులనాయ్ నిన్రాన్- అవన్ కణ్డాయ్
కాన్*ఱ*ు త్తీనీర్వాన్ కరువరై మణ్- కారోత
చ్చీ*ఱ*త్తియావానుమ్ శెన్ఱు

ఓ మంచి మనసా! పరిపూర్ణకృపతో కలుగవలసిన మోక్షం! భగవానుని నిగ్రహంతో కలుగదగిన సంసారం, (అనే ఈ రెండింటికి నిర్వాహకుడు) ఆ భగవానుడే కాగలడు పంచేంద్రియాలు పంచభూతాలు మొదలైనవానితో ఏర్పడే శరీరమై ఉండే వాడుకూడా సర్వేశ్వరుడే నల్లని పర్వతాలు, (అతడేసుమా) (ఈ ప్రపంచాన్ని లయం చేయాలనే భావన) ప్రసరించి నల్లని సముద్రాన్ని వేడితో ఇంకించగల బడబాముఖాగ్ని అయినవాడు, ఆ స్వామే సుమా!

ఈవిధంగా సత్త మొదలుకొని సంహారంవరకు అన్నీ అతనికి అధీనాలయి నపుడు, అతడు తనను ఆశ్రయించినవారికి వారి కోరికలను తీర్చి, రక్షిస్తాడు- అన్నది ఏమీ ఆశ్చర్యం కాదని భావం.

25. అవ :- ఆత్మలకు అన్నిటినీ సమానంగా చేసే స్వామి రక్షణాలనుగూర్చి గత పాశురంలో చెప్పారు. తన దాసులపట్ల తనకుండే పక్షపాతంతో వారికి చేసే విశేష రక్షణాలనుగూర్చి ఈ పాశురంలో ఆళ్వార్లు అనుసంధిస్తున్నారు. ఉత్పత్తి మొదలైనవి అతని అధీనాలని గత పాశురంలో అన్నారు. ఉత్పత్తి అయినవానికి కలిగే విరోధులను పోగొట్టి రక్షించేవాడూ అతడే- అని ఇందులో అంటున్నారు - అనికూడా చెప్పవచ్చు.

శెన్ఱతు ఇలఙ్గైమేల్ శెవ్వే తన్ శీ*ఱ*త్తాల్
కొన్ఱతిరావణనై క్కూఱుఙ్గాల్- నిన్ఱతువుమ్
వేయోఙ్గు తణ్ శారల్ వేఙ్గడమే విణ్ణవర్తమ్
వాయోఙ్గు తొల్పుకళ్*ఱ*ాన్ వన్దు

దేవతల నోటితో స్తుతించదగిన ఉన్నతమైన, ప్రాచీనమైన (సహజమైన) గుణాలను కల భగవానుడు నేరుగా కోపించి పోయినది లంకానగరంపైన తన కోపంతో సంహరించినది, రావణుని చెప్పేటపుడు (చేతనులు ఏకాలంలో అయినా ఉజ్జీవించాలని భావించి) వచ్చి నిలచినది వెదుళ్ళు ఉన్నతంగా పెరిగిన, చల్లని నీటిధారలను కల శ్రీవేంకటాచలమే. (ఈ పాశురంలో రామావతారప్రస్తావం ఉన్నందువల్ల **"విణ్ణవర్ తమ్"** అనే ప్రయోగం రావణవధానంతరం స్వామిని పొగడిన బ్రహ్మరుద్రాదులను తెలుపుతున్నదని కూడా చెప్పవచ్చు.

26. అవ :- గత పాశురంలో తిరుమలనుగూర్చిన ప్రస్తావం రావడంవల్ల ఆ పర్వతవిషయంలో అభినివిష్టులై, దాని మహిమనుగూర్చి ఇందులో ఆళ్వార్లు పల్కుతున్నారు.

వన్దిత్తవనై వళ్*ఱ*ి నిన్ఱ వైమ్బూతమ్
ఐన్దు మకత్తడక్కి యూర్వమాయ్ -ఉన్ది
ప్పడియుమరర్ వేలైయాన్ పణ్డమరర్ క్కీన్ద
పడి యుమరర్ వాళ్*ఱ*ుమ్బతి

భూలోకసురులైన శ్రీవైష్ణవులు నిత్యవాసం చేసే దివ్యక్షేత్రం అయిన తిరుమల (భగవానుని ఆశ్రయించడానికి అడ్డుగా) దారిలో ఆటంకంగా నిలచి ఉండే పంచభూతా లను, పంచేంద్రియాలను బయటకు పోకుండా నియత్రించి ఆ భగవానుని నమస్కరించి భక్తి మూర్తీభవించినవారై ఒకరిని ఇంకొకరు తోసుకొంటూ పైనబడి వచ్చి నమస్కరించే దేవతలకోసం పాలసముద్రంలో ఉండే భగవానుడు పూర్వం దేవతలైన నిత్యసూరులకోసం ఇచ్చిన స్థలం.

పరమపదంలో సౌలభ్యసౌశీల్య వాత్సల్యకారుణ్యాది గుణాలను అనుభవించే అవకాశం లేనందువల్ల నిత్యసూరులు ఆ గుణాల అనుభవం విషయంలో కొఱత కల్గి ఉంటారు. కాని, ఈలోకంలో ఆ కొఱత తీరేటట్లుగా ఆ గుణాలు ఏరులై ప్రవహించే క్షేత్రం అయిన తిరుమలను వారికి బహుమానంగా భగవానుడను గ్రహిస్తున్నాడు. వారుకూడా దానిని అలభ్యలాభంగా పొంది ఆనందిస్తున్నారు - అని భావం. **"మన్దిపాయ్ వడవేఙ్గడమామలై వానవర్కళ్ శన్ది శెయ్య"** అని తిరుప్పాణ్ ఆళ్వార్లు, **"తణ్ణరువి వేఙ్గడమే వానోర్క్కుమ్ మణ్ణోర్క్కుమ్ వైప్పు"** అని తిరుమళిశై ఆళ్వార్లు, **"కణ్ణావాన్ ఎన్నుమ్ మణ్ణోర్ విణ్ణోర్క్కు"** అని నమ్మాళ్వార్లు - ఈవిధంగా పలువురు ఆళ్వార్లు ఈ అర్థాన్ని అనుసంధించారు. ఈ పాశురంలో **"పది"** అనే పదం గత పాశురంలో ప్రసక్తమైన తిరుమలను లక్షిస్తుంది.

27. అవ :-గత పాశురంలో తిరుమలలో ఉండే సన్నివేశాన్ని అనుభవించారు. అక్కడ తాను తలచిన రీతిలో అనుభవించలేకపోవడంవల్ల ఆశించిన రీతిలో అనుభవించే వీలున్న పరమపదంలో ఉండే పరమపదనాథుని నా మనస్సు అన్వేషిస్తున్నది- అని ఇందులో అంటున్నారు.

పతి యమైన్ద నాడి ప్పరుత్తైయున్ద శిన్దై
మతియురిఞ్జి వాన్ ముకడు నోక్కి- కతి మికుత్త
బ్గోల్ తేడి యోడుమ్ కొయ్యున్దతే పోన్ఱతే
మాల్ తేడి యోడుమ్ మనమ్

తిరుమలై అనే క్షేత్రంలో అమరి ఉండి అన్వేషించి చాలా వృద్ధిఅయి, పైపైకి పెరిగిన మనోరథాన్ని కల్గినదై చంద్రలోకాన్నికూడా దాటి ఆవలివైపున అండభిత్తిని కూడ చూచి, అక్కడకూడా నిలువకుండా పరమపదనాథుని అన్వేషిస్తూ చాలా వేగంగా వెళ్ళే నా మనస్సు అందమైన ఉపఘ్నాన్ని (పట్టు కొమ్మను) వెదకుతూ పాకి పోయే, తీగతో సమానంగా ఉన్నది. (తీగ తగిన పట్టుకొమ్మను వెదుకుతూ దానిని ఆధారం చేసికొని పైకి పాకుతూ పోయేటట్లే, నా మనస్సుకూడా సుందరుడైన భగవానుని అన్వేషిస్తూ పరమపదంవరకూ పోతున్నది -అని పాశురంలో పిండితార్థం.)

28. అవ :- ఆళ్వార్ల మనస్సు అతడు నిత్యవాసం చేసే పరమపదాన్ని అన్వేషించి, వృద్ధి చెందిన ఆశతో వేగంగా పోవడానికి ప్రారంభించగానే, అతడుకూడా దానిపట్ల గొప్ప ఆశతో పరమపదం, శ్రీరంగం, తిరుమల- మొదలైన దివ్యదేశాలను అన్నిటినీ ఉపేక్షించి, తమ మనస్సును వెదకుతూ వచ్చాడు- అని ఇందులో అంటున్నారు.

మనత్తుళ్ళాన్ వేఙ్గడత్తాన్ మాకడలాన్ మణ్ణుమ్
నినైప్పరియ నీళరఙ్గత్తుళ్ళాన్- ఎనై ప్పలరుమ్
తేవాతితేవన్ ఎనప్పడువాన్ మున్నొరునాళ్
మా వాయ్ పిళన్ద మకన్

లెక్క లేనంతమంది వైదికపురుషులు, వేదపురుషుడు - అనే అందరిచేత దేవతలకు సైతం దేవుడు - అని ప్రసిద్ధంగా చెప్పబడేవాడు విస్తరించిన క్షీరాబ్ధిలో పరుండి ఉన్నవాడు పూర్వం ఒకానొక సమయంలో, (శ్రీకృష్ణుడై అవతరించినపుడు), అశ్వరూపాన్ని ధరించివచ్చిన కేశి అనే అసురుని నోటిని చీల్చిన చిన్నపిల్లవాడు, మటియు (తిరుమలైలో సర్వసులభుడై) వేంచేసి ఉన్నవాడు భావించడానికి సాధ్యం కాని, భోగ్యత నిండుగా ఉండే శ్రీరంగంలో శయనించి ఉన్నవాడు నా మనస్సులో నిత్యవాసాన్ని చేస్తున్నాడు.

నన్ను పొందడంకోసంగా పూర్వం తాను అభిలషించిన దేశాలైన పరమపదం, వ్యూహస్థలం అయిన క్షీరాబ్ధి, విభవస్థలాలు, అర్చావతారదివ్యదేశాలు- అన్నిటినీ

ఉపేక్షించి, నా మనస్సును పొంది, ఇపుడు ఆ మనస్సులో అత్యంతాభినివేశంతో నిత్యవాసాన్ని చేస్తున్నాడు. ముందు నివసించినవి అన్నీ బాలాలయాలు, నామనస్సే ప్రధానమైన ఆలయం- అని అంటూ వీరే **"వెళ్ళత్తిళమ్ కోయిల్ కైవిడేల్"** అని అన్నారు కదా !

29. అవ :- "మావాయ్ పిళన్ద మకన్" అని అంటూ శ్రీకృష్ణావతారప్రసక్తి గత పాశురంలో రాగానే, అందటినీ లోబఱచుకొనే సుడులను గల గొప్ప నదివలె ఉండే ఈ అవతారంలో పూర్ణంగా నిమగ్నులవుతున్నారు- ఈ పాశురంలో.

మకనాక క్కొణ్డెడుత్తాళ్ మాణ్బాయ కొజ్జై
అకనార పుణ్బ నెన్ఱణ్డు- మకనై త్తాయ్
తేఱాత వణ్ణమ్ తిరుత్తినాయ్ తెన్నిలఙ్జై
నీఱాక వెయ్తళిత్తాయ్ నీ

అందమైన దక్షిణదిక్కు లోని లంకాపురి భస్మం అయి, నశించేటట్లుగా బాణాలను ప్రయోగించి నశింపజేసినవాడా! నీవు నిన్ను పుత్రునిగా భావించి (ప్రేమను చూపి స్తన్యాన్ని ఇవ్వాలని) ఎత్తుకొన్న పూతనయొక్క అందమైన స్తనాలు కడుపునిండా భుజిస్తాను - అని పల్కి (పాలతో పాటు ఆమె ఉసురునుకూడా) పీల్చిన పుత్రుడవైన నీ విషయంలో నీ తల్లి అయిన యశోద నమ్మిక లేకుండా పోయేటట్లుగా చేశావు.

"కీర్తిభూతాం పతాకాం యో లోకే భ్రమయతి ప్రభుః" అనే రీతిలో శ్రీరామావతారంలో పరువం వచ్చిన తరువాత ఆయుధాలను ధరించి, వీరకృత్యాలను చేసినందువల్ల సుమిత్ర మొదలైన తల్లులు విశ్వాసాన్ని కల్గి ఉన్నారు. శ్రీకృష్ణుడు వయస్సు నిండడానికి ముందే చేసిన సాహసకృత్యాలు కనుక, ఇతనికి ఏం జరుగుతుందో? - అని అస్థానే భయాన్ని పొందుతున్నారు- అని భావం.

30. అవ :- గత పాశురంలో శ్రీకృష్ణునిగూర్చి, శ్రీరామునిగూర్చి ప్రస్తావించడంవల్ల, ఆ అవతారాలతో పలు రీతులలో సామ్యాన్ని కల మిగిలిన అవతారాలను, ఆయా అవతారాలలో చేసిన లీలలను ఇందులో ఆళ్వార్లు అనుసంధించి, ఆనందిస్తున్నారు.

నీ యున్దలకళన్దాయ్ నీణ్డ తిరుమాలే !
నీయున్దు కిడన్దా యెన్బరాల్- నీయున్దు
కారోత మున్ కడైన్దు పిన్నుడైత్తాయ్ మాకడలై
పేరోత మేని ప్పిరాన్

గొప్ప సముద్రం వంటి తిరుమేనిని కల ఉపకారకుడా! భావించడానికి అరుదైన గొప్పతనాన్ని కల శ్రియఃపతీ, ఈ విధంగా ఉండే నీవు పూర్వం ఒకానొక సమయంలో లోకాలను త్రవిక్రముడవై కొలిచావు (అని), నీవు, ఇంకా వేటొక సమయంలో భూమిని, (మహావరాహమై) అండభిత్తినుండి గుచ్చి ఎత్తావు (అని) నీవు ఒకానొకపుడు (అటు వంటి) గొప్పదైన సముద్రాన్ని తరువాత (శ్రీరామావతారకాలంలో) ఆనకట్టను కట్టి, దాటావు (అని) మహర్షులు అంటారు ఇవి కూడా కొన్ని నీ ఆశ్చర్యకరలీలలుకదా!

ఈవిధంగా పలికేవారు సామాన్యులు కారు. నీస్వరూపరూపగుణ విభూతులను యథాతథంగా దర్శించిన, పరమప్రామాణికులైన వ్యాసపరాశరాది మహర్షులు.

31. అవ :- ఈ విధంగా లోకానికి ఆపద కల్గినపుడు అంతటా సహాయపడే సర్వేశ్వరుని శ్రీచరణాలను పూలు మొదలైన ఆరాధనోపకరణాలతో పూజించేవారు అప్రాకృతం అయిన అతని తిరుమేనిని ఆనందంతో అనుభవించగలరు- అని అంటున్నారు.

పిరానెన్ను నాళుమ్ పెరుమ్బులరి యెన్ఱుమ్
కురానఱ్చెఴుమ్బొత్తు కొణ్డు- వరాక
త్తణియురువన్ పాతమ్ పణియుమవర్ కణ్డీర్
మణియురువమ్ కాణ్బార్ మకిఴ్న్దు

మహోపకారాలను చేసినవాడా! అని, ఈనాడే సుప్రభాతం అని కీర్తిస్తూ దినం అంతా, పరిమళం నిండిన అందమైన **'కురా'** పుష్పాలను తీసికొని అందమైన, వరాహ రూపాన్ని ధరించిన భగవానుని శ్రీచరణాలను కైంకర్యం చేసేవారే (ఆ భగవానుని) దివ్యమంగళవిగ్రహాన్ని సంతోషంతో సేవిస్తారు.

లోకంలో శ్రమతో కూడిన సాధనానుష్ఠానాన్ని చేస్తే దానికి తగిన ఫలం లభిస్తుంది. కనుక సాధనానికి తగిన ఫలం అని అంటారు. ఇక్కడ **"సుసుఖం కర్తు మవ్యయమ్"** అనే రీతిలో సాధనదశలో -సాధ్యదశలో భేదంలేకుండా మధురం అయినందువల్ల ఫలానికే ఫలం అనవచ్చు- అని పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్య.

32. అవ :- "ఈ ఉపదేశానుసారం మీరు కైంకర్యం చేశారా?" అని అంటే, ఈ ఉపదేశాన్ని ఎదురు చూడకుండానే తమ మనోవాక్కాయాలనే త్రికరణాలు భగవద్విషయంలో అభినివిష్టాలు అయిన రీతిని ఆళ్వార్లు ఇందులో తెలుపుతున్నారు. **"ముడియానే" (3-8)** అనే తిరువాయ్‌మొళి దశకంలో నమ్మాళ్వార్ల కరణాలు పడిన పాట్లవంటి పాట్లనే వీరి కరణాలు ఇందులో పడుతున్నాయి.

32. మకిఴ్న్దతు శిన్నై తిరుమాలే మన్ఱుమ్
మకిఴ్న్దతున్ పాతమే పోన్ఱి- మకిఴ్న్ద-
దళలాళి శఙ్గమ్ అవై పాడి యాడుమ్
తొళిలాకమ్ శూఴ్న్దు తుణిన్దు

లక్ష్మీపతీ!, నా మనస్సు ఆశపడి నిశ్చయించుకొని ఆనందాన్ని పొందింది, మనస్సుకు తరువాత ఉండే వాక్కు నీ శ్రీపాదాలనే స్తుతించి ఆనందించింది. నాదేహం, శత్రువుల మీద అగ్నిని వెలువరిస్తున్న సుదర్శనాన్ని శ్రీపాంచజన్యాన్ని ఇంకా ఉండే దివ్యాయుధాలను కీర్తించేటట్లు ఆడడం అనే పనిలో ఆనందించింది. (శంఖచక్రాలు పాడి, ఆడడం అనే వ్యాపారంలో ప్రవేశించి, అందులో అగ్నమై ఆనందించాయి- అని పాశురంలోని క్రమాన్నే అనువరిస్తూ అప్పిళ్ళై అర్థం చెప్పారు.

33. అవ :- గత పాశురంలో చెప్పినట్లే అనుభవంతో ఆనందాన్ని పొందడమే కాక, అతనిని సంతోషంతో అనుభవించడంవల్ల తమ త్రికరణాలు వేటెవ్వరి అధీనంలోను ఉండని రీతిలో నిశ్చయించుకొన్నాయి- అని ఆళ్వార్లు ఇందులో అంటున్నారు.

తుణిన్దతు శిన్నై తిరుమాలే మన్ఱుమ్
అణిన్దవన్ పేరుళ్ళత్తు ప్పల్ కాల్- పణిన్దతువుమ్
వేయ్ పిఱఙ్గు శారల్ విఱల్ వేఙ్గడపనైయే
వాయ్ తిఱఙ్గళ్ శొల్లుమ్ వకై

నామనస్సు, తుళాయ్ అలఙ్గల్ (అఙ్గమ్) శ్రీతులసీ మాలను (తిరుమేనిలో) అలంకరించుకొన్న భగవానుని తిరునామాలను పలు మార్లు స్మరించడంలో స్థిరమైన అధ్యవసాయాన్ని పొందింది నా శరీరంకూడా ఎల్లప్పుడు సేవించింది, (నమస్కరించింది) వెదుళ్ళు నిబిడంగా ఉండే కొండచరియలను కల బలాన్ని కల తిరుమలలోని భగవానునే, నోరుకూడా (ఎల్లప్పుడూ), (అతని) స్వభావాలను చెప్పే రీతిలో, నిశ్చయించుకొన్నది. (**"తుణిన్దదు"** అనే క్రియను మనస్సుకు, వాక్కుకు కూడా అన్వయించాలి.)

34. అవ :- ఈ విధంగా త్రికరణాలు నీపట్ల అభినివేశాన్ని పొంది, ఆనందించి, నిశ్చయాన్ని పొంది, నీకే అధీనాలు అయేటట్లుండే గొప్పతనం నీవు అవతారాదులద్వారా చేసిన ప్రయత్నాల ఫలం సుమా - అని స్వామితో ఆళ్వార్లు అంటున్నారు.

వైయా లవని యిరన్డళన్దాయ్ పాతమ్
పుకైయాల్ నఱు మలరాల్ మున్నే- మిక వాయ్న్ద
అన్బాక్కి యేత్తి అడిమైప్పట్టే నునుక్కు
ఎన్బాక్కియత్తా లిని

పూర్వకాలంలో ఉపాయంతో భూమిని, ఇరన్దు (మహాబలివద్ద) యాచించి, కొలిచిన నీయొక్క శ్రీచరణాలను ధూపాలతోను మంచి సువాసనను కల పుష్పాల తోను మిక్కిలిగా పొందికగా ఉండే భక్తిని కలవాడనై స్తుతించి తరువాత ఉండే కాలం అంతా నీవు నాపైన చూపిన విశేషకటాక్షం అనే భాగ్యంచేత నీకు దాసుణ్ణి అయ్యాను.

లేక, **"ఎన్ పాక్కియత్తాల్"** అనే దానికి నా అప్రతిషేధం, ఆనుకూల్యం -అనే పుణ్యంతో -అని భావం. **"వైయాల్ అవని ఇరన్దళన్దాయ్"**- అని అనడంద్వారా ఈ పుణ్యానికి మూలకారణం నీ అవతారాదులద్వారా పడిన పాట్లే- అని తెలుపుతున్నారు.

35. అవ :- ఈ విధంగా అప్రతిషేధాన్నే ఆలంబనంగా చేసికొని, తానే స్వయంగా అభినివేశాతిశయాన్ని ప్రదర్శించి, సర్వరక్షణాలను చేసే నిన్ను విడిచి చేతనులు ఇహలోకవిషయాలలో ఆసక్తిని పొంది అనర్థాన్ని పొందుతున్నారే ! అయ్యో !- అని గర్హిస్తున్నారు.

ఇనిదెన్బర్ కామమ్ అతనిలు మా*ఱ్ఱి*
ఇనితెన్బర్ తణ్ణీరు మెన్దాయ్- ఇని తెన్ను
కామనీర్ వేళాతు నిన్ పెరుమై వేట్పరేల్
శేమ నీరాకుమ్ శిఱితు

నాకు స్వామి అయినవాడా! (పామరులు) అల్ప విషయాలను భోగ్యం అని అంటారు, ((గహిస్తారు). (విరక్తులుకూడ) ఆ శబ్దాదివిషయాలకంటే చల్లని నీరు చాలా భోగ్యమని అంటారు (పూర్వం చెప్పబడ్డ) శబ్దాది విషయాలలోని కామాలు, చల్లని నీరు, భోగ్యాలుగా తలచి, వాని విషయంలో ఆశను పొందకుండా నీ భోగ్యతనే కొంచెం అయినా అభిలషించేవారైతే, (అది) (అన్ని స్థితులలోను) రక్షకం అయిన స్వభావాన్ని కల్గినది అవుతుంది.

అన్ని ఆశలు గాఢంగా ఉన్నా, లోకంలోని శబ్దాదివిషయాలు జీవుడు కోరినంతగా లభించవు. కాని, కొంచెం ఆశ ఉన్నా చాలు, భగవానుడు భక్తునకు పరమసులభుడు అవుతాడు- అనే అపూర్వార్థం ఇందులో తెలుపబడింది.

36. అవ :- **"నిన్ పెరుమై శిఱిదు కేట్పరేల్ శేమనీరాకుమ్"** అని అంటూ గత పాశురంలో అనుసంధించగానే, లోకులు పరమపురుషునిపట్ల కొంచెంకూడా అభినివేశాన్ని పొందకుండా, అన్యవిషయాలను, వాటిని పొందడంకోసం దేవతాంతరాలను ఆశ్రయించి ఉండడాన్ని తలచి తమ మనస్సును సంబోధిస్తూ "లోకులు ఏ విధంగా చెడిపోతే నాకేమి? ఓ మనసా! నీవు మొట్టమొదటగా అతని దివ్యచేష్టితాలను అనుసంధించి, ఆనందించుసుమా! - అని అంటున్నారు.

శిఱియార్ పెరుమై శిఱితిన్గణెయ్తుమ్
అఱియారుమ్ తామఱియారావర్- అఱియామై
మణ్ కొణ్డు మణ్ణుణ్డు మణ్ణుమి*ఴ్*న్ద మాయనెన్ను
ఎణ్ కొణ్డెన్నెఞ్జే ! యిరు

(సహజమైన గొప్పతనం కొంచెంకూడా లేని) అల్పులైన సంసారులయొక్క, (నాకు సాటి వచ్చేవారు లేరు - అని అహంకరించడం వల్ల వచ్చే) పరత్వం ఇంకా ఇంకా అధమత్వాన్నే కల్గిస్తుంది మంచిచెడ్డలను వివేకించి తెలియలేని అవివేకులుకూడా (తమను సర్వజ్ఞులుగా తలచేవారైనా) తాము మఱింత అజ్ఞులుగానే అయిపోతారు నా మనసా! ఇతరులు తెలియని రీతిలో ఆ భూమిని (ప్రళయంలో) ఉదరంలో పెట్టుకొన్నవాడు తరువాత ఆ భూమిని వ్యక్తంచేసిన ఆశ్చర్యభూతుడైన స్వామి అని నిరంతరం అనుసంధించి (అతనిని ఆశ్రయించిన మనకు ఏ కొఱత లేదు అని) నిర్భయంగా ఉండు.

"మా శుచః" అని అంటూ శ్రీకృష్ణుడు అర్జునునకు అభయం ఇచ్చినట్లే, ఇక్కడ ఆ*ఴ్*వార్లు తమ మనస్సుకు అభయం ఇస్తున్నారు.

37. అవ :- ఈ విధంగా సర్వేశ్వరుడై, సర్వశరణ్యుడై ఉండేవానిని ఆశ్రయించని జన్మలన్నీ వృథా, వృథా- అని ఇందులో అంటున్నారు.

ఇరుణ్డణ్ కమలత్తు ఇరుమలరినుళ్ళే
తిరున్దు తిశైముకనై త్తన్దాయ్- పారున్దియనిన్
పాతఙ్గళేత్తి ప్పణియావేల్- పల్ పిఱప్పుమ్
ఏతఙ్గళెల్లా మెమక్కు

పెద్ద, చల్లని, తిరునాభీకమలంలో, గొప్పతనాన్ని పొందికగా కల (తామర) పూవులో, సామర్థ్యాన్ని కల, చతుర్ముఖుని, (సృష్టించి) ఉపకరించిన స్వామీ!, అందఱితో

పొందికగా ఉండే నీయొక్క శ్రీచరణాలను నోరార స్తుతించి శిరసా ప్రణమిల్లడానికి ఉపయోగపడకపోతే, మాకు, పలు రీతులలో జన్మిస్తున్న మా జన్మలన్నీ, వ్యర్థాలే. (నీవు ఈ విధంగా జీవులను సృష్టించి రక్షించినా, వారు నిన్ను ఆశ్రయించక పోవడాన్ని చూసి వారందరూ సంసారంలో పడే పాట్లను చూచి నేనొక్కడనే వారిపట్ల నాకుగల కరుణవల్ల పడుతున్నాను- అని అంటున్నారని కూడా చెప్పవచ్చు. పరదుఃఖిత్వం కదా కరుణ అంటే.)

38. అవ :- అహంకారులకు అగ్నివలె చెడ్డను కల్గించే సంపదను చాలా గొప్ప ప్రయోజనకరం- అని భావించి భ్రాంతులు కాకుండా, శ్రీమన్నారాయణుని విషయంలో స్మరించడం, స్తుతించడం మొదలైన కృత్యాలను చేసి, అతని ఆశ్రయించడమే అందఱికీ కర్తవ్యం- అని ఇందులో అంటున్నారు.

38. ఎమక్కెన్ఱిరు నితియమ్ ఏమాన్ధిరాతే
తమక్కెన్ఱుమ్ శార్వ మఱిన్దు- నమక్కెన్ఱుమ్
మాతవనే! యెన్నుమ్ మనమ్బుదైత్తు మన్ఱవన్పేర్
ఓతువతే నావినా లోత్తు

గొప్ప సంపదను తమది అని తలచి ఏమాఱిపోకుండా (భ్రాంతులు కాకుండా) తమకు ఎల్లప్పుడు రక్షకమై ఉండతగిన విషయాన్ని తెలిసికొని మనకు అన్ని కాలాలలోను భగవానుడే అన్నీ - అని నిశ్చయించుకొన్న మనస్సును కలవారై దానికి తరువాత ఆ శ్రియఃపతి తిరునామాలను సంకీర్తనం చేయడమే జిహ్వాకు వేదంవలె అభ్యసించ దగినవిషయం.

(దివ్యదంపతుల చేరికను తెలిపే శ్రీధర, మాధవాది నామాలను అనుసందిచడమే జిహ్వ ఉన్నందుకు ఫలం. అది వేదాధ్యయన సమానం.)

39. అవ :-"వేదాలలో ఇంద్రుడు మొదలైన ఇంకా పలువురు దేవతలు ఆశ్రయణీయులుగా చెప్పబడగా, వైదికులైన మీరు మాధవుడొక్కడే ఆశ్రయించదగిన వాడని అనడం ఏవిధంగా సబబు?" అనే ప్రశ్న తల ఎత్తగా, "విధంగా అడిగేవారు వేదాలలో పైపైన స్ఫురించే అర్థాన్నే ఆశ్రయించి, దాని సారార్థాన్ని తెలియకుండా దుఃఖపడుతున్నారు. అన్యదైవాలనుగూర్చి పల్కడానికి కారణం వారు అతని విభూతిలోకి చేరి ఉన్నందువల్లనే. వారిని అందఱినీ సొత్తుగా కలవాడై, ముముక్షువులకు ఆశ్రయణీయుడై

ఉండేవాడు శ్రీమన్నారాయణుడొక్కడే- అన్నదే వేదంలోని అంతరార్థం- అని ఇందులో అంటున్నారు.

39. ఓత్తిన్ పొరుళ్ ముడివు మిత్తనైయే ఉత్తమన్పేర్
ఏత్తుమ్ తిఱమఱిమి నేళ్కాళ్- ఓత్తతనై
వల్లిరేల్ నన్ఱతనై మాట్టిరేల్ మాతవన్ పేర్
శొల్లువతే యొత్తిన్ శురుక్కు

పురుషోత్తముడైన భగవానునియొక్క తిరునామాలతో స్తుతించే ప్రకారం, ఇంతమాత్రమే వేదార్థనిశ్చయంకూడా వేదార్థాన్ని తెలియగల్గినవారైతే తెలిసికొనండి, జ్ఞానంలో అల్పులారా!, చక్కగా ఆ అర్థాన్ని తెలియగల్గినవారు కాకపోతే శ్రీమన్నారాయణుని తిరునామాలను ఉచ్చరించడమే వేదార్థసంగ్రహం, దీనిని తెలిసికోండి.

ఈ పాశురానికి అప్పిళ్ళై అనే ఆచార్యులు తమ టీకలో ప్రసాదించిన అవతారిక ఈ విధంగా ఉన్నది.

గడచిన **"నావినాల్ ఓత్తు"** అనే పాశురంలో చెప్పిన విషయం రెండు విధాలైనది- అని వివరిస్తూ ఇందులో చూపుతున్నారు. సకలవేదసంగ్రహం అయిన తిరుమంత్రాన్ని అనుసంధిస్తూ, వేదాంతాలలో చెప్పబడ్డ రీతిలో సాధనభక్తితో భగవానుని పొందవచ్చునని, ఆ సాధనభక్తిని అనుష్ఠించలేనివారు ద్వయంలో చెప్పిన రీతిలోనే శ్రీమన్నారాయణుని నామాన్ని పల్కి, అతనిని శరణు పొందవచ్చును- అని రెండు విధాలైన అధికారులకు అనుగుణంగా జిహ్వాతో భగవన్నామాన్ని అనుసంధించడాన్ని గూర్చి రెండు విధాలుగా అప్పిళ్ళై ఇందులో వివరించారు.

40. అవ :- గడచిన పాశురంలో చెప్పిన రీతిలోనే, అన్ని వేదాలకు అర్థభూతుడై ఉన్నవాడు శ్రీమన్నారాయణుడు. మీ ఆయుస్సును చూస్తే చాలా తక్కువగా ఉన్నది- అందువల్ల మీ అంతిమకాలం సమీపించడానికి ముందే అతని శ్రీపాదాలను ఆశ్రయించండి"- అని ఐహిక విషయాలలో నిమగ్నులైన సంసారులను ఉద్దేశించి ఇందులో ఆళ్వార్లు అంటున్నారు.

శురుక్కాక వాళ్ది శులావినిన్ఱ ఐయార్
నెరుక్కా మున్నీర్ నినైమిన్ కణ్డీర్- తిరుప్పాలిన్ద
ఆకత్తాన్ పాత మఱిన్దుమ్- అటియాత
పోకత్తాలిలై పొరుళ్

కఫం, శరీరాన్ని కుంగదీసి, శరీరం అంతా చుట్టుకొని ఉండి బాధించడానికి ముందే, లక్ష్మీదేవిచే ప్రకాశించే వక్షస్థలాన్ని కల గొప్పతనాన్ని కల్గిన శ్రీచరణాలను, మీరు భావించండి భగవద్విషయాన్ని తెలిసినవారై ఉండి కూడా తెలియనివారినిగానే మిమ్ములను చేయగల శబ్దాదిలౌకికభోగాలను అనుభవించడంవల్ల ఏ ప్రయోజనమూ లేదు. (విషయసుఖాలు మంచివి కావని తెలిసినా, వాటిని విడువలేనట్లుగా ఉండే ఈ విషయభోగాలవల్ల ఏ ప్రయోజనమూ లేదు- అని కూడా భావం. విషయభోగాలను విడచి త్రివిక్రముని శ్రీచరణాలను ఆశ్రయించండని సారం.)

41. అవ :- గత పాశురంలో తాము ఇతరులకు ఉపదేశించినది వారు సంస్కరింప బడడానికి ఉపయోగపడకుండా, తమ మనస్సు తేటపడడానికే ఉపయోగపడినందువల్ల, తమ మనస్సును ఉద్దేశించి, శ్రమహరం అయిన సర్వేశ్వరుని శ్రీచరణాలను నీవు ముందుగా ఓ మనసా! మఱువవద్దు - అని తమ మనస్సుతో అంటున్నారు.

పొరుళా లమరులకమ్ పుక్కియలలాకాతు
అరుళా లఱమరుళు మన్నే - అరుళాలే
మామయిలోర్ క్కీన్ద మణివణ్ణన్పాతమే
నీ మఱవేల్ నెఞ్జే ! నినై

దేవకులాన్ని, ధనంతో, పోయి చేరాలని ప్రయత్నించడం తగదు కరుణయే మూర్తీభవించిన భగవానుడు పుణ్యఫలం అయిన ఆ లోకాన్ని తన కృపతో లభింప జేస్తాడు కదా!, కృపతో పరమవైదికులకు తననే అనుగ్రహించిన నీలమణి వర్ణుడైన భగవానుని శ్రీచరణాలనే ఓ మనసా!, నీవు మఱువకు, ధ్యానిస్తూ ఉండు. (జ్ఞానానికి స్థానం అయిన నీవు జ్ఞానులు చేసే పనిని చేయాలని భావం.)

42. అవ:- గడచిన పాశురంలో తమ మనస్సును ఉద్దేశించి భగవానుని ఆశ్రయించ మంటూ ఉద్బోధించారు- అతనిని ఆశ్రయించినవారు ఈ జన్మలో సంసారంలో ఉండే అల్పానందాలను తొలగదోసి, మఱు జన్మలను పొందకుండా ఉంటారు- అని ఇందులో అంటున్నారు.

నినైప్పవ్ తిరుమాలై నీణ్డతోళ్ కాణ
నినైప్పార్ పిఱప్పాన్ఱుమ్ నేరార్- మనైప్పాల్
పిఱన్దార్ పిఱన్దెయ్తుమ్ పేరిన్ప మెల్లామ్
తుఱన్దార్ తొழுతారత్తోళ్

లక్ష్మీనాథుడవైన స్వామిని, (అతని) భోగ్యమైన బాహువులను దర్శించి,

అనుభవించాలని తలుస్తున్నాను ఈ విధంగా తలిచేవారు ఏ విధమైన జన్మలను పొందరు ఆ బాహువులను నమస్కరించేవారు సంసారంలో జన్మించినవారు జన్మ పొందినందువల్ల పొందే అల్పానందాలను అన్నిటినీ గర్హిస్తారు.

"పేరిన్బమ్" అనే పదం విపరీతలక్షణద్వారా నీచసుఖాన్ని తెలుపుతుంది. లేక, ఈ అల్పానందాన్నే మహానందంగా తలచేవారి అభిప్రాయానుసారంగా ప్రయోగింపబడిందని అనవచ్చు. **"తుఱన్దార్ అత్తోళ్ తొழுదార్"** అని అన్వయించి, "ఈ లౌకికమైన, తుచ్ఛమైన ఆనందాన్ని విడచినవారే అతని శ్రీచరణాలను అనుభవించగలరు" అని అంటూ ముముక్షువునకు వైరాగ్యంయొక్క ఆవశ్యకతను గూర్చి తెలుపుతున్నారని చెప్పవచ్చు. ఈ భావం **"కడై యుఱ ప్పాశఙ్గళ్ విట్టపిన్నై యన్ని అవనవై కాణ్ కొడానే"** అనే సూక్తి ద్వారా నమ్మాழ்వార్లు తెలిపారు. **"మనైప్పాల్ పిఱన్దార్ పిఱన్దెయ్తుమ్ పేరిన్బమదెల్లామ్ తుఱన్దు అత్తోళ్ తొழுదార్"** అని అన్వయించి, "తలుస్తాను" అనే భావననే గొప్పగా భావించి ఆ పరమపురుషుడు తానే తనను సాక్షాత్కరింపజేయాలే తప్ప, ఎవరు తమ స్వప్రయత్నంతో ఈ అల్పానందా లను అన్నిటినీ తొలగదోసి, ఆ స్వామి బాహువులను నమస్కరించ గలరు?- అనే పరగత స్వీకారపరం అయిన అర్థాన్ని చెప్పవచ్చు.

43. అవ :- "నాకు భగవానుని బాహువులకు నమస్కరించాలనే భావం లేదు. ఆ విధంగా నమస్కరించేవారు నమస్కరిస్తే నమస్కరించనీ. అతని బాహువులను నమస్కరించేవారి బాహువులను సేవించడమే నాకు తగినది- అని అనడంద్వారా భగవచ్ఛేషత్వానికంటే భాగవతశేషత్వానికి కల వైలక్షణ్యాన్ని తెలుపుతున్నారు.

తోళిరణ్డెట్టేழுమ్ మూన్ఱు ముడి యునైత్తుమ్
తాళిరణ్డుమ్ వీழ చ్చరన్దురన్దాన్- తాళిరణ్డుమ్
ఆర్ తొழுవార్ పాతమ్ అవై తొழுవతట్టే ఎన్
శిర్ కెழுతోళ్ శెయ్యుమ్ శిఱప్పు

రావణుని ఇరవై బాహువులు మొలిచిన అన్ని శిరస్సులు రెండు పాదాలు, నశించేటట్లు బాణాలను ప్రయోగించిన స్వామియొక్క రెండు శ్రీచరణాలను సేవించే వారెవరో(వారి) శ్రీచరణాలను సేవించడమే కదా! నా, గొప్పతనం నిండిన బాహువులు నాకు చేసే సహాయం (గొప్పతనం).

44. అవ :- గడచిన పాశురంలో చెప్పిన రీతిలోనే తనను పొందినవారి సంబంధి సంబంధులను సైతం రక్షించగల భగవద్విషయాన్ని ఆశ్రయించకుండా మఱచిపోయే

వారు జ్ఞానాన్ని కలవారు కానేకారు- అని అంటున్నారు.

శిఱన్దార్ క్కెళ్ళు తుణైయామ్ శెఙ్గణ్మాల్ నామమ్
మఱన్దారై మానిడమా వైయేన్- అఱమ్ తాఙ్గుమ్
మాతవనే యెన్నుమ్ మనమ్బడైత్తు మన్ఱవన్ పేర్
ఓతువతే నావినా లుళ్ళు

(మనసా), శ్రీవైష్ణవోత్తములకు, ఉజ్జీవించడానికి కారణం అయిన సహాయంగా, ఎఱ్ఱని తామరలవంటి కన్నులను కల స్వామియొక్క తిరునామాన్ని మఱచినవారిని మానవజన్మను పొందినవారినిగా నా మనస్సులో గ్రహించను "ధర్మాన్ని స్థిరంగా ప్రతిష్ఠించే శ్రియఃపతీ!" అని పిలిచి ఆహ్వానించే మనస్సుతో ఇంకా అతని తిరునామాన్ని జిహ్వాతో చెప్పడమే (మనకు తగినది అని) అనుసంధించు.

శ్రీమన్నారాయణుని చెప్పే ద్వయాన్ని జిహ్వాతో ఉచ్చరించడాన్నిగూర్చే ఓమనసా! చింతించు- అని మనస్సుకు ఉద్బోధిస్తున్నారు. **"మనమే"** అనే పదాన్ని అధ్యాహరించు కోవాలి. గత పాశురంలో భగవద్భక్తులను ఆదరించారు. ఇందులో అతనిని భజించనివారిని అనాదరిస్తున్నారు.

45. అవ :- నిత్యసూరులుకూడా ఆశపడే పరమపురుషుని శ్రీచరణాలను స్తుతించే వారు అన్యవిషయాలను పొందడంవల్ల, పోగొట్టుకోవడంవల్ల సుఖదుఃఖాలను ఎంత మాత్రం పొందరు- అని అంటున్నారు.

ఉళదెన్ఱిఱుమావార్ ఉణ్డిలై యెన్ఱు
తళర్తలతనరుకుమ్ శారార్- అళవరియ
వేతత్తాన్ వేళ్గడత్తాన్ విణ్ణోర్ ముడి తోయుమ్
పాతత్తాన్ పాతమ్ పయిన్ఱ

ఇంత అని పరిచ్ఛేదించడానికి వీలు కాని వేదంచేత ప్రతిపాదింపబడేవాడు, తిరుమలైకు వచ్చి నిలచినవాడు నిత్యసూరుల శిరస్సులు నమస్కరించే శ్రీపాదాలను కలవాడు అయిన భగవానుని శ్రీపాదాలను అనాదిగా సేవిస్తూ ఉండే వారు తమకు సంపద ఉన్నదని గర్వాన్ని పొందరు సంపద నిన్న ఉన్నది, ఇపుడు నశించిపోయింది - అని దుఃఖాన్ని పొందే స్వభావం దగ్గరకుకూడా పోరు.

ఈ విధంగా అనంత-స్థిరరూప ఫలంగా ఉండే అతని శ్రీచరణాలను నిరంతం సేవించేవారు అల్పాస్థిరాలైన ఈ లౌకికానందాల లాభనష్టాలవల్ల సుఖదుఃఖాలను

పొందరు.

46. అవ :- గడచిన పాశురంలో పల్కిన రీతిలో సర్వేశ్వరుని ఆశ్రయించినవారు మిగిలిన సుఖాలచే ఏర్పడే వికారాలను వేటినీ లేకుండా, సర్వేశ్వరుడైన తనను ఆశ్రయించి అనుభవించడమనే భావం వీరికి కలిగేటట్లుగా పలు దివ్యక్షేత్రాలలో నిలచి, వీరికంటే తాను ఎక్కువగా పడరాని పాట్లను పడి వారిని రక్షించే ప్రయత్నాన్ని చేస్తున్నాడని ఇందులో అంటున్నారు.

పయిన్ఱ తరఙ్గమ్ తిరుక్కోట్టి పన్నాళ్
పయిన్ఱతువుమ్ వేఙ్గడమే పన్నాళ్ - పయిన్ఱ
తణితికళ్ళుమ్ శోలై అణినీర్ మలైయే
మణి తికళ్ళుమ్ వన్తడక్కై మాల్

నీలమణివలె ప్రకాశించేవాడు ఉదారమైన, గొప్ప శ్రీహస్తాలను కలవాడు అయిన, సర్వాధికుడు (స్వామి) నిత్యవాసం చేయడం శ్రీరంగంలోను చిరకాలం నిత్యవాసం చేయడం, తిరుమలలోనే (పల్ నాళ్ పయిన్ఱతువుమ్) అందంతో వెలిగే తోటలను కల్గినది ఈ భూలోకానికి అలంకారంవంటిది అయిన తిరునీర్‌మలై అనే దివ్యదేశం లోను.

నీలమణివలె దర్శించినవారి శ్రమ తీరేటట్లుగా ప్రకాశించే తిరుమేనిని కలవాడై, ఆ దివ్యమంగళరూపాన్ని అందఱికీ సర్వస్వదానాన్ని చేసే ఔదార్యాన్ని కలవాడై, దానం చేసి చేసి దీర్ఘమైన బాహువులను కల సర్వేశ్వరుడని భావం. ఇక్కడ కేవలం నాల్గు తిరుపతులను మాత్రమే ప్రస్తావించినా, అవి అన్ని దివ్యదేశాలను ఉపలక్షిస్తాయి. పూర్వం తెల్పిన రీతిలో భగవానుడు అభిమానించి వసించే దివ్యదేశాలకు లెక్కలేదని భావం.

47. అవ :- అతడు ఈ రీతిలో పలు తిరుపతులలో ప్రవేశించి, తన పలు సన్నివేశాలను దర్శింపజేసి, మిమ్ములను పొందాలని ప్రయత్నించడాన్నే స్వభావంగా కల్గినవాడై ఉన్నాడు, మీరు అందఱు కృతజ్ఞతా పూర్వకంగా అతనిని ఆశ్రయించండి- అని అంటున్నారు.

మాలై యరియురువన్ పాత మలరణిన్దు
కాలై తొళుతెళుమిన్ కైకోలి- శాలమ్
అళన్దిడన్దుణ్డుమిళ్ళ అణ్ణలై మన్ఱల్
ఉళమ్ కిడన్ద వాన్ఱాలుణర్న్దు

భూమి సమస్తం (అవలీలగా) కొలిచి (వరాహరూపియై) ఉద్ధరించి (ప్రళయంలో) తన ఉదరంలోపల ఉంచుకొని తరువాత వ్యక్తంచేసి - ఈ విధంగా పలు రీతుల్లో (రక్షణకార్యాన్ని) చేసిన సర్వస్వామి అయిన భగవానుని పూర్వం తెల్పిన రీతిలోని రక్షణ కార్యాలే కాక (భక్తుల మనస్సును కఱగిస్తూ, వారి) మనస్సులో ఉండే రీతులతో పాటు అనుసంధించి, (పూర్వం ఒకానొక సమయంలో ప్రహ్లాదునకు అనుగ్రహించడం కోసం) నృసింహమూర్తిగా ఆవిర్భవించిన ఆ స్వామియొక్క, శ్రీపాదపద్మాలను మాలలతో అలంకరించి ప్రాతఃకాలంలో చేతులను జోడించి, నమస్కరించి ఉజ్జీవించండి.

"మన్నిన్రల్లాల్"- లోకాలను కొలిచి, ఉద్ధరించి, ఆరగించి, వెలువరించి సకల జీవులకు సాధారణంగా చేసే ఈ లీలలకు మించి, విలక్షణంగా ప్రత్యేకంగా భక్తులకు చేసే కార్యాలను ఈ ప్రయోగం తెలుపుతున్నదని అనవచ్చు. అపుడు **"ఉళమ్ కిడన్ద ఆన్నిల్ ఉణర్న్దు"** అనే ప్రయోగానికి భక్తులు "ఇదికూడా ఒక సౌశీల్య గుణమా!" అని మనస్సులో ద్రవించేటట్లు వారి మనస్సులో నాటుకొని ఉండే గుణాలు, లీలలు, మొదలైనవానితో పాటు తెలిసికొని, అనుసంధిస్తూ, భక్తునికోసమే ఆవిర్భవించిన నృసింహుని ఆశ్రయించి, తరించండి" అని అంటున్నారని భావం.

48. అవ :- **"ఉళమ్ కిడన్ద ఆన్నిల్"** అని అనేటట్లు భక్తులకు మఱువరాని రీతిలో నేను చేసిన లీలలు ఏవి ? అని అంటే, అందఱూ నిన్ను తెలిసికొనేటట్లుగా ఉండే నీ లీలలకు ఒక ఎల్ల ఉన్నదా స్వామీ! - అని ఇందులో అంటున్నారు.

ఉణర్న్దాయ్ మఱై నాన్గుమ్ ఓదినాయ్ నీది
మణన్దాయ్ మలర్మగళ్తోళ్ మాలే-మణన్దాయ్ పోయ్
వేయిరుమ్ శారల్ వియలిరు ఞాలమ్ శూళ్
మాయిరు ఞ్జోలైమలై

ఆశ్రితవ్యామోహాన్ని కలవాడా!, నాల్గు వేదాలను, (ప్రతిప్రళయంలోను) జ్ఞాపకం పెట్టుకొని తరువాత వ్యక్తంచేస్తున్నావు, ఆ వేదాల అర్థాలను వివరించగల స్మృత్యాది వేదోపబృంహణాలను (మన్వాది మహర్షులమూలంగా) అనుగ్రహిస్తున్నావు, తామరపూవులో జన్మించిన లక్ష్మీదేవియొక్క బాహువులతో కలసి ఆనందిస్తున్నావు వెదుళ్ళతో నిండిన పర్వతసానువులను కల్గినది అద్భుతమైనది విశాలమైన ఈ భూమిలో ఉండేవారిచే ప్రదక్షిణం చేయబడేది అయిన తిరుమాలిరుమ్శోలైకు వచ్చి, మనస్సులో సంతోషించి, నిత్యవాసం చేస్తున్నావు.

సంసారులుకూడా అనుభవించేటట్లుగా వారితో కలసి వర్తించడంకోసం, వెదుళ్ళు నిండుగా ఉండే కొండచరియలను కల్గినది, ఆశ్చర్యకరమైనది, విస్తారమైన భూమండలంలో నివసించేవారిచేత ప్రదక్షిణం చేయబడేది, ఉన్నతమైన, బాగా పెరిగిన ఉద్యానవనాలను కల్గినది అయిన తిరుమాలిరుఞ్జోలైను చేరి, ఉన్నావు. ఈ విధంగానీ భక్తులు మరువలేని రీతిలో నీవు చేసిన లీలలు అంతులేనివి కదా !- అని భావం.

49. అవ :- ఓ మనసా! అతడు మనకోసం ఈ విధంగా తిరుమాలిరుమ్శోలై పర్వతాన్ని అభిలషించి, సులభుడై ఉన్నపుడు "నేను అతనిని పొందడానికి నా అనాది పాపాలు ఆటంకంగా ఉన్నాయి కదా! అని భయపడకుండా, లోకం అంతా ప్రతిధ్వనించేటట్లుగా అతని పేరును చెబుతూ పిలు" - అని మనస్సుతో అంటున్నారు.

మలై యేళుమ్ మానిలఞ్చేళుం మతిర
కులైశూళ్ కురైకడల్క ళేళుమ్- ములై శూళ్న్ద
నఞ్జరత్తు పెణ్ణై నవిన్ఱుణ్ణ నావనెన్ఱు
అఞ్జాతెన్నెఞ్జే ! యుళై

నా మనసా! ఏడు కులపర్వతాలు ఏడు ద్వీపాలు తీరంచే పరివేష్ఠితాలై, ధ్వనించే ఏడు సాగరాలు, ప్రతిధ్వనించేటట్లు స్తనంలో వ్యాపించిన విషంవల్ల కల్గిన క్రౌర్యాన్ని కల (పూతన అనే) పిశాచస్త్రీని (స్తన్యాన్ని తాగేటపుడు అపుడపుడు మధురమైన వాక్కులను) పల్కుతూ ఆరగించి, వధించిన పెదవిని (నాలుకను) కలవాడా! - అని పల్కి (ఆటంకాలను చూచి) భయపడకుండా నోఱు తెఱచి పిలు. (లోకం అంతా ప్రతిధ్వనించేటట్లు పిలు- అని అన్వయం.)

50. అవ :- ఈవిధంగా భగవానుని పిలువమని పల్కి మనస్సును నియమించిన ఆళ్వార్లు శ్రీకృష్ణావతారప్రస్తావం వచ్చినందువల్ల, ఆ అవతారంలో రేపల్లెలోని గోపికలు అతని తిరునామాలను తమ ప్రేమాతిశయంవల్ల కల్గిన ఆర్తి స్ఫురించేటట్లుగా పల్కినట్లే, తమ మనస్సుకంటే ముందుగా తామే ముందుగా ఆక్రందిస్తున్నారు.

అళైప్పన్ తిరుమాలై అఞ్జవర్కళ్ శొన్న
పిళైప్పిల్ పెరుమ్బెయరే పేశి- ఇళైప్పరియ
వాయవనే యాతవనే యెన్ఱవనై యార్ ముకప్పుమ్
మాయవనే యెన్ఱు మతిత్తు

భావించడానికి అరుదైన గోపాలుడై పుట్టినవాడా! యాదవవంశంలో (వసుదేవునకు సుతుడై) అవతరించినవాడా!, అని, పల్కి, గుణచేష్టితాలతో ఆశ్చర్యభూతుడా! అని, అనుసంధిస్తూ, ఆ రేపల్లెలో ఉన్నవారు పలికి పిల్చిన అనుసంధించినవారిని అభినివిష్ట లనుగా చేసి, ఆహ్వానించే గొప్ప తిరునామాలనే పల్కి అందరి సమక్షంలో శ్రియఃపతి అయిన అతనిని పిలుస్తున్నాను.

"నెఞ్చే యుఴై" అని నియమించిన మనస్సుకంటే ముందుగానే నేను పిలుస్తున్నాను - అని భావం. రేపల్లెలో గోపికలపట్ల కరుణను చూపించినట్లే, మన విషయంలోకూడా దయ చూపిస్తాడని పిలుస్తున్నాను- అని భావం.

51. అవ :- గడచిన పాశురంలో **"పిఴైప్పిల్ పెరుమ్ పెయర్"** అన్నట్లు దోషం లేని గొప్ప తిరునామాన్ని అనుసంధించాలని ముందుకు వచ్చినందున కలతతో బాధపడ్డారు. మనసా! నీవు నావలె కలతచెంది, బాధపడకుండా, అతని అందం మొదలైనవానిని ప్రత్యేకంగా ధరించి నిలచి, అనుభవించాలని చూడు- అని అంటున్నారు.

మతిక్కణ్డాయ్ నెఞ్చే ! మణివణ్ణన్ పాతమ్
మతిక్కణ్డాయ్ మన్ఱవన్ పేర్తన్నై- మతిక్కణ్డాయ్
పేరాఴి నిన్ఱ పెయర్న్ద కడల్ కడైన్ద
నీరాఴివణ్ణన్ నిఱమ్

మనసా! నీలమణివర్ణుడైన భగవానుని శ్రీపాదాలను మనస్సులో దర్శించు, మఱియు ఆ స్వామి తిరునామాలను మనస్సులో అనుసంధించు గొప్ప పాల సముద్రంలోనుండి నిద్ర లేచి (దేవతలు కోరిన అమృతాన్ని ఇవ్వడం కోసం) ఆ సముద్రాన్ని చలికిన సముద్రవర్ణుడైన ఆ స్వామియొక్క తిరుమేని వర్ణాన్ని, మనసులో ధ్యానించు.

నిండుగా నీటిని కల సముద్రంయొక్క వర్ణంవంటి వర్ణాన్ని కల దివ్యమంగళ రూపాన్ని కలవాని వర్ణాన్ని దేవతలవలె ప్రయోజనాంతరాలలో ఆసక్తుడవు కాకుండా స్వయం ప్రయోజనంగా అనుభవించు. ఈవిధంగా మెల్లిమెల్లిగా అనుభవించాలే తప్ప ఉజ్జీవించే దారి వేఱే లేదు.

52. అవ :- తమకంటే ముందంజ వేసి నిలిచే తమ మనస్సుకుకూడా ఉపదేశించ గల జ్ఞానగౌరవాన్ని కల్గిన తమను సైతం కాళ్ళు గడగడలాడేటట్లు, మనస్సు

నీరయేటట్లు, కళ్ళు సుడులు తిరిగేటట్లు చేసిన శ్రీమన్నారాయణుని రూపసౌందర్యాన్ని, లక్ష్మీదేవితో పాటు కలసి ఉండే ఆ చేరికవల్ల కల్గిన ఆ గొప్ప కరుణను అనుసంధించి, దీనిని పరిచ్ఛేదించి తెలియడానికి ఎవరికీ వీలు కాదుసుమా! - అని అంటున్నారు.

నిఱఙ్గరియన్ శెయ్య నెడుమలరాళ్ మార్వన్
అఱమ్బెరియ నారతఱివార్- మఱమ్బురిన్ద
వాళరక్కన్ పోల్వానై వానవర్కోన్ తానత్తు
నీళిరుక్కైక్కుయ్త్తాన్ నెఱి

నీరు నిండిన మేఘంవలె నల్లని వర్ణాన్ని కలవాడు ఎఱ్ఱని వర్ణాన్ని కల్గినదై, పెద్ద తామరపూవును నివాసస్థానంగా కల్గిన లక్ష్మీదేవిని వక్షఃస్థలంలో కలవాడైన స్వామి కృపలో గొప్పవాడు పగను మనస్సులో కల్గిన చేతిలో ఖడ్గాన్ని కల రావణునివంటి మహాబలిని, (రావణునివలెనే శిరచ్ఛేదం చేయవలసి ఉన్నా, ఆ విధంగానే చేయకుండా), దేవేంద్రుని లోకం అయిన స్వర్గంలో చాలా కాలం ఉజ్జీవించడానికి తగినట్లు పాతాళ లోకంలో, ప్రవర్తించిన ఆ స్వామియొక్క, వాచామగోచరం అయిన ఆ కృపాప్రకారాన్ని, ఆర్ అఱివార్ = ఎవరు ఇంతటిది అని పరిచ్ఛేదించి తెలిసికొనగలరు?

"వానవర్కోన్ తానత్తు నీళిరుక్కైక్కు..... ఆర్ అఱివార్" - బలి ఆశపడ్డ ఇంద్రపదవిని రాబోయే మన్వంతరం పూర్తిగా ఇతడే పొందేటట్లుగా ఇపుడు పాతాళలోకంలో గొప్ప భోగాన్ని అనుగ్రహించాడు. ఇటువంటి వాని కరుణను ఇంతటిది అని పరిచ్ఛేదించి తెలియడం ఎవరికి సాధ్యం?- అని పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్య. దేవాధిదేవుడైన ఇంద్రుని స్వర్గంవలె చాలా గొప్పదై ఉండే పాతాళలోకంలో, ఆ ఇంద్రునివలె రాజ్యాన్ని కోల్పోయి దుఃఖించనక్కరలేకుండా ఉండేటట్లుగా చిరకాలం ఉండేటట్లు చేసిన సర్వేశ్వరుని ఆ కృపాప్రకారాన్ని ఎవరు తెలియగలరు? - అని అప్పిళ్ళైనిర్వాహం. **"వానవర్కోన్ తానత్తు"** అనే ప్రయోగం ఇంద్రలోకాన్ని తెలిపినా ఇక్కడ అది దానివలె గొప్పదైన పాతాళరాజ్యాన్ని లక్షిస్తుంది. **"నెఱి"** అన్నది పెరియవాచ్చాన్ పిళ్ళైవ్యాఖ్యలో పాతాళాన్ని, అప్పిళ్ళైవ్యాఖ్యలో కృపామార్గాన్ని తెలుపుతుంది. ఈ రీతిలో ఈ రెండు నిర్వాహాలలోను భగవానుని అంతులేని కృపావైభవం ప్రతిపాదింపబడింది.

53. అవ :- ఈ విధంగా అసురులపట్ల దాక్షిణ్యాన్ని చూపేవాడు మనం అందఱం కన్నులతో చూడగలిగేటట్లుగా ఇక్కడకు వచ్చి నిత్యవాసం చేసే తిరుమలైయే మనం ఆదరించే దివ్యదేశం- అని అంటున్నారు.

నెఱియార్ కుழల్కన్ఱై మున్నిన్ఱ పిన్ తాழ్న్దు
అఱియాతిళమ్ గిరి యెన్ఱెణ్ణి- పిరియాతు
పూఙ్గొడిక్కళ్ వైకుమ్ పొరు పునల్ కున్ఱెన్నుమ్
వేఙ్గడమే యుమ్ విరుమ్బుమ్ వెఱ్ఱు

వీరు తిరుమలై దారినే ఆశ్రయించుకొని ఉన్నవారు అని (అచేతనాలైన పూల తీగలు) తెలియక, వారి కేశపాశాన్ని ముందునుండి ముడివేసి, వెనుకకు వేలాడదీసికొని (ఉండడంవల్ల), ఇది ఒక చిన్న పర్వతం అని భావిస్తూ, పూలతీగలు, అక్కడినుండి విడిచిపోకుండా, నిత్యవాసం చేసేదై, అలలు లేచే కొండవాగులను కల, తిరుమలై అని ప్రసిద్ధమైన, శ్రీవేంకటాచలమే, భగవత్ప్రావణ్యాన్ని కల మేము ఆశపడడానికి తగిన, కొండ.

54. అవ :- ఈ విధంగా, ఆழ్వార్లు అతనిని (భగవానుని) ఆశపడడంతో మాత్రమే కాకుండా, అతడు ఆదరంతో నివసించే తిరుమలైనుకూడా ఆదరించడం ప్రారంభించగానే, సర్వేశ్వరుడు, పాలసముద్రంలోను, రెండు తిరుమలైలలోను (వేంకటాచలంలో, తిరుమాలిరుమ్ శోలైలో) చేసే ఆదరాన్ని వీరి మనస్సులోనే కల్గి ఉన్నవాడై, అత్యంతం అభినివేశాన్ని కలవాడు కావడాన్ని గమనించి, 'స్వామీ! బాలాలయాలవంటి వీటిని (క్షీరాబ్ధిని, రెండు తిరుమలలను) విడువకూడదు సుమా!" అని ఈ పాశురంలో అంటున్నారు.

వెఱ్ఱెన్ఱిరుళ్ఞాలై వేఙ్గడ మెన్ఱివ్విరణ్డుమ్
నిఱ్ఱెన్ఱు నీ మతిక్కుమ్ నీర్మైపోల్- నిఱ్ఱె
న్ఱళఙ్గోయిల్ ఉళ్ళమ్ వైత్తుళ్ళినేన్ వెళ్ళ
త్తిళఙ్గోయిల్ కైవిడే లెన్ఱు

తిరుమలై అనబడే, తిరుమాలిరుమ్ శోలై, శ్రీవేంకటాచలం, అనే ఈ రెండు దివ్యదేశాలలో, నేను ఆదరంతో వేంచేసి ఉండే చోటు- అని, నీవు మనస్సులో ఆదరాన్ని కల్గి ఉన్నట్లే, (నా) హృదయం అనే కోవెలను, నేను సంతోషంతో నివసించే చోటు- అని, నీ మనస్సులో భావించడాన్ని తెలిసికొని క్షీరాబ్ధి అనే బాలాలయాన్ని చేయి విడువకు అని, ప్రార్థించాను.

ఇక్కడ చెప్పబడ్డ పాలకడలి మిగిలిన దివ్యదేశాలను అన్నిటినీ లక్షిస్తుంది. "స్వామీ! క్షీరాబ్ధి అనే స్థానం నీకు నా మనస్సు అనే గొప్ప కోవెల లభించడానికి ముందు

నీకోవెలగా ఉండేది అనే కృతజ్ఞతచేత, నేను అభిమానించినందువల్ల నీవు విడువరాదుసుమా! అని ప్రార్థించాను. ఈ దేశవాసంవల్లనేకదా నేను ఇతనిని పొందగలిగాను- అని క్షీరాబ్ధి నీకు చేసిన ఉపకారాన్ని అనుసంధించి అయినా నీవు దానిని విడువవద్దు. ఇదేకదా నన్ను సర్వేశ్వరుడు పొందడానికి తగిన చోటు అయింది- అనే అనుసంధానంతో నేను క్షీరాబ్ధిని అభిమానించినందువల్లకూడా నీవు దానిని విడువవద్దు- అని భావం.

55. అవ :- "ఈ విధంగా నీవు నా విషయంలో ఆదరాన్ని కల్గి ఉండి, అనాదికాలంగా ప్రయత్నించి, నిన్ను భావించడమన్నదే అరుదుగా ఉండే ఈ సంసారంలో, నిన్నే భావించేటట్లుగా చేశావే! ఇట్టి జ్ఞానాన్ని పొందించిన నీవే తత్ఫలం అయిన నీ అనుభవాన్ని కూడా ప్రసాదించాలి స్వామీ!" అని అంటున్నారు.

ఎన్ఱు మఱన్దటియేన్ ఏழ్ పిఱప్పు మెప్పొழుదుమ్
నిన్ఱు నినైప్పొழియా నీర్మైయాల్ -వెన్ఱి
అడలాழి కొణ్ఢ అటివనే ఇన్ఱు
క్కడలాழి నీ యరుళి క్కాణ్

జయాన్నే పొందేదై, శత్రువులతో పోరాడే స్వభావాన్ని కల్గిన, చక్రాన్ని, చేతిలో ధరించిన, సర్వజ్ఞుడనైన స్వామీ!, ఈ విధంగా ఉండే నీవు, అన్ని జన్మలలోను, అన్ని స్థితులలోను, స్థిరంగా ఉండి, నన్ను గూర్చిన స్మరణ తప్పకుండా ఉన్నందున, నిన్ను ఏనాడూ మఱచినవాడను కాను, ఆనందమహాసముద్రాన్ని, నాకు అనుగ్రహించాలి.

"కడల్, ఆழి" - అనే పదాలు రెండూ ఒకే అర్థాన్ని ఇచ్చేవి. ఈరెండూ వెంట వెంటనే ప్రయోగింపబడినందువల్ల "చాలా గొప్ప" అనే అర్థం సూచింపబడింది. **"ఏష హ్యేవానందయాతి"** అని అంటూ వేదం తెలిపినందువల్ల, పరమపదానికి వెళ్ళి, పరిపూర్ణంగా నిన్ను అనుభవించడంద్వారా కలిగే చాలా గొప్ప ఆనందాన్ని నీవే నాకు అనుగ్రహించాలి- అని భావం.

56. అవ:- ముందు పాశురంలో చెప్పినట్లుగా ఫలం ఆ భగవానునివల్లనే కల్గుతుందని నిశ్చయించుకొని ఉండే మీరు, మీ శేషత్వానుగుణంగా సహించి ఉండవలసిఉండగా, **"అరుళి క్కాణ్"** అని స్వామి ఒడిని పట్టి నిర్బంధించవచ్చునా ?" అనే ప్రశ్న లేవగా, "అధికమైన ఆశవల్ల నా స్వరూపాన్ని గమనించలేని నాకు, పురుషకారభూతురాలైన అయిన పిరాట్టికూడా అక్కడే స్వామి చెంతనే ఉన్నపుడు సహించి ఉండడం సాధ్యమా!"

అని ఈ పాశురంలో అంటున్నారు.

కాణ క్కழికాతల్ కైమిక్కు క్కాట్టినాల్
నాణప్పడు మెన్తోల్ నాణుమే- పేణి
క్కరుమాలై ప్పోన్ మేని కాట్చిమున్ కాట్టుమ్
తిరుమాలై నఙ్గళ్ తిరు

భగవానుని సేవించాలి అనే తీవ్రమైన కోటికను, ఇంకా ఇంకా పొందినట్లయితే సహించి ఉండాలి అని అంటే, సహించడం సాధ్యమా, నల్లని వర్ణాన్ని కల ఆ శ్రియఃపతి, అతని అందమైన తిరుమేనిని దర్శింపజేయడానికి ముందే, మనకు పురుషకార భూత అయిన లక్ష్మి, దర్శింపజేస్తుంది.

తన బిడ్డలు అయిన మనపట్ల గల వాత్సల్యంచేత మనలను ఆదరించి వచ్చి, నేరుగా దర్శింపజేస్తుంది. **"న కశ్చి న్నాపరాద్ధ్యతి"** అని అంటూ తానే ముందుకువచ్చి అతనితో మనలను చేర్పించే పురుషకారభూత అయిన లక్ష్మి కూడా అక్కడ ఉన్నపుడు "అతనిని పొందాలని త్వరపడడం మనస్వరూపానికి విరుద్ధం" అని లజ్జించి, అణగి ఉండడం సాధ్యం కాదని భావం.

57. అవ :- ఈ రీతిలో పురుషకారస్వరూపిణి అయిన లక్ష్మితో కూడిఉండే పరమ పురుషుడే అందటికి ఆశ్రయణీయుడు- అని అంటున్నారు.

తిరుమఙ్గై నిన్తరుళుమ్ తెయ్వమ్ నా వాழ్త్తుమ్
కరుమమ్ కడైప్పిడిమిన్ కణ్డీర్ -ఉరిమైయాల్
ఏత్తినోమ్ పాతమ్ ఇరున్దడక్కై యెన్నైపేర్
నాన్ఱిశైయుమ్ కేట్టీరే నామ్

లక్ష్మీదేవి, నిత్యవాసం చేసే స్వామియే జిహ్వాతో కీర్తించడం అనే కార్యాన్ని స్థిరంగా ఆశ్రయించండి, మేమయితే, చాలా దీర్ఘమైన బాహువులను కలవాడైన భగవానునియొక్క, శ్రీచరణాలను తిరునామాలతో స్వరూపప్రాప్తితో (సహజసంబంధంతో) స్తుతించేవారమై ఉన్నాము, (ఈ విషయాన్ని) నాల్గు దిక్కులలో ఉండే వారుకూడా విన్నారా!

(సభలో సాధారణంగా చెప్పిన మాట అని అనుకోకుండా మీకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా చెప్పిన మాట అని గ్రహించి అనుష్ఠించండి- అని గడచిన భాగంతో

అన్వయించి అర్థం చెప్పవచ్చు.)

58. అవ :- మనకు ఈ మంచి అంతా కల్గినది సర్వేశ్వరుని కటాక్షంవల్లనే- అని ఇందులో అంటున్నారు.

నాన్ పెఱ్ఱ నన్మైయుమ్ నామఞ్జై నన్నెఞ్ఞత్తు
ఓమ్బి యిరున్దెమ్మై యోతువిత్తు- వేమ్బిన్
పొరుళ్నీర్మై యాయినుమ్ పొన్నాழి పాడెన్ను
అరుళ్ నీర్ మై తన్దవరుళ్

(భగవానుని కీర్తించడం అన్నది) వేప అనే వస్తువుయొక్క స్వభావంవలె చాలా చేదుగా తోచినా, అందమైన శ్రీసుదర్శనాన్ని కలవానిని, పాడు, కీర్తించు అని, సరస్వతీదేవి, మన మంచిమనస్సుతో ఆదరించి ఉండి, మనకు భగవద్విషయాన్ని చెప్పగా మనం పొందిన, కవిత్వం చెప్పడమనే మంచిని, కృపనే సహజంగాకల సర్వేశ్వరుడు అనుగ్రహం వల్ల కల్గింది.

రాజపుత్రులు మహారాజు గొప్పతనాన్ని తెలిసినవారైనా, దానిని మాటలతో వర్ణించడం వారికి తెలియనపుడు, ఇష్టం లేనపుడు, రసహీనంగా ఉండే వాటినికూడా తమ వాగ్బలంతో రసవంతంగా చేసి చూపగల్గినది, తమ స్వరూపానికి తగినట్లుగా సౌశీల్యంతో ప్రవర్తించేది, ఆ రాజపుత్రులకు మహారాజుయొక్క గొప్పతనాన్ని వర్ణించి చెప్పే తీరును గూర్చి నేర్పించే ముదుసలి దాసివలె, సరస్వతికూడా ఈ ఆழ్వార్లకు భగవద్విషయాన్ని పాడడం చేదుగా తోచే స్థితిని పోగొట్టి, ఆ విషయాన్ని వర్ణించడమే జీవనవృత్తిగా ఉండేటట్లు చేసింది-అని పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్య. ఈ రీతిలో సరస్వతీదేవి నేర్పించగా, మనం అరుదైన ఫలంగా పొందిన భగవద్విషయస్తుతికి కారణం అయిన ఈ హితంకూడా, అనుగ్రహించడాన్నే స్వభావంగా కల సర్వేశ్వరుడు నిర్హేతుకంగా నా పట్ల ప్రవహించిన కృపాప్రవాహంవల్ల కల్గింది- అనే ఈ అప్పిళ్ళై వివరణం. **"వేమ్బిన్... పాడు ఎన్ను ఓదు విత్తు"** అనే అన్వయాన్ని అనుసరిస్తున్నది. **"వేమ్బిన్ .....పాడెన్ను అరుళ్ నీర్‌మైక్కు తన్ద అరుళ్"** అని పాశురంలో ఉండే క్రమాన్నే అనుసరిస్తూ పెరియవాచ్చాన్‌పిళ్ళై వివరించారు. "నా విషయంలోని ఈ స్తుతి వేపవలె నీకు చేదుగా తోచినా, దీన్నే పాడు" అని పల్కి, కరుణిస్తే తప్ప నిలువలేని ఆ సర్వేశ్వరుని కృపవల్ల సరస్వతీ దేవి నా మనస్సులో నిలచి, నాకు నేర్పించింది. అందువల్లనే నేను ఈ హితాన్ని పొందాను" అని పెరియవాచ్చాన్‌పిళ్ళై వ్యాఖ్యలోని భావం. సరస్వతీదేవి

సహాయపడడానికి కూడా భగవత్కృపే కారణమని భావం.

59. అవ:- సర్వేశ్వరుడు నిర్హేతుకంగా కటాక్షించినందువల్ల, నేను అతని శ్రీపాదాలనే ప్రాప్యప్రాపకాలుగా ఆశ్రయించాను- అని ఇందులో అంటున్నారు.

అరుళ్ పురిన్ద శిన్తై అడియార్మేల్ వైత్తు
పొరుళ్ తెరిన్దుకాణ్ కు*ర్ఱ*వప్పోతు- ఇరుళ్ తిరిన్దు
నోక్కినేన్ నోక్కి నినైవే నతాణ్కమలమ్
ఒక్కినే నెన్నైయు మజ్గోర్న్దు

దయను చూపడంలో స్థైర్యాన్ని కల మనస్సును దాసులమైన మాపై నిలిపి, ఒక వస్తువు కాని మమ్ములను ఒక వస్తువుగా భావించి కటాక్షించే కాలంలో అజ్ఞాన తమస్సు తొలగి జీవ-పరస్వరూపాలను తెలిసికొన్నాను ఆ విధంగా పరిశీలించి తెలిసికొని అందమైన తామరపూలు అనే రీతిలో ఉండే ఆ శ్రీచరణాలను (ప్రాప్యంగా) అనుసంధించాను (ఈ శ్రీపాదాలు తప్ప మనకు వేఱే గతి లేదు - అని) తెలిసికొని, ఆత్మను కూడా ఆ శ్రీపాదాలలో సమర్పించాను.

తన ప్రాప్తికి తానే సాధనం అయిన ఆ స్వామి శ్రీచరణాలలో నా ఆత్మను సమర్పించాను. ఉపేయం అయిన నీ చరణాలనే ఉపాయమని అధ్యవసించానని భావం. **"త్వమేవోపాయ భూతో మే భవేతి ప్రార్థనామతిః శరణాగతిః"** అనే పాంచరాత్ర ప్రమాణానుసారం ఇదే కదా శరణాగతి. ఇందువల్ల, కరుణచేత ప్రేరేపింపబడ్డ మనస్సును కల భగవానుడు ఏ ఉపాయానుష్ఠానాన్ని ఎదురు చూడకుండా ఈ ఆళ్వార్లను అనుగ్రహించిన రీతిని, ఆ కటాక్షంవల్ల స్వరూపం, ప్రాప్యం, ప్రాపకం- మొదలైనవానిని వీరు తెలిసిన రీతిని, అతనిని పొందాలనే ఆర్తి "అతడే ప్రాప్యం'' అనే అధ్యవసాయం కల్గిన రీతిని తెలిపినట్లయింది.

60. అవ :- అతినీచుణ్ణి అయిన నా నైచ్యాన్ని, చాలా గొప్పవాడైన తన పరత్వాన్ని చూడకుండా, సర్వేశ్వరుడు నన్ను రక్షించి, నానుండి కైంకర్యాన్ని స్వీకరించాడు- అని అంటూ భగవానుని సౌలభ్యాన్ని గత పాశురంలో ఆళ్వార్లు అనుసంధించారు. అందువల్లనే "నిరంకుశస్వాతంత్ర్యాన్ని కల్గినవాడై ఉండడం అనే పరత్వం అతనికి స్థిరమైన రూపం కాదు. భక్తపారతంత్ర్యమే స్థిరమైన రూపం'' అని తెలిసినవారే ఈ లోకాన్ని అన్ని కాలాలలోను రక్షించగలరు''- అని ఈ పాశురంలో అంటున్నారు.

ఓరురువ నల్లై ఒళియురువమ్ నిన్నురువమ్
ఈరురువ నెన్బరిరునలత్తోర్- ఓరురువమ్
ఆతియామ్ వణ్ణమ్ అఖిన్దారవర్కణ్డీర్
నీతియాల్ మణ్ కాప్పార్ నిన్ఱు

(స్వామీ!) సాటి లేకుండా ఉండడమే (పరత్వమే) రూపంగా ఉన్నవాడవు కావు నీవు, భక్తులకు పరతంత్రమై ఉండే స్వరూపమే నీరూపం, (ఆ విధంగా ఆశ్రితపార తంత్ర్యమే రూపంగా కల్గిన నిన్ను), ఈ విశాలమైన భూమండలంలో ఉన్నవారు, (పరత్వం అనే) గొప్ప రూపాన్ని కలవానినిగా చెబుతున్నారు, (ఆశ్రితపారతంత్ర్యం) అనే సాటి లేని రూపమే అందఱికీ ఉజ్జీవనహేతువై ఉంటుంది - అనే దాన్ని, తెలిసికొనే వారే, న్యాయానుసారం, నిలకడగా నిలిచి, లోకాన్ని రక్షించగల్గినవారు.

గడచిన పాశురంలో చెప్పిన రీతిలో తాము భగవత్ప్రవణులై ఉండడం అర్చావతారపర్యంతమైన స్వామి చేసిన అవతారాల కృషిఫలమే కనుక, ఆ అవతారాల గొప్పతనాన్ని ఈపాశురంలో తెలుపుతున్నారు- అనే ఇంకొక అవతారికను అప్పిళ్ళై- అనే ఆచార్యులు ఈ పాశురానికి తెలిపారు.

61. అవ:- పూర్వపాశురంలో కీర్తింపబడ్డ అవతార రూపాలలో ఒక దాని గొప్పతనాన్ని తెలుపుతున్నారు- అని గాని, గడచిన పాశురంలో చెప్పబడ్డ ఆశ్రితపారతంత్ర్యాన్ని భగవానుడు ఆచరించి చూపిన రీతిని తెలుపుతున్నారు- అని కాని గడచిన పాశురానికి తెలుపబడ్డ అర్థాలకు తగినట్లుగా రెండు విధాలైన అవతారికలను ఈ పాశురానికి కూడా పూర్వాచార్యులు తెలిపారు.

నిన్ఱతోర్ పాతమ్ నిలమ్ఱుతైప్ప నీణ్డతోళ్
శెన్ఱళన్దతెన్బర్ తిశైయెల్లామ్- అన్ఱు
కరుమాణియాయిరన్ద కళ్వనే ఉన్నై
ప్పిరమాణిత్తార్పెత్త పేఱు

పూర్వ ఒకానొక సమయంలో, నల్లని వర్ణాన్ని కల బ్రహ్మచారియై వెళ్ళి (మహాబలి దగ్గర మూడడుగుల నేలను) యాచించిన, వంచకుడవైన ఓ స్వామీ!, (భూమిని కొలిచేదిగా) నిలచిన (నీ) ఒక అద్వితీయమైన శ్రీచరణం, భూమండలాన్ని ఆవరించగా, (దానికి పిమ్మట), ఉన్నతంగా వర్ధిల్లిన (నీ) దీర్ఘమైన భుజాలు, దిక్కులు అన్నిటిలోను వ్యాపించి, (పై లోకాన్ని) కొలిచింది అని (జ్ఞానులు) అంటున్నారు, (ఈవిధంగా నీవు కార్యాన్ని చేయడం) నిన్ను నమ్మినవారు అందఱు పొందిన గొప్ప ఫలం)

నీ స్వరూపాన్ని కుంచింపచేసికొని, యాచకుడవై, మహాబలి అధీనంలో ఉండే భూమిని ఇంద్రునకు తిరిగి ఇచ్చిన ఈ లీల ఇంద్రుడొక్కడు మాత్రం పొందిన ఫలం కాదు. "భక్తుల కోసం తన స్వరూపాన్ని కుంచింపచేసికొని యాచించడం, వంచించడం, దూతగా వెళ్ళడం, సారథ్యాన్ని చేయడం- ఇంకా ఇటువంటి పలు కృత్యాలను చేసి వారిని రక్షిస్తాడు'' అనే నీపట్ల నమ్మికను కలవారంతా గుండెలపై చేయిపెట్టుకొని నిద్రపోయే రీతిలో పొందిన ఫలం కదా ఇది. వారికి అందరికీ చలువపందిరి వంటిది కదా ఈ లీల- అని అంటున్నారు.

62. అవ :- గడచిన రెండు పాశురాలలో సర్వేశ్వరుని ఆశ్రితపారతంత్ర్యాన్ని సదృష్టాంతంగా చూపి వివరించారు. ఈవిధంగా దాసులకు వశమై ఉన్నవాడు, నప్పిన్నైను వివాహం చేసికోవడంలో ఉండే అవరోధాలను దాటి, ఆమెను తన దానినిగా చేసికొన్నట్లే, మన అంతరాయాలను పోగొట్టి అనుగ్రహిస్తాడు- అని ఈ పాశురంలో అంటున్నారు.

పేయొన్ట మున్నటియేన్ పెన్ఱటియేన్ పేయైమైయాల్
మాయెన్ట శొల్లి వణఙ్గినేన్- ఏటిన్
పెరుత్తెరుత్తమ్కోడాశియ పెణ్ణైయిన్ పిన్పోయ్
ఎరుత్తిఱుత్త నల్లాయరేఱు

నప్పిన్నైపిరాట్టి విషయంలో ఉండే ఆశకు వశుడై ఏడు ఎద్దుల బలిసిన మూపురాలు, కొమ్ములు భగ్నమయే రీతిలో ఆ ఎద్దుల కంఠాలను భగ్నం చేసిన గొప్ప గోపాలకులకు నాయకుడైన శ్రీకృష్ణుడు మన పాపాలను అన్నిటికీ, ప్రత్యర్థిగా ఉండేవాడు, అని పల్కి, (తలచి), అతనిని ఆశ్రయించాను దీనికి ముందు ఇటువంటి సాటి లేని పురుషార్థం ఉందని తెలియనివాడనై ఉన్నానే!, నా అజ్ఞానంవల్ల, ఇంతవరకు దానిని పొందకుండా కోల్పోయాను అయ్యో!

"సమానానా మున్తమశ్లోకః" అన్నట్లు, **"వారణ మాయిరమ్ శూழ్'** అన్నట్లు వయస్సు, అందం- మొదలైన వానిలో తనతో సాటివచ్చే గోపాలుర కందరికీ నాయకుడై ఉండే గొప్పతనాన్ని కల శ్రీకృష్ణుడే కదా ఈ అరుదైన కృత్యాన్ని నప్పిన్నై కోసం చేశాడు. అతనినే కదా నేను అతనిని పొందడానికి అడ్డుగా ఉండేవానిని అన్నిటినీ తీర్చుకోవడం కోసం ఉపాయంగా ఆశ్రయించాను. ఇటువంటి ఫలాన్ని అనాదికాలంగా తెలియకుండా ఉండి చాలా కోల్పోయానే ! అయ్యో !- అని అంటున్నారు.

63. అవ:- ''తానే ఈశ్వరుడు'' అనే అభిమానాన్ని కల రుద్రుని దుఃఖాన్ని తీర్చినందువల్ల కూడా శ్రీమన్నారాయణుడే అందరికీ ఆశ్రయించదగినవాడు- అని

అంటున్నారు.

ఏఱేழుమ్ వెట్టడర్త్త వెన్నై ఎరియురువ
త్తేఱేఱే పట్టవిడు శాపమ్- పాఱేఱి
యుణ్డతలైవాయ్ నిఱైయ క్కొట్టజ్జై యొణ్కురుతి
కణ్డ పొరుళ్ శొల్లిల్ కణ్ణై

ఏడెద్దులను జయించి వాటిని నశింపజేసిన స్వామి అయిన శ్రీకృష్ణుడు, నిప్పులాంటి రూపాన్ని కలవాడు, ఎద్దును వాహనంగా కల వాడైన రుద్రుని పొందినదై, బ్రహ్మచే ఇవ్వబడ్డ శాపాన్ని (పోగొట్టడం కోసం), రాబందులుఎక్కి, తిన్న కపాలం నిండేటట్లుగా భిక్షను పెట్టేటపుడు వంచిన శ్రీహస్తంతో, (గీఱి తీసి ఇచ్చిన) అందమైన రక్తంవల్ల (ఆ కపాలం చేతినుండి విడివడి కిందపడడం) చూచిన వృత్తాంతాన్ని చెప్పడం ప్రారంభిస్తే గొప్ప మహాభారతకథే అవుతుంది.

దీనిని వివరిస్తే ఇంకో మహాభారతమే అవుతుంది. శిరచ్ఛేదాన్ని పొందినవారు, శిరచ్ఛేదం చేసి శాపాన్ని పొందినవారు పరతత్త్వం ఎంతమాత్రం కాబోరు. ఆ శాపాన్ని తీర్చినవాడే పరతత్త్వం అనే కథాసారాన్ని అందరూ గ్రహించాలని భావం.

64. అవ :- తనను ఈశ్వరునిగా అభిమానించే రుద్రునకు సహాయపడవలసిన నీవు, నిన్ను దర్శిస్తే తప్ప నిలువలేని నేను నీ తిరునామాలను అనుసంధించి, పరిపూర్ణంగా అనుభవించేటట్లుగా చేయాలి- అని అంటున్నారు. లేక, గత పాశురంలో **"కణ్ణై"** అని ఇతిహాసపురాణాల ప్రస్తావం చేయబడినందున, ఆ ఇతిహాసపురాణాల తాత్పర్యం ఆశ్రితపరతంత్రుడైన పరపురుషుని తిరునామాన్ని అనుసంధించడమే- అని అంటున్నారనికూడా చెప్పవచ్చు.

కణ్ణైయుమ్ పెరుమ్బొరుళుమ్ కణ్ణా! నిన్ పేరే
ఇతయ మిరున్దవైయే యేత్తిల్- కణ్ణైయుమ్
తిరుమొழியాయ్ నిన్ట తిరుమాలే ! ఉన్నై
ప్పరుమొழியాల్ కాణ ప్పణి

శ్రీకృష్ణా! ఇతిహాసపురాణాల గొప్ప అర్థాలు వాటి హృదయం (తాత్పర్యం) యథాతథంగా తెలిసికొని స్తుతిస్తే (అవి అన్నీ), నీ తిరునామాలే సుమా!, గొప్పదిగా చెప్పబడే, అందమైన వేదాల రూపంలో ఉండే శ్రియఃపతీ!, నిన్ను, గొప్ప వేదశబ్దాలతో దర్శించి, అనుభవించేటట్లు చేయాలి. (అనుగ్రహించాలి.)

"తద్విష్ణోః పరమం పదమ్, సదా పశ్యంతి సూరయః" అనే రీతిలో పరమపదంలో దర్శించి ఆనందించి, ఆ ఆనందానికి పరీవాహరూపంగా **"హావు హావు హావు"** అని, **"అహ మన్న మహ మన్న మహ మన్నమ్"** అని గొంతెత్తి గట్టిగా ఉచ్చరిస్తూ కాలక్షేపాన్ని చేసేటట్లుచేయాలి. ఈ ఫలాన్ని నీవు నీ నిర్హేతుకకృపతో పొందించాలి తప్ప, నా ప్రయత్నంతో నేను దీనిని పొందలేనని భావం.

65. అవ :- **"పరు మొళియాల్ కాణ ప్పణి"** అని పరమపదంలో పొందగోరే ప్రయోజనం తప్ప, ఇపుడు మీరు పొందగోరిన ప్రయోజనం ఏదీ లేదా మఱి? అని భగవానుని అభిప్రాయంగా తలచి, ఇపుడు పొందగోరిన ప్రయోజనాన్నిగూర్చి పల్కి, ఈ ప్రయోజనాన్ని పరమపదంలోకూడా నిరంతరం అనుభవించాలి- అనే అభినివేశాన్ని ఇందులో ఆళ్వార్లు తెలుపుతున్నారు. ఇది తిరుమలనంబి నిర్వాహం.

పణిన్దేన్ తిరుమేని పైఙ్గమలమ్ కైయాల్
అణిన్దేనున్ శేవడిమేలన్బాయ్ -తుణిన్దేన్
పురిన్దేత్తి యున్నై పుకలిడమ్ పార్త్తు ఆఙ్గే
ఇరున్దేత్తి వాళ్వుమిత్తు

(ఓ శ్రియఃపతీ!) నీ తిరుమేనిని సేవించాను నీ ఎఱ్ఱని శ్రీపాదాలలో అందమైన తామరపూవును భక్తిపూర్వకంగా చేతితో సమర్పించాను నిన్ను అభిలషించి స్తుతించి, పరమపదంలో ఉండే సన్నివేశాన్ని దృష్టిలో పెట్టుకొని, అక్కడే ఉండి మంగళాశాసనం చేసి, పొందే ఉజ్జీవనమే ఉజ్జీవనం- అని నిశ్చయించు కొన్నాను.

"తద్విప్రాసో విపన్యవో జాగృవాంసః సమింధతే" అని, **"శూళ్న్దిరున్ద ఏన్ఱుమవర్ పల్లాణ్డే"** అని చెప్పే రీతిలో నిత్యముక్తుల నడుమ ఉండి పల్లాండు పాడుతూ ఉజ్జీవించే రీతిని పొందాలని నిశ్చయించుకొన్నాను.

66. **అవ :- "ఏత్తి వాళ్వు మిదు పణిన్దేన్"** అని అంటూ గత పాశురంలో తమకు పరమపురుషునిపట్ల ఉండే అభినివేశాన్నిగూర్చి ఆళ్వార్లు తెలిపారు. ఇంత మాత్రం చాలదు. చెడ్డనే కల్గించే సాంసారిక విషయాల దోషాన్ని బాగా గ్రహించి, వాటిలో ఆసక్తి లేకుండా ఉంటేనే, మనకు ఆటంకాలు తొలగి, మనకు పరమపదప్రాప్తి కల్గుతుంది- అని ఇందులో అంటున్నారు. పరమపురుషునిపట్ల అభినివేశం (అభిలాష) ఘనంగా ఉన్నా, అన్యవిషయాలలో రుచి ఉన్నట్లయితే, అది భగవానుని విషయంలోని

అభిలాషను కూడా నశింపజేస్తుంది కదా! అంతటి ప్రమాదకరమైనది కదా ఐహిక భోగాభిలాష!

ఇతు కణ్డాయ్ నన్నెఞ్జే! యిప్పిఱవియావతు
ఇతు కణ్డా యెల్లామ్ నామున్ఱ్ఱతు- ఇతు కణ్డాయ్
నారణన్ పేరోతి నరకత్తరుకణ్ణైయా
కారణముమ్ వళ్ళైయేల్ కాణ్

మంచి మనసా!, ఈ సంసారం కాఠిన్యం ఇటువంటిదే సుమా!, (ఈ సంసారంలో) మనం అనుభవించిన దుఃఖాలన్నీ ఇటువంటివే సుమా! తిరునామాలను నోరార పల్కి సంసారం అనే నరకంయొక్క అమీపంలోకూడా మనం నిలువకూడదు అని గర్హించడానికి కారణంకూడా ఈ సంసారంలోని దోషమేసుమా! (ఈవిధంగా ఒక్కొక్కటి చెప్పవలసిన అవసరం లేకుండా) నీవే తెలిసికోగల్గితే (సంసారంలోని నైచ్యాన్ని నీవే) గమనించు.

విషయాలను పైపైన గమనించినపుడు తోచే మంచిలో పసలేదు. దోషమే వాటి సహజరూపం- అనే దానిని స్థిరంగా గమనించగల్గితే నేను చెప్పినది తగినదే- అని గమనిస్తారు. **"నన్నెఞ్జే!"** అని అంటూ మనస్సులోని విషయవైరాగ్యాన్ని కీర్తించిన అదే క్షణంలో **"వళ్ళైయేల్"** (సాధ్యం అయితే) అని సందేహించి చెప్పే రీతిలో కదా విషయాల ఆకర్షణలోని బలం ఉంటుంది- అని భావం. లేక, వైరాగ్యం ఉన్నా, వాసనారుచులు విడచిపెట్టనందువల్ల "విషయాల నైచ్యాన్ని అనుభవిస్తూ ఉండగానే వాటి వాసనారుచులు విడువకుండా ఉండడం పాపంవల్ల. ఆ పాపం, వాసనారుచులు పోయేటట్లు ఈ సంసారంలోని దోషాన్ని నిరంతరం అనుసంధించు" అని అంటున్నారని కూడా చెప్పవచ్చు.

67. అవ :- వీరు మనస్సును ఉద్దేశించి "సంసారదోషాన్ని సాధ్యమైతే గమనించు చూడు" అని అనగానే, భగవానుడు ఆ మాటను సహించలేక, నిర్హేతుకంగానే తనను దర్శింపజేయగా, మానససాక్షాత్కారాన్ని పొంది, దానిని ఈ పాశురంలో ఆళ్వార్లు సానందంగా వివరిస్తున్నారు.

కణ్డేన్ తిరుమేని యాన్ కనవిల్ అఙ్గవన్నై
క్కణ్డేన్ కనలుమ్ శుడరాళి- కణ్డేన్

ఉఱునోయ్ వినైయిరణ్డుమ్ ఓట్టువిత్తు పిన్నుమ్
మఱునోయ్ శెఱువాన్ వలి

దాసుణ్ణి అయిన నేను కలవంటి మానసానుభవంలో అందమైన దివ్యమంగళ విగ్రహాన్ని, సేవించగలిగాను, అపుడు, అతని శ్రీహస్తంలో అగ్నిని ఉమిసే జ్యోతిర్మయం అయిన శ్రీసుదర్శనాన్ని దర్శించాను, (ఆత్మలో) కలసి ఉండే వ్యాధులవంటి పుణ్యపాప రూపద్విధకర్మలను, పోగొట్టి, తరువాత, మాటిమాటికి తిరిగి మొలిచి వృద్ధిచెందే వాసనా, రుచులను పోగొట్టే భగవానుని బలాన్ని, (సామర్థ్యాన్ని) చూడగలిగాను.

వేరుతో పాటు నటికినా, తిరిగి చిగురించి పెరిగే చెట్టువలె, కర్మలను రెండిటిని తీర్చుకొన్నా తిరిగిపెరిగి దుఃఖాలను కల్గించే వ్యాధివంటి వాసనారుచులను పోగొట్టి నశింపజేయగలవాని బలాన్ని దర్శించాను. **"శెఱువాన్ వలి"** అని వాసనను పోగొట్టడానికి మనం ఆశ్రయించే బలమైన తిరుమేనిని దర్శించాను- అని అంటున్నారని కూడా చెప్పవచ్చు. ఇందువల్ల గడచిన పాశురంలో "వీలయితే దర్శించు"అని చెప్పడానికి మూలం అయిన వాసనారుచులు, శుభాస్పదం అయిన స్వామి దివ్యరూపాన్ని దర్శించగానే నశించాయని చెప్పినట్లయింది. ఈ అర్థాన్ని గీతలో **"తాని సర్వాణి సంయమ్య యుక్త ఆసీత మత్పరః"** (విషయాలలో రుచిని కల్గిఉండడం వల్ల జయించడానికి సాధ్యంకాని ఆ అన్ని ఇంద్రియాలను విషయాలనుండి లాగిపట్టి, శుభాస్పదం అయిన తిరుమేనితో కూడిన నాపట్ల అభినివేశాన్ని పొంది, చిత్తసమాధానాన్ని పొంది ఉండాలి.) అని శ్రీకృష్ణుడు వచించాడు కదా !

68. అవ :- భగవానుని పొంది, విషయవాసనారుచలను పోగొట్టుకోకుండా, ఉప్పు చారు (క్షారసారం) వంటి అమృతాన్ని అభిలషించిన దేవతలకోసం తన శరీరాన్ని శ్రమపెట్టుకొని, సముద్రాన్ని చిలికి, వారి కార్యాన్ని సఫలం చేసినవాడితడే -అని అంటున్నారు.

వలిమిక్క వాళియిన్ఱు వాళపుణర్ మాళ
వలిమిక్క వాళ్వరై మత్తాక-వలిమిక్క
వాణాకమ్ శున్ఱి మఱుక క్కడల్ కడైన్దాన్
కోణాకమ్ కొమ్ఱుశిత్త కో

మహాబలశాలియై, కత్తులవంటి కోరపళ్ళను కలవాడై, ఖడ్గమనే సాధనాన్ని కల్గిన, అసురులు, నశించడంకోసం, గొప్ప బలాన్ని కల్గినదై, కాంతిని కల్గినదైన మందరపర్వతాన్ని కవ్వంగా చేసికొని, అధికమైన శక్తిని, తేజస్సును కల వాసుకి అనే

సర్పాన్ని, కవ్వపు దారంగా చుట్టి, సముద్రం బురద అయేటట్లుగా చిలికినవాడు (ఎవరంటే), శక్తిని కల్గిన, కువలయాపీడం అనే మదపుటేనుగుయొక్క దంతాలను, (అవలీలగా) విఱిచిన, స్వామి.

అందఱికీ మూలాధారం అయిన సర్వేశ్వరునే నశింపజేయడం ద్వారా మనలను అందఱినీ నశింపజేయాలని వచ్చిన, బలాన్ని కల్గిన కువలయాపీడం అనే ఏనుగుయొక్క దంతాన్ని అవలీలగా విఱిచి, ఆ గజాన్ని వధించి, తనను మనకు అనుగ్రహించిన సర్వేశ్వరుడుకదా. **"కోళ్"** అంటే బలం. **'నాకమ్'** అనే పదం సంస్కృతపదం. ఏనుగు, సర్పం అనే అర్థాలను ఇస్తుంది. **"వాళ్ నాకమ్"** అన్నపుడు సర్పాన్ని, **"కోళ్ నాకమ్"** అనేటపుడు ఏనుగును తెలుపుతుంది. ఈ పాశురంలో తమ విరోధిని పోగొట్టి స్వామి తమను జయించాడని ఆళ్వార్లు తెలిపినట్లయింది.

69. అవ :- గత పాశురంలో పల్కిన రీతిలో, స్వర్గలో జీవించే దేవతలు ఇతనిని ఆశ్రయించి, అమృతమథనం మొదలైన కార్యాలతో తాము కోఱిన ఫలాన్ని పొందడం మాత్రమేకాదు, ఈ భూలోకంలోని రాజులు, ఇతనిని ఆశ్రయించే తాము పదవులను పొంది, ఎంతో వైభవంతో వెలుగుతున్నారు సుమా !- అని అంటున్నారు.

కోవాకి మానిలమ్ కాత్తు నఙ్గణ్ ముకప్పే
మావేకి చ్చెల్కిన్ఱ మన్నవరుమ్- పూమేవుమ్
శెఙ్గమల నావియాన్ శేవడిక్కే యేఴ్ పిఱప్పుమ్
తణ్కమల మేయ్న్దార్ తమర్

ప్రభువులకు ప్రభువులై, విస్తరించిన భూమండలాన్ని పాలించి, మన కంటిముందే గుఱ్ఱాలను ఎక్కి తిరిగే, ప్రభువులుసైతం, ఎట్టు తామరపూవు పొందికగా ఉండే, నాభిని కల స్వామియొక్క, అందమైన శ్రీచరణాలకే, పలు పలు జన్మలలో చల్లని తామరపూవును, సమర్పించినవారైన భక్తులు.

ఈ సర్వేశ్వరుని శ్రీచరణాలలో ఆ శ్రీచరణాల సౌకుమార్యానికి తగిన, చల్లని తామరపూవులను సమర్పించి, పలు జన్మలలో కొలిచిన భక్తులే ఇపుడు మనం చూచే చక్రవర్తులుగా, వైభవంతో వెలుగుతున్నారని భావం. **"ఎయ్న్దారుడైయ తమర్"** అనే అర్థాన్ని చెప్పి, ఈ రీతిలో పలు జన్మలలో సర్వేశ్వరుని శ్రీచరణాలలో సేవించినవారి దాసులే ఈనాడు చక్రవర్తులై విలసిల్లుతున్నారని కూడా చెప్పవచ్చు.

70. అవ :- ఈవిధంగా దేవతలవలె, ప్రభువువలె క్షుద్రఫలాలను పొందడంకోసంగా ఇతనిని ఆశ్రయించకుండా, ఇతనినే ప్రయోజనంగా భావించి, ఇతనిని ఆశ్రయించిన వారి మనస్సులు, అభిమానదివ్యస్థలాలు అన్నీ ఒక ఎత్తు అయితే, ఇది ఒక ఎత్తు అనేటట్లు, వాటికంటే ఎక్కువగా సర్వేశ్వరుడు అభిలషించి ఆనందిస్తున్నాడు- అని అంటున్నారు.

తమరుళ్ళుమ్ తఞ్జై తలైయరఙ్గమ్ తణ్కాల్
తమరుళ్ళుమ్ తణ్పొరుప్పు వేలై -తమరుళ్ళుమ్
మామల్లై కోవల్ మతిళ్ కుడన్దై యెన్బరే
ఏవల్ల వెన్దైక్కిడమ్

భక్తుల మనస్సు, తంజమామణిక్కోయిల్ అనే దివ్యదేశం (దివ్యదేశాలలో) గొప్పదైన శ్రీరంగం, తిరుత్తణ్కాల్ అనే దివ్యదేశం, భక్తులు (తమ సర్వస్వంగా) భావించే, చల్లని తిరుమలై, క్షీరాబ్ధి, భక్తులు చింతించే, తిరుక్కడల్ మల్లై అనే దివ్యదేశం (మహాబలిపురం), తిరుక్కోవలూర్, గొప్ప ప్రాకారాలను కల కుంభఘోణం (తిరు క్కుడన్దై) అనే ఈ దివ్యదేశాలన్నీ బాణప్రయోగంలో సిద్ధహస్తుడైన చక్రవర్తి కుమారుడు శ్రీరామునకు నివాసస్థానం అని అంటారు.

71. అవ :- గత పాశురంలో భక్తుల కోసం భగవానుడు వేంచేసి ఉండే దివ్యదేశాలు చెప్పబడ్డాయి. ఈ పాశురంలో ఇతనిని అభిలషించే దాసులలో (భక్తులలో) గొప్పవారైన నిత్యసూరులు, ఈ లోకంలో ఉండే భక్తులకోసం ఇతడు త్రివిక్రముడై లోకాన్ని కొలిచినపుడు ఇతని సౌకుమార్యాదులను అనుభవించి, భక్తితో "ఏమి కీడు మూడుతుందో! ఏమో!" అని అస్థానే భయశంకను పొంది పడిన పాట్లు తెలుపబడుతున్నాయి.

ఇడన్దై వలమ్బురి నిన్దార్ప్ప ఎరికా
స్టడఙ్గార్ ఒడుఙ్గవిత్త దాళ్- **విడఙ్గాలుమ్**
తీవాయరవణైమేల్ తోన్ట్రల్ తిశై యళప్పాన్
పూవారడి నిమిర్ త్తపోదు

విషాన్ని ఉమిసే, భయంకరం అయిన నోటిని కల్గిన, ఆదిశేషుడనే శయనంపై, (పరుండి ఉండే), సర్వేశ్వరుడు, అన్ని లోకాలను, కొలువడంకోసం పూవువలె సుకుమారం అయిన శ్రీచరణాన్ని, ఉన్నతంగా ఎత్తి కొలిచిన సమయంలో, వలమ్ పాంచజన్యం, ఎడమ చేతిలో, స్థిరంగాఉండి, మోగగా, శ్రీసుదర్శనం, నిప్పులను

వెలువరిస్తూ, చేష్టలుడిగినవారినిగా చేసింది.

72. అవ :- సర్వజ్ఞులైన నిత్యసూరులు సైతం ఈవిధంగా తలమునకలు వేసే భగవానుడనే ఈ విషయాన్ని అల్పజ్ఞులం అయిన మనకు దరి చేరడానికి సాధ్యమా? అని వెనుకంజవేసిన తమ మనస్సును ఉద్దేశించి, తిరుమలైలో వానరాలుసైతం ఆశ్రయించేటట్లుగా సులభుడై స్వామి ఉండేటపుడు నీవు వెనుకంజ వేయవద్దు. అతనినే ఆశ్రయించు- అని అంటున్నారు.

పోతఱిన్దు వానరఙ్గళ్ పూశ్శునై పుక్కు ఆఙ్గలర్న్ద
పోతరిన్దు కొణ్డేత్తుమ్బోతు ఉళ్ళమ్- పోతు
మణి వేఙ్గడవన్ మలరడిక్కే శెల్ల
అణి వేఙ్గడవన్ పేరాయ్న్దు

వానరాలు, ప్రాతఃకాలంలో కళ్ళు తెఱచి (నిద్రలేచి), పూలు పూచిన జలాశయా లలో ప్రవేశించి, (స్నానం చేసి), అపుడే వికసించిన, పూవులను, కోసికొని వచ్చి సమర్పించి, స్తుతి చేస్తున్నవి, ఓ మనసా!, (నీవుకూడా ఆ విధంగా చేయడానికి) బయలు దేరు, లోకానికి ఆభరణంవలె ఉన్న, తిరుమలైలో ఉండే భగవానుని, తిరునామాలను, అనుసంధిస్తూ, ఆ వేంకటాద్రి విభుని శ్రీచరణ కమలాలనే చేరేటట్లుగా, పూవులను, సమర్పించు (అలంకరించు).

"ఉళ్ళమ్ పోదు" అని మానసికకైంకర్యం, **"అణి వేఙ్గడవన్ పేర్ ఆయ్న్దు"** అని వాచికకైంకర్యం, **"వేఙ్గడవన్ మలరడిక్కే శెల్లప్పోదుమ్ అణి"** అని కాయిక కైంకర్యం- ఈవిధంగా త్రివిధకైంకర్యాలు ఇక్కడ సూచింపబడ్డాయి. **"మణి వేఙ్గడవన్"** అని అన్నపుడు నీలమణివలె దర్శించేవారి నేత్రాలకు చల్లగా, శ్రమహరంగా ఉండే దివ్యమంగళ రూపాన్ని కల వేంకటేశ్వరుడని భావం.

73. అవ :- జాతిచేత, ప్రవర్తనచేత, జ్ఞానంచేత ఎంతగా అధములైనవారు కూడా, వారు ఆశ్రయించదగినవాడైన భగవానుని శ్రీపాదాలలో తాము త్రికరణాత్మకంగా నిత్యకైంకర్యం చేయాలని నిశ్చయించుకొన్న రీతిని ఇందులో తెలుపుతున్నారు. గడచిన పాశురంలో ఆశపడ్డ కైంకర్యం నిత్యమై, కొనసాగాలని నిర్ణయించుకొంటున్నారు- **"ఒళ్ళివిల్ కాల మెల్లామ్ ఉడనాయ్ మున్ని వళువిలా వడిమై శెయ్యవేణ్డుమ్ నామ్, తెళ్ళికురలరువి త్తిరువేఙ్గడత్తు ఎళ్ళిల్ కోళ్ శోది ఎన్నై తన్నై తన్నైక్కే'** అనే నమ్మాళ్వార్ల సూక్తి వంటిదే ఇది.

ఆయ్న్దురైప్ప నాయిరమ్బేర్ అతి నడు వన్దివాయ్
వాయ్న్ద మలర్ తూవి వైకలుమ్- ఏయ్న్ద
పిఱైక్కోట్టు చెఞ్జగ్ణ్ కరి విడుత్త పెమ్మాన్
ఇఱైక్కాట్పడ త్తుణిన్ద యాన్

చంద్రరేఖవంటి దంతాన్ని, ఎఱ్ఱని కళ్ళను కల, గజేంద్రుని మొసలినోటినుండి విడిపించిన, సర్వేశ్వరుడైన, శ్రీమన్నారాయణునకు, కైంకర్యం చేయాలని, నిశ్చయించు కొన్న నేను, ప్రాతఃకాలం, పగలు, సాయంకాలం - మొదలైన అన్ని కాలాలలోను, చేతికి లభించిన పూలను, క్రమవివక్ష లేకుండా సమర్పించి, వేయి తిరునామాలను, మనస్సులో నిలపుకొని అనుసంధిస్తాను. (కువలయాపీడాన్ని వధించినట్లే, నా విరోధు లను నశింపజేసి నన్ను పరిగ్రహించాడని భావం.)

74. అవ :- ఈ విధంగా త్రికరణాలతోను సర్వదేశ-సర్వకాల -సర్వావస్థోచిత సకలవిధకైంకర్యాలను చేయడంవల్ల కలిగే ఆనందంతో "అతని గొప్పతనానికి తగినట్లుగా కవిత్వం చెప్పే రీతిలోని పుణ్యాన్ని కలవాడను నేనే" - అని అంటున్నారు. **"వీ*ఱ్ఱి*రున్దే*ఴ్*ులకుమ్"** (తిరువాయ్‌మొ*ఴ్*ి-4-3) అనే దశకం ఈ పాశురానికి వివరణం.

యానే తవమ్ శెయ్దేన్ ఏ*ఴ్*పిఱప్పు మెప్పో*ఴ్*తుమ్
యానే తవముడైయే నెమ్బెరుమాన్- యానే
ఇరున్దమి*ఴ్*ి నన్మాలై యిఱైయడిక్కే శొన్నేన్
పెరున్దమి*ఴ్*ి నల్లేన్ పెరిత

నా స్వామీ!, అన్ని జన్మలలోను, అన్ని స్థితులలోను, తపస్సును చేసినవాడను, నేనే, తపస్సుయొక్క ఫలాన్ని పొందినవాడనూ నేనే, గొప్ప ద్రావిడ భాషలోనిర్మించిన మంచి వాఙ్మాలను, (నీ) రెండు చరణాలలో, చెప్పి, సమర్పించాను, గొప్ప ద్రావిడ భాషాశాస్త్రాలలో పండితుడనై చాలా గొప్పతనాన్ని కలవాడై ఉన్నవాడను నేనే.

(గొప్ప తమిళపండితులైనా భగవానునిపట్ల అభినివేశం లేని కేవలతమిళ పండితుడు కాకుండా, భగవద్విషయంలో అత్యంతప్రావణ్యం కల్గి, ఆప్రావణ్యం వల్ల కాళ్ళు తడబడి, మనస్సు ద్రవించే గొప్పవాడను నేను. "అతనిని స్తుతించడానికి తగిన చోటయిన పరమపదంలో ఉండి **"ఏతత్ సామ గాయ న్నాస్తే"** అని అన్నట్లు గానం చేసి గానం చేసి, కైంకర్యం చేసే నిత్యసూరులవలె కాకుండా, అతనని స్తుతించని ఈ లోకంలోనే ఉండి అతనిని గానం చేయడంవల్ల ఆ నిత్యముక్తుల కంటే చాలా

గొప్పవాడనై ఉండే నేను- అని భావం. ఆ*ళ్*వార్లు ఈ రీతిలో తమ గొప్పతనాన్ని తామే చెప్పుకో వచ్చునా?- అని అంటే, అప్రాప్తవిషయాలలో తమ కుండే సంబంధాన్నిగూర్చి తమ గొప్పతనాన్ని చెప్పుకోవడం నిషిద్ధం కాని, ప్రాప్తవిషయం అయిన భగవద్విషయంలో తమకుండే సంబంధాన్ని పురస్కరించుకొని తమ గొప్పతనాన్ని చెప్పుకోవడం స్వరూపానురూపం కనుక దోషం కాదు. **"యావర్ నికర్ నల్ వానత్తే"** అని నమ్మా*ళ్*వార్లు, కూడాఅన్నారు కదా !

75. అవ :- **"పెరున్తమి*ఴ్* నల్లేన్ పెరిత"** అని అంటూ మిమ్ములను మీరే ప్రశంసించుకొంటున్నారే! ఈ గొప్పతనానికి తగినట్లుగా ఒక పాశురాన్ని చెప్పండి చూద్దాం" అని భగవానుని భావం, భావించి, లోకంలోని కవితలను అన్నిటినీ మించగల ఒక అద్భుతమైన పాశురాన్ని అనుగ్రహిస్తున్నారు. ఈ పాశురవైభవాన్ని గమనించి, నాలుకవిప్పెరుమాళ్ (చతుర్విధకవీశ్వరులు) అయిన తిరుమఙ్గై ఆ*ళ్*వార్లుకూడా **"వరై శెయ్ మాక్కళిఱు ఇళవెదిర్ వళర్ ముళై అళైమికు తేన్ తోయ్త్తు ప్పిరశవారి తన్ ఇళమ్ పిడిక్కు అరుళ్ శెయ్యుమ్"** (పెరియతిరుమొ*ఴ్*ి- 1-2-5)అనే బదరికాశ్రమ దశకంలోని పాశురంలో ఈ పాశురాన్ని వివరించారు.

పెరుకు మత వే*ఴ్*మ్ మాప్పిడిక్కు మున్నిట్టు
ఇరుకణిళ మూఙ్గిల్ వాఙ్గి- ఆరుకిరున్ద
తేన్ కలన్ద నీట్టుమ్ తిరువేఙ్గడమ్ కణ్డీర్
వాన్ కలన్ద వణ్ణన్ వరై

స్రవించే, మదజలాన్ని కల్గిన, ఏనుగు, (తన) గొప్ప ఆడ ఏనుగు ముందు నిలిచి, రెండు కణుపులను కల లేత వెదురుకొమ్మను విఱిచి, (ఆ వెదురుకొమ్మకు) దగ్గరలో ఉండే తేనెలో ముంచి, (ఆడ ఏనుగుకోసం) తొండాన్ని ముందుకు చాచి ఇచ్చే, తిరుమలైయే కదా మేఘాన్ని పోలిన వర్ణాన్ని కల్గిన స్వామి నివాసస్థానం అయిన పర్వతం.

(మగ ఏనుగు ఆడఏనుగుకు కోరినదానిని ఇచ్చి సంతోషింపజేసే చోటు అయిన వేంకటాద్రిలో నివసించేవాడు- అని అనడంలో ఏమి ఆంతర్యం? అని అంటే, **"కణ్ణావాన్ ఎన్నుమ్ మణ్ణోర్ విణ్ణోర్క్కు"** అనే రీతిలో ఉభయవిభూతులలో ఉండే వారిని ఇతడు తిరుమలలో నిలచి ఉండి రక్షించేటట్లే, ఈ తిరుమలలో ఉండే ఏనుగులు మొదలైన తిర్యక్కులు సైతం తమ రక్ష్యవర్గాన్ని రక్షించడం స్వభావం కల్గినవారని దీని ద్వారా

సూచింపబడింది.

76. అవ :- ఈ రీతిలో కవిత్వాన్ని చెప్పి వాచికకైంకర్యాన్ని చేయడంతో నిలువకుండా, కాయికమైన కైంకర్యంకూడా చేయడానికి తగిన శ్రేష్ఠమైన ద్రవ్యాలను అన్వేషిస్తూ, మనకు కారణభూతుడై, ప్రాప్తశేషియై, సౌలభ్యసౌకుమార్యాదులను కలవాడైన భగవానుని శ్రీచరణాలలో కాయికకైంకర్యాన్ని చేయడమే ఈ ఆత్మకు స్థిరమైన హితం- అని ఇందులో అంటున్నారు.

వరై చ్చన్దన క్కుழమ్బుమ్ వాన్ కలనుమ్ పట్టుమ్
విరై ప్పాలిన్ద వెణ్ మల్లికైయుమ్-నిరైత్తు క్కొణ్డు
అతిక్కణ్ నిన్ట అటివనడియిణైయే
ఓతి ప్పణివతుఱుమ్

మలయపర్వతంలో పుట్టిన చందనపంకాన్ని, గొప్ప నగలను, పట్టు పీతాంబరాన్ని, పరిమళం అతిశయించిన, తెల్లని మల్లికామాలికలను, సేకరించుకొని, ఆదికాలంలో సకల జగత్కారణభూతుడై ఉండే సర్వజ్ఞుడైన భగవానుని, రెండు శ్రీపాదాలనే, నోరార స్తుతించి, శిరస్సుతో నమస్కరించడం, (చేతనుని స్వరూపానికి) తగినది.

77. అవ :- ఈవిధంగా శ్రేష్ఠమైన వస్తువులతో భగవానుని పూజించి, ఆశ్రయించాలని ప్రారంభించిన ఆళ్వార్లు, అది తమకు చాలా భోగ్యంగా ఉన్నందున “అనుభవవేళలో కంటే ఆశ్రయణసమయంలో కలిగే ఆనందమే చాలు’ అని మనస్సును ఉద్దేశించి ఇందులో పలుకుతున్నారు.

ఉఱుబ్కణాయ్ నన్నెఞ్జే ! ఉత్తమన్ నఱ్పాతమ్
ఉఱుబ్కణ్డా యొణ్ కమలన్దన్నాల్ -ఉఱుబ్కణ్డాయ్
ఏత్తి ప్పణిన్దన్బేర్ ఈరైఞ్ఞూఱెప్పాழుతుమ్
శాత్తి యురైత్తల్ తవమ్

ఓ మంచి మనసా!, పురుషోత్తముని, గొప్ప శ్రీపాదాలను, ఆశ్రయించడం, తగినదిసుమా! (ఆ శ్రీపాదాలను), అందమైన తామరపూలను, (అలంకరించి, అర్చించడం) మనకు తగినదిసుమా!, (ఆ తామరపూలను చేతులతో) సమర్పించి, (శిరస్సుతో) నమస్కరించి, నోరార స్తుతించి, అతని సహస్రనామాలను, అన్ని సమయాలలో, సంకీర్తనం చేయడం అనే, తపస్సు, తగినదిసుమా !

భగవానుని సహస్రనామాలను అన్ని కాలాలలోను అందఱూ తెలిసేటట్లుగా అనుసంధించడం అనే తపస్సును చేయడం తగినదే సుమా !- అని భావం. **“తవమ్”** అంటే సాధనం. సాధనమైనా **“సుసుఖం కర్తుమ్”** అని అన్నట్లు చాలా సుఖంగా ఉండే తిరునామసంకీర్తనం చేయడంతగినది సుమా ! ఉపాయబుద్ధితో నామసంకీర్తనం చేస్తే, చేతన-ఈశ్వరులిద్దరి భావానుగుణంగా తిరునామసంకీర్తనానికి ఉపాయత్వం ఉన్నది. స్వయంప్రయోజనంగానో, యదృచ్ఛికంగానో, సాంకేతికంగానో, పరిహాసంగానో, అర్థరహితంగానో, హేళనగానో- ఇతడు తిరునామ సంకీర్తనం చేసినా “నా పేరునుకదా చెప్పాడు వీడు !” అని స్వామి సుకృతంగా లెక్కిస్తాడు. అందువల్ల అపుడు కూడా ఈ చేతనుని భావంలో దీనికి ఉపాయత్వం లేకపోయినా, ఈశ్వరుని భావంలో ఫలకరణోపాయత్వం ఉన్నది. దానినిబట్టికూడా తిరునామసంకీర్తనాన్ని **“తవమ్”** అని అంటున్నారు.

78. అవ :- ఈ విధంగా ఉండే తపస్సును అనుష్ఠించి, సర్వేశ్వరుని శ్రీపాదాలను సులభంగా పొందినవాడు చతుర్ముఖుడే కదా ! అని ఇందులో అంటున్నారు.

తవమ్ శెయ్తు నాన్ముగనే పె*ఱ్ఱా*న్ తరణి
నివర్న్దళప్ప నీట్టియ పొఱ్పాతమ్- శివన్దతన్
కైయనైత్తు మార క్కుழువినాన్ కఱ్ఱినీర్
పెయ్తనైత్తు ప్పేర్ మొழిన్దు పిన్

భూమిని, స్పృశించి కొలువడానికి ప్రారంభించి, త్రివిక్రముడై పెరిగి, ఉన్నతంగా ఎత్తిన, గొప్ప శ్రీపాదాన్ని, గంగాజలంగా ప్రవహించిన ధర్మమనే తీర్థాన్ని సమర్పించి, (పరమాత్మ యొక్క) అన్ని తిరునామాలను నోరార పల్కి, తరువాత, తన అందమైన శ్రీహస్తాలు అన్నీ ప్రయోజనాన్ని కల్గినవి అయేటట్లుగా, శ్రీపాదాలను కడిగినవాడైన, బ్రహ్మ ఒక్కడే, తిరునామసంకీర్తనమనే తపస్సుయొక్క ఫలాన్ని పొందినవాడయ్యాడు.

“తవమ్ శెయ్దు నాన్ముకనే పె*ఱ్ఱా*న్” అనే మొదటి పాదానికి వివరణంగా మిగిలిన మూడు పాదాలు గ్రహించి అర్థం చెప్పడం ఒక తీరు. ఆవిధంగా కాకుండా - **“తరణి నివర్న్దళప్ప నీట్టియ పొఱ్పాదమ్ కఱ్ఱినీర్ పెయ్దు తన్ శివన్ద కై యనైత్తుమ్ ఆర క్కుழువినాన్, పిన్ అనైత్తు ప్పేర్ మొழిన్దు తవమ్ శెయ్దు నాన్ముకనే పె*ఱ్ఱా*న్”** అని అన్వయించి, ఈ విధంగా తన అందమైన చేతులకు సాఫల్యం కలిగేటట్లుగా స్వామి పాదాలను శోధించి, ఆ తరువాత స్వామి నామాలను అన్నిటినీ అనుసంధించడ

మనే తపస్సును ఏ కొఱతా లేకుండా చేసి, చతుర్ముఖుడొక్కడే ఈ తిరునామసంకీర్తనం యొక్క ఫలంగా తన ఆయుస్సు చివరలో మోక్షాన్ని చేరి, ఆ స్వామి శ్రీచరణాలనే ఫలంగా పొందాడు- అని చెప్పవచ్చు. ఇతడు స్వయం ప్రయోజనంగా తిరునామ సంకీర్తనాన్ని చేయగా అతడు తన పేరును అనుసంధించినట్లుగా లెక్కించి, మహాఫలం అయిన తన శ్రీచరణకైంకర్యాన్ని అనుగ్రహించాడని భావం. **"పణ క్కుడై త్తవ నెఱి"** (తిరువాయ్ 1-3) అని అంటూ నమ్మాళ్వార్లు నమస్కారాదులను చేతనుడు స్వయం ప్రయోజనంగా చేసినా, సర్వేశ్వరుడు వాటిని తపస్సుగా (ఉపాయంగా) లెక్కించి, ఫలాన్ని ప్రసాదిస్తాడని అన్నారు కదా !

79. అవ :- తన పరత్వాన్ని గమనించకుండా లోకాలను కొలిచే కార్యాన్ని చేసిన శ్రీవామనమూర్తియొక్క ఈ లీల, తల్లి కౌసల్య ప్రార్థించినా నిరాకరించి, రాళ్ళు ముళ్ళు నిండిన అరణ్యానికి పోయిన శ్రీరామచంద్రుని లీలతో సాటివస్తుంది- అని అంటున్నారు.

పిన్నిన్ఱ తాయిరప్ప క్కేళాన్ పెరుమ్బణైత్తోళ్
మున్నిన్ఱ తానిరప్పాళ్ మొయ్మలరాళ్- శొల్ నిన్ఱ
తోళ్నలన్దాన్ నేరిల్లా త్తోట్టల్ అవనళన్ద
నీణిలన్దానత్తైక్కుమ్ నేర్

తల్లి అయిన కౌసల్య, వెంబడించి, (నన్ను విడచి నీవు అడవికి పోవద్దు అని) ప్రార్థించినా కాని, దానిని వినినివాడుగాను, గొప్ప వెదుళ్ళవంటి బాహువులను కల్గినదై, అందమైన తామరపూవుతో జనించిన లక్ష్మియొక్క అంశభూతురాలైన సీతాదేవి, (అరణ్యానికి వెళ్ళాలని) ముందుకు వచ్చి, (నన్నుకూడా పిలుచుకొని వెళ్ళాలి - అని) ప్రార్థించినా, (దానిని ఆదరించనివాడుగాను), శ్రీరామాయణమనే గ్రంథానికి ప్రతి పాద్యుడై ఉన్నవాడు, భుజబల విషయంలో సాటి లేని స్వామి అయిన శ్రీరాముని, (అరణ్యంయొక్క కాఠిన్యాన్ని చూడకుండా ధైర్యంగా అరణ్యానికి వేంచేసిన) ఆ లీలకు, ఆస్వామి చాలా గొప్పదైన ఈ లోకాన్ని కొలిచిన ఆ లీలమాత్రమే సాటి వస్తుంది.

స్వామి సౌకుమార్యాన్ని చూచి "అరణ్యానికి పోవద్దు'' అనే తల్లి కౌసల్యమాటను కాదని, తాను వెంట వస్తాననే సీతాదేవి ప్రార్థనను కాదని, తన తిరుమేని సౌందర్యాన్ని ఏమాత్రం లెక్కపెట్టకుండా, తాను సంచరించబోయే అరణ్యంయొక్క కాఠిన్యాన్ని చూడకుండా, తండ్రి మాటను నిజం చేయాలి- అనే దానిలోనే స్థిరమైన అభిప్రాయంతో చక్రవర్తిత్వాన్ని తోసిరాజని, అరణ్యవాసాన్ని **"వనవాసో మహోదయః"** అని ఆదరించిన

శ్రీరాముని ఆ లీలకు- **"ఇడఱ్ఱై వలమ్బురి నిన్ఱార్ప్ప"** (71) అనే పాశురంలో వీరే ఈ దివ్యసూరే పల్కిన రీతిలో, భక్త్యుత్కర్షను కలవారిలో అగ్రగణ్యులైనవారు సుదర్శన పాంచజన్యాలు, ఆదిశేషుడు పొందిన అస్థానే భయశంకను, తన పూవువంటి సుకుమారాలైన శ్రీచరణాలను, మిట్టపల్లాలుగా ఉండే భూమి కాఠిన్యాన్ని, అసురులైన నముచి (బలికుమారుడు) మొదలైనవారు తన పాదాలను గట్టిగా పట్టుకొని లోకాలను కొలువనీయకుండా అడ్డగించడాన్ని ఏమాత్రం లెక్కచేయకుండా, తన భక్తుడైన ఇంద్రుని ప్రార్థనను సఫలం చేయడంకోసంగా కఠినమైన ఈ భూమిని కొలిచిన ఈ వామనమూర్తి లీల సమానం అవుతుంది. రావణాదులను సంహరించిన బాహుబలం మొదలైన వానికి, నముచి మొదలైన వారికి అణచిన బాహుబలం మొదలైనవి సాటి వస్తాయి. శ్రీరాముని ధర్మరక్షణ దీక్షకు శ్రీవామనుని ఆశ్రితరక్షణ దీక్ష సమానం- అని భావం.

80. అవ :- ఇటువంటి అతని శ్రీచరణాలలో కైంకర్యాన్ని అభిలషించి, వాటిని భావించినంతమాత్రంలోనే వాటిలో నేను అభినివేశాన్ని పొందడం చూస్తే, పూర్వకాలంలో అతని రూపసౌందర్యాన్ని దర్శించి, అనుభవించగల్గినవారు అపుడు ఏమి పాట్లు పడ్డారోకదా !- అని అంటున్నారు.

నేర్న్దే నడిమై నినైన్దేన్ అతాణ్కమలమ్
ఆర్న్దే నున్శేవడిమేలన్బాయ్-ఆర్న్ద
అడిక్కోలమ్ కణ్డవర్క్కెన్కొలో మున్నై
ప్పడిక్కోలమ్ కణ్డ పకల్

(నీ శ్రీచరణాలలో) కైంకర్యం చేయాలని అధ్యవసాయ పూర్వకంగా ప్రారంభించాను, అందమైన తామరపూవు వంటి ఆ శ్రీపాదాలను అనుసంధించాను నీ ఆ శ్రీపాదాల విషయంలో ప్రేమే రూపొందినవాడనై, పూర్ణత్వాన్ని పొందాను లోకాలను కొలిచిన (పూర్ణమైన) శ్రీచరణాల అందాన్ని సేవించగల్గినవారికి సహజం అయిన అలంకారాలను సేవించగల్గిన పూర్వకాలం గొప్పది అవుతుందా ! (త్రివిక్రమావతారంలో ఆభరణాలు లేకుండా శ్రీపాదాల సహజమైన అందాన్ని సేవించగల్గినవారికి అంతకు పూర్వకాలం దానిని అలంకారాలతో అలంకరింపబడినపుడు సేవించడం ఆనందాన్ని కల్గించదు-అని భావం)

ఈ శ్రీచరణాలలో వాలడానికి హేతువు, అనాది సిద్ధం అయిన తిరుమేని యొక్క అందాన్ని, ఏ అంగాన్ని విడువకుండా మొత్తం దర్శించి అనుభవించిన సమయంలో భక్తులు ఏమి పాట్లను పడ్డారో ? అని భావం. లేక, **"ఆర్న్ద అడిక్కోలమ్ కణ్డవర్"** అనే ప్రయోగం శ్రీచరణాలకు సేవచేసే స్వభావాన్ని సూచిస్తున్నదని భావించి, ''పూర్ణమైన శ్రీచరణాల సౌందర్యాన్ని చూచే ఇంత అభినివేశాన్ని పొందితే రూపసౌందర్యం మొత్తాన్ని చూచినవారు ఏమి పాట్లను పడ్డారో?- అని కూడా చెప్పవచ్చు. లేక, **"ఆర్న్ద అడి"** అని అన్నది త్రివిక్రముడైనపుడు లోకాన్ని కొలిచిన శ్రీచరణంగా గ్రహించి, అపుడు ఆ శ్రీచరణల యొక్క సహజమైన అందాన్ని దర్శించినవారికి, దానికి ముందు ఆ శ్రీచరణాలను ఆభరణాలతో అవి ఆచ్ఛాదింపబడి నపుడు సేవించినవారి కాలం సాటివస్తుందా? - అని చెప్పవచ్చు. **"పడి కోలమ్"** సహజంగా పొందికగా ఉండే ఆభరణాల అందం అని అర్థం. త్రివిక్రమావతార కాలంలో ఆభరణాలు లేకుండా ఉండే శ్రీచరణాల సహజసౌందర్యాన్ని సేవించినవారికి దానికి ముందు కాలంలో అవి ఆభరణాలచే కప్పబడి ఉన్నపుడు సేవించడం రుచించదు- అని భావం. **"ఆభరణస్యాభరణమ్"** అనే రీతిలో ఆభరణానికి సైతం అందాన్ని ఇచ్చే విషయం కదా ఇది ! **"సర్వభూషణభూషార్హాः"** అని హనుమానుడన్నాడు కదా !

81. అవ :- గడచిన పాశురంలో **"ఎన్కొల్ మున్నై ప్పడిక్కోలమ్ కణ్ణ పకల్"** అని పూర్వకాలంలో అతనిని దర్శించి అనుభవించగల్గినవారు ఏమి పాట్లుపడ్డారో కదా!- అని ఆశ్చర్యపడ్డారు. ఈవిధంగా పాడుబావిని తవ్వాలా! ఇపుడు నేను అతనిని దర్శించి పడే పాట్లు చాలవా! - అని ఈ పాశురంలో అంటున్నారు.

పకల్ కణ్డేన్ నారణనై క్కణ్డేన్ కనవిల్
మిక క్కణ్డేన్ మీణ్డవనై మెయ్యే- మిక క్కణ్డేన్
ఊన్ తిగழుమ్ నేమి ఒళి తిగழుమ్ శేవడియాన్
వాన్ తిగழుమ్ శోతి వడివు

రాత్రికాలం కలవకుండా కేవలం పగటికాలంగా ప్రవర్తించే గొప్ప ప్రభాతాన్ని దర్శించాను, (దానికి మూలంగా) శ్రీమన్నారాయణుని (అనే అస్తమించని సూర్యుని) దర్శించాను, మళ్ళీ, మానస సాక్షాత్కారం కంటే, చాలా స్పష్టంగా, అతనిని దర్శించాను, తిరుమేనిలో ప్రకాశించే శ్రీసుదర్శనాన్ని కలవాడు, ప్రకాశం మిక్కిలిగా కల శ్రీచరణాలను కలవాడు అయిన ఆ స్వామియొక్క, పరమపదంలో ప్రకాశిస్తున్న, జోతిర్మయం అయిన తిరుమేనిని (ఇక్కడ) చక్కగా దర్శించగలిగాను.

ఈ విధంగా ఉండే, సర్వేశ్వరునకు చెందినదై, **"పరమే వ్యోమన్"** అని ఉపనిషత్తులలో పరమాకాశంగా కీర్తింపబడే పరమపదంలో ప్రకాశించే జ్యోతిర్మయం అయిన స్వామి తిరుమేనిని ముందు తెల్పిన రీతిలో స్ఫుటంగా దర్శించాను అనే ఈ భావంలో **"వాన్"** అంటే పరమపదం. లేక, **"వాన్"** అనే పదానికి ఆకాశంలోని మేఘంగా గ్రహించి, **"వాన్ తిగழుమ్ శోది వడివు"** అనే దానికి మేఘంవలె భాసించే తిరుమేని - అని చెప్పవచ్చు.

82. అవ :- నేను దర్శించినది బ్రహ్మచారి నారాయణుని కాదు; శ్రీమన్నారాయణుని మాత్రమే- అని ఇందులో అంటున్నారు.

పడిక్కోల వాళ్నెడుఙ్గణ్ మామలరాళ్ శెవ్వి
ప్పడిక్కోలమ్ కణ్డకలాళ్ పన్నాళ్- అడిక్కోలి
శాలత్తాల్ పిన్నుమ్ నలమ్బురిన్దతెన్కొలో
కోలత్తాలిలై కుఱై

వడి కట్టిన (సారభూతమైన) అందాన్ని కల్గినది, కాంతి నిండిన, మిక్కిలి భోగ్యం అయిన తిరునేత్రాలను కల్గినది, ఎఱ్ఱని తామరపూవులో పుట్టినది అయిన లక్ష్మీదేవి, తగిన వయస్సును సహజంగా కల అతని అందాన్ని, కళ్ళతో దర్శించి క్షణకాలం అయినా విడిచి ఉండకుండా, నిత్యం కూడి ఉంటుంది, భగవానుని అందంలో లక్ష్మీదేవి అభినివిష్టయై, నిమగ్నురాలైన రీతిని చూచినా భూదేవి ఆశపడుతూ (ఆ భగవానుని విషయంలో) ఆశను ఇంకా ఇంకా వృద్ధిచేసి కోవడం ఏమోకదా!, (ఎంతమంది అనుభవించినా కీర్తించదగిన) అందంలో కొఱతలేదుకదా !(భగవానుని వద్దగల అందం అంతం లేనిది, కనుక పలువురు ఆశపడడంలో అడ్డు లేదు. లౌకికవిషయాలను అనుభవించేవారు పలువురు అయినపుడు ఆ విషయాలలోని భోగ్యత పరిమితం కనుక వారిమధ్య స్పర్ధ కలుగవచ్చు. భగవానుని అందం అలౌకికం. కనుక ఎంత మంది అనుభవించినా తరగదు కనుక వారు కీర్తించేట్లే ఉంటుంది.)

83. అవ:- డెబ్భైనాల్గవ పాశురంలో "నిస్సమాభ్యధికుడైన పరమాత్మనుగూర్చి కవిత్వాన్ని చెప్పగల్గినందువల్ల నాతో పోలినవారు లేరు, నేను గొప్ప తమిళపండితుణ్ణి. గొప్ప అదృష్టాన్ని కలవాడను నేను'' అని అన్నారు. ఇపుడు **"పడిక్కోల వాళ్ నెడుఙ్కణ్ మామలరాళ్"** అని ప్రారంభం అయిన గత పాశురంలో, ఆ పరతత్త్వాన్నే అతనికంటే మించిన రూపగుణవైభవాలను కల్గిన లక్ష్మీదేవితో, భూదేవితో చేరి ఉన్నదానినిగా

అనుసంధించగానే, "అయ్యో ! తప్పుగా చెప్పానే ! నేనా గొప్ప తమిళపండితుణ్ణి ! నేనా గొప్ప అతిశయాన్ని కలవాణ్ణి ! ఈ భగవానుడనే గొప్ప విషయాన్ని నా అల్పవాక్కులతో వర్ణించడానికి ప్రారంభించడం సాహసమే కదా- అని ఈ పాశురంలో నైచ్యానుసంధానాన్ని చేస్తున్నారు..

కుఱైయాక వెమ్ శొల్కళ్ కూటినేన్ కూటి
మఱైయాఱ్ఱిన వురైత్త మాలై - ఇఱైయేనుమ్
ఈయుఱ్ఱొలెన్నే ఇరున్దే నెనైప్పకలుమ్
మాయన్కణ్ శెన్ఱ వరమ్

వేదాలు, (ఇటువంటివాడు అని ఇదమిత్థంగా అనకుండా), అటువంటివాడు అని మాత్రమే చెప్పిన భగవానునిగూర్చి (అల్ప జ్ఞానిని అయిన నేను), కొఱత కలిగేటట్లు, చెవులు చుర్రుమనే కఠినోక్తులతో పలికాను, ఆవిధంగా పలుకడమేకాకుండా, ఆస్వామి వద్ద స్థిరంగా ఉండే కృపలో, కొంచెం అయినా, (మనకు) అనుగ్రహిస్తాడా! అని (ఫలాన్ని ఎదురుచూస్తూ) చిరకాలంగా రాత్రి పగలు, ఉన్నాను.

ఆశ్చర్యాన్ని కల్గించే గుణాలను, లీలలను కల ఆ స్వామిలో పొందికగా ఉండే కరుణను గడచిన కాలంలో అతనిని ఆశ్రయించి, కవిత్వాన్ని చెప్పినవారికి అతడు అనుగ్రహించిన రీతిని స్మరించి, ఆకరుణలో ఏకొంచెం అయినా నా బాల్య, అల్ప కవిత్వానికి బహుమానంగా అనుగ్రహించదా!" అని చాలాకాలం నా కవిత్వానికి ప్రతిఫలాన్ని ఎదురుచూస్తూ ఉన్నాను. కవిత్వం చెప్పడానికి ఆరంభించిన విషయం అయిన శ్రియఃపతియొక్క మహిమను, తమ వాక్కుయొక్క నైచ్యాన్ని, దానికి ప్రతిఫలాన్ని ఆశించే తక్కువదనాన్ని తలచి, "ఎంతటిమూర్ఖుణ్ణి!" అని పశ్చాత్తాప పడుతున్నారు. అయితే, ఈ ఆళ్వార్లు కూడా ఏదో ఒక ప్రయోజనాన్ని ఆశించి కవిత్వాన్ని చెప్పారా! అని అంటే, ఒక క్షుద్రపురుషార్థాన్ని ఆశించి వీరు కవిత్వాన్ని చెప్పలేదు. స్వామి తమ కవిత్వాన్ని మెచ్చి ఒక సారి తల పంకించి, చల్లగా కటాక్షిస్తే, అదే తమ స్వరూపానికి తగిన, యుక్తమైన గొప్ప ఫలం అని తలచేవారు వీరు. అందువల్ల ప్రయోజనాంతరాలను ఆశించడమనే నైచ్యం వీరికి లేదు. అయితే, తరువాత వీరు అనుతాపాన్ని పొందడం ఎందుకు? - అని అంటే, అటువంటి గొప్ప విషయానికి (స్వామికి) తగని తక్కువ, నీచ కవిత్వాన్నిపాడి, దానికి అతని మహనీయమైన కృపను ప్రతిగా ఆశించడం ఎంత మాత్రం తగదు- అని భావించేవారు. కనుక అనుత పించడంలో అడ్డు లేదు. **"మాయన్ కణ్ శెన్ఱ వరమ్"**- ఆశ్చర్యభూతుడైన అతనిలో

పొందికగా ఉండే గొప్ప కరుణ- అని భావం. లేక, గొప్ప వస్తువును చెప్పే **"వరమ్"** అనే పదం అతని గొప్ప మాటను తెలుపుతున్నదని భావించి, ఆశ్చర్యభూతుడైన అతనివద్దకు వెళ్ళినపుడు చెప్పవలసిన గొప్ప మాటను ఏ కొంచెం అయినా పలుకడా? అని ఎదురుచూస్తూ ఉన్నారు- అని అంటున్నారని కూడా చెప్పవచ్చు.

84. **అవ :-** నా వాక్కు, భగవానుడనే గొప్ప విషయంయొక్క మహిమకు తగనిదే అయినా, ఆ విషయంయొక్క భోగ్యతయే నన్ను నిర్బంధించి, ఆ విధంగా పాడేటట్లుగా చేస్తున్నది- అని అంటూ, ఇంకా ఆ స్వామినే కవితతో కీర్తిస్తున్నారు.

వరమ్ కరుతి త్తన్నై వణఙ్గాత వన్నై
ఉరమ్ కరుతి మూర్క్కత్తవనై -నరమ్ కలన్ద
శిఙ్గమాయ్ క్కీణ్ణ తిరువ నడియిణైయే
అఙ్గణ్మాల్ ఞాలత్తముతు

(దేవతలవల్ల పొందిన) వరాన్ని (గొప్పగా) భావించి, (సర్వేశ్వరుడైన) తనను నమస్కరించనివాడు, (తన) వరబలాన్ని, శరీరబలాన్ని తలచి, మూర్ఖతను కల్గినవాడైన హిరణ్యకశిపుని, నరరూపం కలిసిన సింహమై (అతని వక్షస్సును) చీల్చిన, అందాన్ని కలవాని, రెండు శ్రీపాదాలనే, అందమైన ప్రాంతాలను కల ఈ భూమండంలో, (భోగ్యత నిండిన) అమృతం.

ఆ సుందరుని, ఒకదానితో ఇంకొకటి సాటి వచ్చే సౌసాదృశ్యాన్ని కల శ్రీచరణాలే మోక్షానందంవలె ఒక దేశవిశేషం అయిన పరమపదం చేరి, అనుభవించదగినదిగా కాకుండా, అందమైన, విశాలమైన ఈభూమిలోనే, ఇక ఏ విషయంలోను దృష్టి పెట్టకుండా, మేము అనుభవించదగిన, చాలా తీయని అమృతంగా ఉంటుంది. **"అమ్కణ్ మా ఞాలత్తు అముదు"** అనే దేవలోకంలో దేవతలు అనుభవించే, ఉప్పు సారంగా చెప్పదగిన అమృతంకంటే దీనికి ఉండే అతిశయాన్ని చెబుతున్నదని కూడా అనవచ్చు. **"కుఱైయాక వెమ్ శొల్కళ్ కూటినేన్"** అని అంటూ కవిత్వం చెప్పడంనుండి విరమించిన నన్ను ఈ అమృతం ఇంకా ఇంకా కవిత్వం చెప్పేటట్లు చేసింది- అని భావం.

85. **అవ :-** భగవంతుడనే విషయంలోని భోగ్యత నిర్బంధించగా కవిత్వాన్ని చెప్పడం ప్రారంభించినవారు, ఆ భోగ్యతను అనుసంధించగానే, అది అలౌకిక భోగ్యవిషయాన్ని ఆశ్రయించినది కావడంవల్ల, మన హీనమైన కఠినోక్తులు కూడా అమృతంవంటి వాఙ్మాలఅయ్యాయి- అని ఇందులో అంటున్నారు.

అముతెన్నుమ్ తేనెన్నుమ్ ఆళ్గియానెన్నుమ్
అముతన్నుం కొణ్డుకణ్డా నెన్నుమ్- అముదన్న
శొన్మాలై యేత్తి త్తొళుదేన్ శొలప్పట్ట
నన్మాలై యేత్తి నవిన్ఱు

అమృతంవంటివాడని, తేనెవంటివాడని, శ్రీసుదర్శనాన్ని ధరించినవాడని, ముందుకాలంలో (సముద్రాన్ని చిలికి దేవతలకు) అమృతాన్ని ఉద్ధరించి అనుగ్రహించి ఆనందించినవాడని, స్తుతించి, (శాస్త్రాలలో ఈ విధంగా) చెప్పబడ్డ, మిక్కిలి గొప్పవాడైన భగవానుని, అమృతంవంటి ఈ పాశురాలలో, పలుమార్లు స్తుతించి పల్కి, నమస్కరించాను.

భక్త్యతిశయం చేత పలుమార్లు పొగడి, స్తుతించి అనే భావాన్ని **"అముదన్న శొన్మాలై ఏత్తి త్తొళుదేన్"** అని అన్వయించి చెప్పాలి.

86. అవ :- "నన్మాలై యేత్తి నవిన్ఱు శొన్మాలై ఏత్తి త్తొళుదేన్" అని తాము గొప్ప మహిమ గల భగవానుని స్తుతించి పల్కి, అమృతంవంటి పాశురమాలికతో కొలిచిన రీతిని పలుకగానే, ఉపాయబుద్ధితో భగవానుని స్తుతించి పల్కి కొలిచే వారినిగూర్చిన స్మరణ ఆళ్వార్లకు కల్గి, ఆ విధంగా సాధనానుష్ఠానం చేసి, భగవానుని దర్శించాలని కోరేవారు, అతడే స్వయంగా తనను దర్శింపజేయగా దర్శించినవారితో సాటి వస్తారా!- అని ఇందులో అంటున్నారు.

నవిన్ఱుయిర్త్త నావలర్కళ్ నాణ్మలర్ కొణ్డు ఆఙ్గే
పయిన్ఱతనాల్ పెరుగ పయనెన్కొల్- పయిన్ఱార్తమ్
మెయ్త్తవత్తాల్ కాణ్బరియ మేకమణివణ్ణనై యాన్
ఎత్తవత్తాల్ కాణ్బన్ కొలిన్ఱు

(సాధన బుద్ధితో భగవానుని తిరునామాలను) పలుమార్లు అనుసంధించే, కవులు, అపుడే విరిసిన పూవులను తీసికొని, ఆ సర్వేశ్వరునివద్ద దృఢంగా ఆశ్రయించి, దానివల్ల వారు పొందిన ఫలం ఏమోకదా! (భగవానుడు తానే తనను దర్శింపజేస్తే తప్ప వారి స్వప్రయత్నంతో ఏమి ఫలం పొందడానికి సాధ్యం? అని భావం), సాధనానుష్ఠానాన్ని చేసేవారి, శరీరం శ్రమపడి చేసే తపస్సుతో దర్శించడానికి వీలు కానివాడు, నీలమేఘంవంటి, నీలమణివంటి వర్ణాన్ని కలవాడైన స్వామిని నేను ఇపుడు ఏ తపస్సుతో దర్శిస్తాను? (అతడే దర్శింపజేస్తే దర్శిస్తాను తప్ప, ఏ తపస్సును (స్వప్రయత్నాన్ని) చేసి, దర్శించలేను- అని భావం.)

చాలా అధమున్ణి అయిన నేను ఇపుడు ఏ తపస్సును చేసి దర్శిస్తాను? అతడే తన నిర్హేతుకకృపతో తన రూపసౌందర్యాన్ని చూపిస్తే తప్ప నేనిపుడు ఏ తపస్సును చేసి అతనిని దర్శించగలను? అతని నేను ఉపాయంగా ఆశ్రయించనందువల్ల, నాకు ఇంకొక సాధనానుష్ఠాన శ్రమను కలగనీయకుండా తానే తనను దర్శింపజేశాడు- అని భావం. తరువాత పాశురంలో అతనిని గర్భవాసంలోనే దర్శించినట్లుగా ఆళ్వార్లు పల్కడం చేత "ఏ తపస్సును చేసి నేను అతణ్ణి ఇపుడు దర్శించ గలను ?" అనే అర్థాన్ని గ్రహించడం పొసగదు, **"యాన్"** అని తన వైచ్యాన్ని అనుసంధించారని అప్పిళ్ళైవ్యాఖ్య. **"యావర్ నికర్ అవర్ వానత్తే"** (తిరువాయ్-4-5-8) **"వానక్కోనై క్కవి శొల్లవల్లేఱ్కు ఇని మాఱుణ్డే"** అనే సందర్భంలోవలె అతనిద్వారానే అతనిని దర్శించిన తమ సాటిలేని గొప్పతనానికి తెలుపుతున్నారని పెరియవాచ్చాన్‌పిళ్ళై అభిప్రాయం.

87. అవ :- సాధనానుష్ఠానాన్ని చేసి, భగవానుని పొందాలని ఆశించేవారి అధమత్వాన్ని గూర్చి గత పాశురంలో పలికారు. మీ ప్రయోజనానికి గల గొప్పతనం ఏమి?- అనే ప్రశ్న తల ఎత్తగా, ఉపాయానుష్ఠానంలో ఏమాత్రం యోగ్యత లేని గర్భవాసంలోనే అతనిచే కటాక్షింపబడి, అతనికి కైంకర్యాన్ని చేసి, అతని స్వరూపరూపగుణవిభూతుల వైభవాన్ని అనుభవించగల్గిన గొప్పఫలం కదా నాది- అని ఇందులో అంటున్నారు.

ఇన్ఱా వటిక్కిళై నల్లేన్ ఇరునిలత్తై
చ్చెన్ఱాఙ్గళన్ద తిరువడియై- అన్ఱు
కరుక్కోట్టియుళ్ కిడన్ద కైత్తొళుదేన్ కణ్డేన్
తిరుక్కోట్టి యెన్నై తిఱమ్

పూర్వం గర్భవాసంలో ఉండి, తిరుక్కోట్టియూర్‌లోని స్వామియొక్క స్వభావాలను (ప్రకారాలను), దర్శించి, అనుభవించగలిగాను, (అనుభవించి, ఆ అనుభవ పరీవాహంగా) చేతులను జోడించగలిగాను, (అందువల్ల), వైశాల్యం నిండిన ఈ భూలోకాన్ని, ((త్రివిక్రమావతార కాలంలో) అక్కడే తానే వ్యాపించి కొలిచిన శ్రీచరణాన్ని ఈ నాటికి తెలిసికొన్నాను - అనే విషయం లేదు (గర్భవాసం నుండి ఆరంభించి మఱచిపోయినది లేదు.)

పరమపదనాథుడా నన్ను కటాక్షించాడు? సౌలభ్యానికి పరాకాష్ఠ అయిన తిరుక్కోట్టియూర్‌లోని స్వామి కదా నాకు తన జాయమానకటాక్షాన్ని ప్రసరించేశాడు. దానివల్ల ఇంతవరకు నేను అతనిని మఱువకుండా ఉన్నాను- అని భావం.

88. అవ :- అతడే స్వయంగా దర్శింపజేయగా దర్శించినవారు అతనిని పొందవచ్చునే తప్ప, తమ ప్రయత్నంతో అతనిని దర్శించాలని అనుకొనేవారు అతనిని ఎప్పటికీ పొందలేరు - అని పల్కుతూ గడచిన రెండు పాశురాలలో తెలుపుతున్న అర్థాన్ని ఇందులో పూర్తిచేస్తున్నారు.

తిఱమ్బిత్తిని యటిన్డేన్ తెన్నరఙ్గత్తైై
తిఱమ్బా వழ్ది శెన్ఱార్క్కుల్లల్- తిఱమ్బా
చ్చెడినరకై నీక్కి త్తాన్ శెల్వతన్మున్ వానోర్
కడినకర వాశఱ్కతవు

అందమైన (దక్షిణదిక్కులోని) శ్రీరంగంలో శయనించి ఉండే నాస్వామి అనే, తప్పి పోని మార్గంలో, (అతనినే ఉపాయంగా చేసికొని), తాముగానే, ఛేదించడానికి సాధ్యం కాని ముళ్ళపొదవంటి సంసారక్రూరనరకాన్ని ఛేదించుకొని, పోవడానికి ముందే, నిత్యసూరులకు చెందినది, (అరణై) కోటలను కల్గినది అయిన, వైకుంఠమహానగరం యొక్క, వాకిటి తలుపులు, మూసికొనిపోతాయి, (దీనిని) ఇపుడు తెలిసికొన్నాను.

ఈ పాశురం ద్వారా మనం భగవానునే ఉపాయంగా పరిగ్రహించినందువల్ల ఏర్పడే అతని సంతోషంచేత పరమపదాన్ని పొందవచ్చు తప్ప, మన ప్రయత్నంతో అతనిని పొందలేమని తెలుపబడింది. భక్తినిష్ఠులుకూడా అపుడపుడు అతనినే ఉపాయంగా ఆశ్రయించి, తమ అవరోధాలను తొలగించుకొనే అతనిని పొందుతున్నారని గ్రహించాలి.

89. అవ :- "నేను (భగవానుడు) అపేక్షానిరపేక్షంగా భక్తుల కార్యాలను చేస్తాను" అని మీరు (ఆழ్వార్లు) అనే మాటకు ఏదయినా ప్రమాణం ఉన్నదా? ఆ విధంగా ఇంతకుముందు నేను ఎవరికైనా సహాయపడిన సందర్భం ఉన్నదా ?" అని భగవానుని భావంగా తలచి ఆழ్వార్లు, భక్తుల విరోధులను పోగొట్టి, చక్కని ఉపాయాలతో వారి కార్యాలను సఫలం చేసి, వారికి భగవానుడు సహాయపడిన సందర్భాలను మూడింటిని ఇందులో ప్రస్తావించి, "నీవు ఇటువంటివాడవుకదా స్వామీ !" అని అంటున్నారు.

కతవి క్కతమ్ శిఱన్ద కఱ్ఱై మున్ కాయ్న్దు
అతవిప్పోర్ యానై యొశిత్తు- పతవియాయ్
పాణియాల్ నీరేన్ఱు ప్పణ్డొరుకాల్ మావలియై
మాణియాయ్ క్కణ్డిలైయే మణ్

కోపం అతిశయించిన, కంసుని, అతని కంటిముందే కోపించి, అతనిని చంపి, పోరాడడం కోసం వాకిటివద్ద నిలుపబడ్డ కువలయాపీడం అనే ఏనుగును, నిరోధించి, దాని కొమ్ములను విఱిచి, పూర్వం ఒకానొక సమయంలో, సౌలభ్యాన్ని కలవాడై, బ్రహ్మచారియై, మహాబలివద్ద, శ్రీహస్తంతో, దానజలాన్ని గ్రహించి, భూమిని పొందలేదా!

యాచకవృత్తిలో కరుడు కట్టిన బ్రహ్మచారివై, నీ సొత్తే అయిన భూమిని మహాబలిదగ్గర యాచించి పొందావుకదా ! యాచించినపుడు నీ ఐశ్వర్యం స్ఫురించే టట్లుగా యాచించావా ? యాచనే సహజగుణంగా కల బ్రహ్మచారిగా వచ్చి యాచించావు కదా ! నిన్ను ఆశ్రయించిన వసుదేవుడు, దేవకి, ఇంద్రుడు- అనే వీరి విరోధిని పోగొట్టి, వారి కార్యాన్ని పూర్తిచేయాలేదా ? దీనిని నీవు మఱుగుపరచగలవా !- అని భావం.

90. అవ :- "నేను భక్తులకోసం చేసిన కార్యాలు ఒకవైపు ఉండనివ్వండి. మీరు పొందగోరిన ఫలాన్ని గూర్చి చెప్పండి" అని భగవానుడనగా, "నిన్నే ఆశ్రయించినపుడే పొందడానికి అరుదైన ఫలాలను అన్నిటినీ పొందానుకదా! ఇక పొందవలసినది ఏమున్నది స్వామీ!" అని అంటున్నారు.

మణ్ణులక మాళినే వానవర్క్కుమ్ వానవనాయ్
విణ్ణులకమ్ తన్నకత్తు మేవినే- నణ్ణి
త్తిమలై శెఙ్గణెడియానై ఎఙ్గళ్
పెరుమానై క్కైతొழுత పిన్

లక్ష్మీదేవికి స్వామియై, ఎఱ్ఱ తామరలవంటి తిరునేత్రాలను కలవాడై, సర్వేశ్వరు డైన, భగవానుని, సమీపించి, అంజలిని చేసి, ఆశ్రయించిన తరువాత, ఈలీలా విభూతిని నా వశంగా చేసికొని నిర్వహించలేనా?, నిత్యసూరులకుకూడా నాయకుడై ఉండి, నిత్యవిభూతిలో అన్ని చోట్ల, నిలచి ఉండి, మహానందాన్ని అనుభవించలేనా?

భగవానుని సమీపించి ఒక అంజలిని మాత్రమే నేను చేసిన పని. ఈ అంజలి అకారవాచ్యుడైన అతనిని నీటిబుగ్గలా కఱగించి, అతని సర్వస్వాన్ని నాశనం చేసేటట్లుగా చేసింది- చమత్కారంగా అని అంటున్నారు. స్తోత్రరత్నంలోని **"త్వదంఘ్రి ముద్దిశ్య"** అనే శ్లోకంలో కాయిక ప్రపత్తి అయిన ఈ అంజలి గొప్పతనాన్ని గూర్చి యామునులు తెలిపారు. అందువల్ల భగవద్విషయంలో కొంచెం ఆనుకూల్యం ఉన్నా, తావన్మాత్రంతో ఉభయవిభూతులను ఏలడం అరుదుకాదు. అందుచేతనే భోగమోక్షాలు అనే రెండు నాకు వశమయ్యాయి. అని భావం. ముముక్షువు అయిన

ఈ ఆళ్వార్లు "భూలోకాన్ని ఏలుతాను -**మణ్ణులకమ్ ఆళేనే** -" అని అనడం తాను పొందే ముక్తిలో ఇదికూడా అంతర్భవించి ఉన్నది అనే భావంతో. **"అర్థత శ్చ మయా ప్రాప్తా దేవరాజ్యాదయో గుణాః, హతశత్రుం విజయినం రామం పశ్యామి సుస్థితమ్"** (శత్రువులను వధించి, ప్రకాశించే శ్రీరాముని చూచిన, స్వర్గాది సమస్తభోగాలు పొందినవాడనయ్యాను) అని హనుమానుడు అన్నట్లే ఇది కూడా లేక, **"అడజ్గిళ్గిల్ శమ్బత్తు అడజ్గ క్కణ్డు ఈశన్ అడజ్గిళ్గిల్ అంఇతెన్ను అడజ్గుక ఉళ్ళే"** (తిరువాయ్-1-2-7) అని అంటూ ఆళ్వార్లు పల్కినట్లే "ఆ స్వామిది" అనే అనుసంధానంలో జీవునకు లీలావిభూత్యనుభవంకూడా ఉన్నది కదా ! దానిని ఇక్కడ తెలుపుతున్నారని కూడా చెప్పవచ్చు.

91. **అవ :-** ఇక, ఇటువంటి ఫలాన్ని సంపారులు కోల్పోకూడదు- అనే తమ పరమ కరుణతో, ఇక నాల్గు పాశురాలతో భగవానుని ఆశ్రయించమని ఉద్బోధించి, వారికి ఆళ్వార్లు ఉపదేశిస్తున్నారు. అందులో, ఈ పాశురంలో, "మీరు ప్రకృతికి పరవశులై ఉన్నందున, మీరు శరీరం పతనం కాగానే నరకాన్ని పొందడం తథ్యం. ఆ నరకాన్ని పొందకుండా ఉండాలంటే, అతని శ్రీచరణాలను సేవించాలని ప్రయత్నించండి" అని ఉపదేశిస్తున్నారు.

పిన్నా లరునరకమ్ శేరామల్ పేతుఉవీర్
మున్నాల్ వణజ్గ ముయల్మినో- పన్నాల్
అళన్దానై క్కార్క్కడల్ శూళ్ శాలత్తై ఎల్లామ్
అళన్దానవన్ శేవడి

శరీరం పతనం చెందిన తరువాత, క్రూరనరకాన్ని, పొందకుండా ఉండడం ఏ విధంగా? అని, మనస్సు కలత చెందిన మానవులారా!, పలు రీతులలోని శాస్త్రాలతో, నిశ్చయింపబడ్డవాడు, నల్లని సముద్రంతో చుట్టబడి ఉండే భూమిని అంతటినీ కొలిచినవాడు అయిన భగవానుని, ఎఱ్ఱని శ్రీపాదాలను, ఈ పొద్దే (ఇపుడే), నమస్కరించడానికి, ప్రయత్నించండి.

"వణజ్గ"- ఈపదం భక్తిని గాని, లేక ప్రపత్తిని కాని తెలుపుతున్నదనవచ్చు. ఆస్తికులైనవారు నరకం మొదలైన అనిష్టాలను పోగొట్టుకోవడం కోసం భగవానుని నమస్కరించడమే యుక్తమని చెప్పినట్లయింది.

92. **అవ :-** పురుషార్థం అన్నది అనిష్టనివృత్తి అని, ఇష్టప్రాప్తి అని రెండు విధాలుగా కదా ఉంటుంది. అనిష్టనివృత్తిని కోరినవారైతే, అతనినే ఆశ్రయించండి- అని అన్నారు గత పాశురంలో. ఈ పాశురంలో ఇష్టప్రాప్తిని కోరినా కాని, అతనినే స్తుతించాలి- అని అంటున్నారు.

అడియాల్ మున్ కఞ్జనై చ్చెన్ఱు అమరరేత్తుమ్
పడియాన్ కొడిమేల్ పుళ్కొణ్డాన్- నెడియాన్డన్
నామమే యేత్తుమిన్గళ్ ఏత్తినాల్ తామ్ వేణ్డుమ్
కామమే కాట్టుమ్ కడితు

అతడు (కంసుడు) హాని చెడ్డచేయడాకి ముందే, శ్రీపాదంలో, కంసుని, కిందకు పడదోసి చంపినవాడు, దేవతలు స్తుతించేటట్లుగాఉన్నవాడు, ధ్వజం పై గరుడుడు అనే పక్షిని కలవాడు, తన వైపు రెండడుగులు సానుకూలంగా వేసిన వారినిగూర్చి దీర్ఘంగా భావించే స్వభావం కలవాడైన సర్వేశ్వరుని, తిరునామాలనే పల్కి, స్తుతించండి, ఆ విధంగా స్తుతిస్తే, తాముకోరే ఫలాన్ని, శీఘ్రంగా (ఝటితి), (ఆ తిరునామం) పొందిస్తుంది.

భగవానుని స్తుతి తెఱచిన నోరు మూసే లోగానే చాలా వేగంగా కోరినదానిని లభింపజేస్తుంది. ద్రౌపదికి వస్త్రదానం చేయడం ప్రత్యక్షసిద్ధంకదా! దీనివల్ల అన్యదైవాలను ఆశ్రయించేవారికి ఫలం ఆలస్యంగా సిద్ధించే రీతి, ఈ విషయంలో లేదు- అని చెప్పబడింది. **"కడితు ఏత్తుమిన్కళ్"** అని అన్వయించి, **"మిన్నిన్ నిలై యిల మన్నుయిరాక్కైకళ్"** అనే అర్థాన్ని చెప్పవచ్చు. ఈవిధంగా ఈ పాశురంలో, ఆస్తికులై ప్రయోజనాంతరాలను ఆశించినవారు కూడా అతనినే స్తుతించాలి- అని తెలిపినట్లయింది.

93. **అవ :-** "మాకు ఏ కోరిక అక్కఱ లేదు. ఈ లౌకికజీవనమే మీరు చెప్పే మోక్షంకంటే భోగ్యంగా, ఆనందప్రదంగా ఉన్నది. అందువల్ల, మేము భగవానుని స్తుతించవలసిన అవసరం లేదు". అని కొందఱు అనగా, "పాపులారా! ఇక్కడ మీకేమీ అక్కఱ లేకపోయినా, ఈ శరీరం నశించిన తరువాత అయినా, మీరు పొందబోయే నరకాన్ని లేకుండా చేసికోవడానికి అయినా అతనిని స్తుతించండి" అని అంటున్నారు. రాబోయే భయంకరనరకయాతనలను తలిస్తే, విరోధినిరసన శీలుడు, పరమభోగ్యుడు అయిన అతనిని స్తుతిస్తే తప్ప నిలువడం మీకు సాధ్యం కాదు- అని భావం. పూర్వం రెండు పాశురాలలో ఆస్తికులై, ప్రయోజనాంతరాలను కోరేవారి అనిష్టనివృత్తికోసం,

ఇష్టప్రాప్తికోసం అతనినే ఆశ్రయించాలి- అని అన్నారు. ఈ పాశురంలో - "ప్రత్యక్షం ఒక్కటే ప్రమాణం, ఇక్కడ పొందేదే నిజం''- (**"కణ్డదే కాట్చి కొణ్డతే కోలమ్"**- అని ద్రావిడసామెత) అని భావించే లోకాయతికులైన నాస్తికులుకూడా నరకాన్ని పోగొట్టుకోవాలంటే అతనినే స్తుతించాలి- అని అంటున్నారు. ఆస్తికశ్రేష్ఠులైన ముముక్షువులు తమవలె అతనినే ప్రాప్య-ప్రాపకం భావించి ఆశ్రయించాలి- అని తరువాత పాశురంలో అంటున్నారు. అందువల్ల అర్థంలో పునరుక్తి దోషం లేదు.

కడితు కొడు నరకమ్ పిఱ్కాలుమ్ శెయ్కై
కొడితెన్ఱతు కూడామున్న- వడి శఙ్గమ్
కొణ్డానై క్కూన్దల్వాయ్ కీణ్డానై క్కొఞ్జై న
ఇణ్డానై యేత్తుమినో వు*న్ఱు*

క్రూరమైన నరకం, చూడడానికి సాధ్యం కానట్లు ఘోరంగా ఉంటుంది, దానికి తరువాత, (అక్కడ యమకింకరులు చేసే) బాధలను కల్గించే, పనులు, సహించడానికి వీలు కానివిగా ఉంటాయి, అని తెలిసికొని, ఆ నరకవేదన ప్రాప్తించడానికి ముందే, శత్రువులను నశింపజేసే పదునైన ధ్వనిని కల శ్రీపాంచజన్యాన్ని కలవాడు, కేశి అనే అసురుని నోటిని చీల్చినవాడు, (పిశాచియొక్క), స్తన్యంలో పూయబడ్డ విషాన్ని ఆరగించినవాడు అయిన స్వామిని, ఆశ్రయించి, కీర్తించండి.

ప్రత్యక్షం ఒక్కటే ప్రమాణం అనే నాస్తికులను నిరసించి, "ఇతడు నరకభయాన్ని తీరుస్తాడో ! తీర్చడో ! అనే అపనమ్మికను పెట్టుకోకుండా, మనఃపూర్వకంగా భగవానుడే విరోధినవర్తకుడనే విశ్వాసాన్ని కల్గి ఉండి స్తుతించండి. కనుక, నాస్తికులు పరలోకంలో తాము అనుభవించబోయే నరకాల కాఠిన్యాన్ని అనుసంధిస్తే, వాటిని పోగొట్టగల అతనిని ఆశ్రయించి, స్తుతించి తీరుతారని భావం. నాస్తికులు భగవత్సమాశ్రయణాన్ని చేయడానికి ఉపాయం నరకభయాన్ని అనుసంధించడమే- అని భావం.

94. **అవ :-** ఇక, ఈ పాశురంలో, తమవలె ముముక్షువులై ఉండేవారిని చూచి, "లోకాన్ని రక్షించడమే స్వభావంగా కలవాడై, చాలా భోగ్యుడైనవానిని నా మనస్సు స్తుతించేటట్లే మీరుకూడా స్తుతించండి' అని అంటున్నారు. తండ్రి తాను ముందు నమస్కరించి చూపి, పిల్లవానికి నమస్కారం చేయడం నేర్పేటట్లే ఆళ్వార్లు తమ స్థితిని(ఆచరణను) చూపిస్తూ, ముముక్షువులకు నేర్పుతున్నారు.

94. **ఉ*న్ఱు* వణఙ్గి త్తొ*ఴు*మిన్ ఉలకేళు*మ్***
ము*న్ఱు*మ్ వి*ళు*ఙ్గుమ్ ముకిల్వణ్ణన్- ప*న్ఱి*
ప్పిరున్దాతాన్ మార్విడన్దు పూమ్బాడకత్తుళ్
ఇరున్దానై ఏత్తు మెన్నెఞ్జు

లోకాలను అన్నిటినీ (ప్రళయం గ్రహించకుండా ఉండేటట్లు) దేనినీ విడువకుండా అన్నిటినీ ఆరగించినవాడు, మేఘంవంటి రూపాన్ని కలవాడు, తనతో విరోధించిన హిరణ్యకశిపుని, పట్టుకొని, అతని వక్షస్సును, చీల్చినవాడు, అందమైన **"తిరుప్పాడకమ్"** అనే తిరుపతిలో వేంచేసి ఉన్నవాడు అయిన స్వామిని, నా మనస్సు, స్తుతిస్తుంది. (మీరు కూడా ఆవిధంగానే) (తొలగిపోకుండా), సమీపించి, నమస్కరించి, ఆశ్రయించండి.

నామనస్సు అతని సర్వరక్షత్వాన్ని, ఆశ్రితవిరోధినిరసనశీలత్వాన్ని, నిరతిశయ భోగ్యత్వాన్ని -అనే మూడు స్వభావాలను కీర్తిస్తున్నది. అదేవిధంగా మీరుకూడా సమీపించి ఆశ్రయించాలని చూడండి- అనే అన్వయాన్ని గ్రహించాలి.

95. **అవ :-** గడచిన నాల్గు పాశురాలతో పరోపదేశాన్ని చేసి, లోకులను సంస్కరించిన ఆళ్వార్లు, ఇక ఈ ప్రబంధం పరిసమాప్తి వరకు స్వానుభావాన్నిగూర్చి పల్కుతున్నారు. అందులో, ఈ పాశురంలో లోకానికి సాక్షాత్తు కారణభూతుడై, సర్వశరణ్యుడై, హస్తిగిరిలో వేంచేసి ఉండే వరదరాజస్వామి చాలా అధమున్ని అయిన నా అన్ని అవయవాలలోను వచ్చి ప్రవేశించి నన్ను అనుభవిస్తున్నాడు- అని అంటున్నారు. **"పాఠక్రమా దర్థక్రమో బలీయాన్"** (పాఠకక్రమం కంటే అర్థక్రమం బలీయం అనే న్యాయంలో **"మున్నమ్ శేయ్ ఊ*ళ్*గియాన్, ఊ*ళ్*గి పెయర్త్తాన్, ఉలకేత్తుమ్ ఆ*ళ్*గియాన్, తానవనై వన్నెఞ్జమ్ కొణ్డ మణివణ్ణన్ అత్తియూరాన్ ఎన్నెఞ్జమ్ మేయాన్ ఎన్ శెన్నియాన్'** అనే క్రమంలో అన్వయించి అర్థాన్ని చెప్పాలి. ఆళ్వార్ల పాశురాలలో సామాన్యంగా పాఠక్రమం, అర్థక్రమం- రెండూ ఒకటిగానే ఉంటాయి. అయితే, ఆవిధంగా ఒకటిగా ఉండని కొన్ని సందర్భాలలో అన్వయాన్నిమార్చి అర్థాన్ని గ్రహించడాన్నికూడా అపుడపుడు పూర్వాచార్యులు చేశారు. ఈ సందర్భం అటువంటిది.

ఎన్నెఞ్జమేయాన్ ఎన్ శెన్నియాన్ తానవనై
వన్నెఞ్జమ్ కీణ్డ మణివణ్ణన్ -మున్నమ్శే
యూ*ళ్*గియాన్ ఊ*ళ్*గి పెయర్త్తాన్ ఉలకేత్తుమ్
అ*ళ్*గియా నత్తియూరాన్

(హిరణ్యకశిపుడనే) అసురుని, కఠినమైన వక్షస్సును, చీల్చినవాడు, నీలమణి వంటివర్ణాన్ని కలవాడు, పూర్వం సృష్టికాలంలో జగత్తు సమస్తంగా ఉన్నవాడు ప్రళయకాలంలో సంహరించినవాడు, లోకులచే స్తుతింపబడేవాడై, పాలకడలిలో పరుండి ఉన్నవాడు, హస్తిగిరిలో వేంచేసి ఉన్నవాడు అయిన స్వామి, నా మనస్సులో పొందికగా నిలచి ఉన్నాడు, నా శిరస్సుపై వేంచేసి ఉన్నాడు.

చాలా గొప్పవాడైన స్వామి చాలా నీచుణ్ణి అయిన నామనస్సులో వాసం చేయడం ద్వారా తృప్తి పడకుండా, **"తలైమేల్ తాళిణైకళ్... నిలై పేరాన్ ఎన్ నెఞ్చత్తు"** (తిరువాయ్-10-6-6) అనే రీతిలో చాలా తక్కువవాణ్ణి అయిన నాతలపై కూడాఎంతో సంతోషంతో వేంచేసి ఉన్నాడు- అని భావం. ఇక్కడ శిరస్సు మిగిలిన అవయవాలకు అన్నిటికీ ఉపలక్షణమై, **"ఇవైయుమ్ అవైయుమ్"** అనే తిరువాయ్‌మొళి (1-9)దశకంలో వలె మెల్లిమెల్లిగా అనుభవాన్ని అనుగ్రహించే సర్వేశ్వరుడు, సౌభరిమహర్షి పలుపురు పత్నులతో భోగాన్ని అనుభవించడంకోసం పలు రూపాలను పరిగ్రహించినట్లే, ఈ ఆళ్వార్లను అనుభవించడంకోసం పలు రూపాలను ఎత్తి, వీరి అన్ని అవయవాలలో సంశ్లేషించడాన్ని తెలుపుతున్నారని చెప్పవచ్చు. పాశురంలోని మిగిలిన భాగాలతో సర్వేశ్వరుని గొప్పతనాలను అన్నిటినీ పల్కి, **"ఎన్నెఞ్చమ్ మేయాన్ ఎన్ శెన్నియాన్"** అని అంటూ ఇటువంటి గొప్పతనాన్ని కలవాడు చాలా తక్కువాణ్ణి అయిన నా విషయంలో చూపించే ప్రేమ ఎంత గొప్పది ! అని ఆశ్చర్యపడుతున్నారు.

96. అవ :- ఈవిధంగా నన్ను అభిలషించేవాడు ఉభయవిభూతినాథుడై ఉండడం అనే గొప్ప అతిశయాన్ని కలవాడుకదా!- అని అంటున్నారు. **"అత్తియూరాన్"** అనే పదం మొదట ఉన్నా, అర్థాన్నిబట్టి చివరలో అన్వయించడం సరసం.

అత్తియూరాన్ పుళ్ళియూర్వాన్ అణిమణియిన్
తుత్తిశేర్ నాకత్తిన్ మేల్ తుయిల్వాన్- ముత్తీ
మైత్తైయావాన్ మాకడల్ నఞ్జుణ్డానక్కుమ్
ఇత్తైయావా నెఞ్చే పిరాన్

గరుడుని వాహనంగా కల్గినవాడై, అందమైన మాణిక్యాలను, భోగ్యమైన పడగలలోని చిహ్నాలను కల్గిన ఆదిశేషునిపై పరుండి ఉన్నవాడై, గార్హస్పత్య, ఆహవనీయ, దక్షిణాగ్నులనే మూడు అగ్నులను చెప్పే వేదంతో తెలుపబడేవాడై, గొప్ప సముద్రంలో నుండి పుట్టిన హాలాహలమనే విషాన్ని గ్రసించిన రుద్రునకు స్వామి అయినవాడు,

ఎఞ్చే పిరాన్ = మా స్వామి కావడంకోసం, అత్తియూరాన్ = హస్తిగిరిలో వేంచేసి ఉన్నాడు.

ఈ విధంగా గొప్పవాడై ఉండేవాడుకదా ! మాకు ఉపకరించడంకోసం హస్తిగిరిలో వేంచేసి ఉన్నాడు- అని భావం. **"ఎఞ్చే"** అనే బహువచనంతో **"కేశవన్ తమర్ కీళ్ మేల్ ఎమర్ ఏళ్ళుం పిఱప్పుమ్"** అనే రీతిలో తమ సంబంధిసంబంధుల వరకు తెలుపుతున్నారు. **"ఎన్ నెఞ్చమేయాన్ ఎన్ శెన్నియాన్"** అని అతనిని ఆశపడడం మాత్రమే కాకుండా, నాతోనే నేరుగాను, పరంపరగాను సంబంధం కలవారికి అందరికీ ఉపకారం చేయడం కోసమే హస్తిగిరిలో వేంచేసి ఉన్నాడని అంటున్నారు.

97. అవ :- స్వామీ! నిత్యవిభూతినాయకుడవై, సర్వేశ్వరుడవైన నీవు నిత్యసంసారిగా ఉండే నన్నుకూడా నీ కింకరునిగాచేసికోవడం కోసం హస్తిగిరిలో వేంచేసి ఉండడమే కాక, తిరుక్కుడన్దై అనే తిరుపతిలో ఆదిశేషునిపై అతిసులభుడవై పరుండి ఉన్నావు కదా ! అని ఆశ్చర్యపడుతున్నారు. మాకు స్వామివి కావడంకోసం హస్తిగిరిలో నిలచి ఉండడమే కాక, సంసారాన్ని సమూలంగా నశింపజేస్తే తప్ప లేచి పోను- అనే రీతిలో తిరుక్కుడన్దైలో పడుకను పఱచుకొని పరుండి ఉండడంకూడా చేశావే- అని హార్దంగా అంటున్నారని కూడా చెప్పవచ్చు.

ఎఞ్చళ్ పెరుమాన్ ఇమైయోర్తలైమకన్ నీ
శెఞ్చణైడుమాల్ తిరుమార్పా-పాఙ్గు
వడమూక్కి లాయిరవాయ్ ప్పామ్బణైమేల్ శేర్న్దాయ్
కుడమూక్కిల్ కోయిలా క్కొణ్డు

లక్ష్మీదేవి వక్షఃస్థలంలో కలవాడా!, ఎట్టని తిరునేత్రాలను కల సర్వేశ్వరుడవై నిత్యసూరులకు నాథుడనై మాకు స్వామివిఅయిన నీవు, కుంభఘోణక్షేత్రాన్ని కోవెలగా మనస్సులో భావించి ఉన్నతమైన పడగలను, ముక్కును కలవాడు వేయి నోళ్ళను కలవాడైన ఆదిశేషుడనే పడుకపై శయనించి ఉన్నావు.

మాకు స్వామివి కావడంకోసం హస్తిగిరిలో వేంచేసి ఉండడమేకాక, పరత్వ సౌలభ్యాలను, తిరుమేని సౌందర్యాన్ని దర్శింపజేసి, సంసారాన్ని సమూలంగా నాశనం చేస్తే తప్ప లేచిపోను- అనే అభిప్రాయాన్ని కల వానివలె తిరక్కుడన్దైలో పడుకను పరచుకొని పరుండడం కూడా చేశావు- అన్నది పెరియవాచ్చాన్ పిళ్ళై వ్యాఖ్యలోని భావం. హస్తిగిరిలో నిలచి ఉండే అందాన్ని చూపి మమ్ములను వశీకరించుకొన్నట్లే, తిరుక్కుడన్దైలో శయనించి, ఆ అందాన్ని చూపి, మాకు స్వామివి అయ్యావు- అన్నది

అప్పిళ్ళైవ్యాఖ్యానంలోని భావం.

98. అవ :- ఈ రీతిలో అర్చామూర్తివై ఉండి, నన్ను నీ వశం చేసికోవడంతో పాటుగా, చిన్నబిడ్డరూపంలో లోకాలను అన్నిటినీ ఆరగించిన అఘటితఘటనాసామర్థ్యం, కుంభనృత్యం చేయడం- మొదలైన అందమైన లీలలను చూపి, నన్ను లోబరచుకొని, పాలించావు - అని ఇందులో అంటున్నారు.

కొణ్డువళర్క్క క్కుழవియాయ్ త్తాన్ వళర్న్దతు
ఉణ్డతులకేழు ముళ్ళుడుక్క- కొణ్డు
కుడమాడి క్కోవలనాయ్ మేవి ఎన్నెఞ్ఞమ్
ఇడమాక క్కొణ్డ విత్తై

గోపాలుడవై అవతరించి, కుండలను తలపైన, భుజాలపైన పెట్టుకొని నాట్యమాడి, (ఆ సన్నివేశంతో) నాహృదయంలో పొందికగా నిలచి, (నా మనస్సునే) స్థిరమైన కోవెలగా చేసికొన్న స్వామి, కొందఱు తమ చేతులతో ఎత్తుకొని, ముద్దాడి పెంచే రీతిలో, చిదిమితే (పాలుకారే) శిశువై, తాను పెరిగాడు. (అపుడు), తనలో (ఒకమూలలో) ఒదిగి ఉండేటట్లుగా, భోజనంగా ఆరగించినది, ఏడు లోకాలను. (ఏం ఆశ్చర్యం!)

పాలు కారే శిశువై, ఆరగించినది లోకాలను అన్నిటిని. **"ఏழులకు"** అనేది ఈ సంసారమండలంలోని అన్ని లోకాలను లక్షిస్తుంది. "ఇది జీర్ణం అవుతుంది, ఇది కాదు"- అని చూడకుండా, కన్పించిన దానిని అంతటినీ నోటిలో ఎత్తి వేసుకొనే శైశవ వయస్సుకు తగినట్లుగా అన్ని లోకాలను నోటిలో పెట్టుకొన్నాడు - ఈ బాలుడు. రక్షకుడు చేసిన పని కాబట్టి, ఇది రక్షణమై పర్యవసించింది. అంతే. తనకోసం రక్షకులు కావలసివచ్చే వయస్సులో లోకరక్షకుడయ్యాడు. ఇదేం ఆశ్చర్యం! అని విస్మయ పడుతున్నారు. **"పాలన్ తనదురువాయ్"**(9) అని అంటూ సరోయోగి తమ అన్దాది ప్రబంధంలో ఈ పాలు కారే శిశువుప్రాయంలో చేసిన అఘటితఘటనా కృత్యానికి అభినిష్టులైనట్లే, వీరుకూడా ఈ శిశువు దాల్చిన చాలా చిన్న రూపాన్ని, ఈ లోకాలన్నీ ఈ చిన్ని బొజ్జలోని ఒక మూలలో అణగి ఉండడాన్ని చూచి ఇదేమి ఆశ్చర్యం! అని సాశ్చర్యంగా ఆనందిస్తున్నారు.

99. అవ :- ఈ విధంగా తననే కోరే అనన్యప్రయోజనులను రక్షించడంకోసం పడరాని పాట్లను పడడంతో పాటుగా, తనను ఫలంగా కోరకుండా అల్పఫలాలను పొందాలని కోరేవారినికూడా క్రమక్రమంగా సంస్కరించడంకోసం ఎన్నో పాట్లను పడి, వారి కార్యాలను సాధించిపెట్టాడు కదా స్వామి- అని ఇందులో అంటున్నారు.

ఇత్తై యెమ్బెరుమా నరుళెన్ను ఇమైయోర్
ముత్తై నిన్ను మొయ్ మలర్కళ్ తూవ -అత్తై క్కழల
శేవడియాన్ శెఙ్గణెడియాన్ కుఱుగురువాయ్
మావడివిల్ మణ్ కొణ్డాన్ మాల్

(కనురెప్పపాటు లేని బ్రహ్మ, శివుడు మొదలైన), దేవతలు, మాకు ప్రాప్తశేషి అయిన, సర్వేశ్వరా!, (మాపట్ల) దయ చూపాలి అని ప్రార్థించి, (వారి) దాస్యక్రమానికి అనుగుణంగా నిలిచి, అందమైన పూలను, క్రమవివక్ష లేకుండా సమర్పించగా ధ్వనించే వీరకడియాలను కలవాడై సర్వాధికుడై ఆశ్రితులపట్ల అమితమైన వ్యామోహాన్ని కలవాడైన శ్రియఃపతి వామనరూపిగా వచ్చి అవతరించి మహాబలిదగ్గరనుండి భూమిని గ్రహించాడు.

"శురుక్కువారై యిన్నియే శురుక్కినాయ్ శురుఙ్గియుమ్ పెరుక్కువారై యిన్నియే పెరుక్క మెయ్దు పెற்றినాయ్" అని తిరుచ్చన్దవిరుత్తంలో తిరుమழిశైప్పిరాన్ పల్కినట్లే, ఒకరి ప్రేరేపణతో కాకుండా తన ఇచ్ఛతోనే ఈ విధంగా చిన్న రూపాన్ని, పెద్ద రూపాన్ని స్వామి పరిగ్రహించాడని భావం.

100. అవ :- "అన్యఫలాలను అభిలషించేవారు నన్ను పొందే రీతిని, నేను వారికి కార్యాన్ని సాధించి పెట్టే రీతిని చెప్పారు.సరే. మీకు నేను చేయవలసిన పని ఇది అని చెప్పండి చేస్తాను" అని భగవానుని అభిప్రాయంగా తలచి, ఉపఘ్నాన్ని (పట్టుకొమ్మను) పట్టుకోవడం కోసం పాకే తీగవలె, నాభక్తి (ప్రేమ) నాస్వరూపాన్ని మించి వృద్ధిచెంది, శ్రమను కల్గించి, నిన్ను అనుభవించనీయకుండా అడ్డుతున్నది. ఆ ప్రేమను దాసుడనైన నేను భరించేటట్లుగా నియంత్రించు" - అని అంటున్నారు.

మాలే! నెడియోనే! కణ్ణనే!- విణ్ణవర్క్కుమ్
మేలా వియన్ తుழాయ్ క్కణ్ణియనే!- మేలాల్
విళవిన్కాయ్ కన్టినాల్ పీழ్త్తవనే! ఎన్టన్
అళవన్టాల్ యానుడైయ వన్బు

భక్తులపట్ల వ్యామోహాన్ని కలవాడా!, పరిచ్ఛేదించి తెలిసికోవడానికి వీలు కాని రీతిలోఉండే సర్వాధికుడా!, నిత్యసూరినాథా!, తులసీమాలను అలంకరించు కొన్నవాడా! (అసురావేశాన్ని కల) వెలగకాయను (ఆవిధంగానే అసురావేశాన్ని కల) లేగదూడతో రాలగొట్టినవాడా! (నీ విషయంలో) నేను పెట్టుకొన్న ప్రేమ నా పరిమితిలో అణగి ఉన్నదిగా లేదు.

నాకు నీ విషయంలో ఉండే ప్రేమ- భక్తి-పట్టుకొమ్మను పూర్తిగా పాకిన తీగవలె, నా పరిమితిలో అణగి ఉండడం లేదు. అందువల్ల **"కాలాళుమ్ నెఞ్చళియుమ్"** (పెరియతిరువ-34), **"శిత్తముమ్ శెవ్వే నిల్లాదు"** (తిరుక్కుఱు-10) అనే రీతిలో నా అంగాలలోను, మనస్సులోను ఆర్తిని కల్గించినందువల్ల నిన్ను అనుభవించలేకుండా తడబడుతున్నాను. **"పత్తిమైక్కన్బుడైయే నావతే పణియాయ్ ఎన్దాయ్ !"** (తిరుక్కుఱు-10) అనే రీతిలో ఈ తడబాటు పోయేటట్లుగా, నా భక్తి నా పరిమితిలో అణగి ఉండేటట్లుగా సంకోచింపచేయాలి- అని భావం. ఈ విధంగా, ఈ ఆళ్వార్లు **"అన్బే తకళియా"** అని ప్రారంభించి - ఇంకా ఇంకా అధికంగా వృద్ధి చెందిన తమ భక్తిని పరిమితం చేయాలని ప్రార్థిస్తూ ప్రబంధనిగమనాన్ని చేశారు.

పూదత్తాళ్వార్ తిరువడిగళే శరణమ్

ఇరణ్డామ్ తిరువన్దాది టీకా తాత్పర్యాలు సంపూర్ణం

Printed at TTD Press, Tirupati. C.2000-Free Booklet-2013-(VKS)